# గిరిధర్ వాణి విభూతి

# GIRIDHARVANI VIBHUTHI



ఆది గురు గిరిధర్‌వాణి

## గిరిధర్ వాణి సత్యవర్ష

## GIRIDHAR VANI SATYAVARSHA

తాడేపల్లి : TADEPALLI :: విజయవాడ : VIJAYAWADA

## ప్రార్థన

సమస్తాన్ని తనలో కలిగి ఉండి
సమస్తమూ నిండిఉన్న
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని
నా యజమానిగా స్వీకరిస్తున్నాను.
సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా
నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.
నా సమస్తానికి ప్రభువు అయిన
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి
నా కృతజ్ఞతలు

గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త: ముద్రించువారు

శ్రీ బి. గిరిధర్‌సింగ్

గిరిధర్‌వాణి సత్యవర్ష
9-62-77, డైన్ స్ట్రీట్,
ఇస్లాంపేట, విజయవాడ-1
ఫోన్: 0866-3294745

Copy Rights Reserved

ఈ సంచిక ప్రాప్తిస్థానము

వెల : రూ. 50/-
పోస్టేజీ అదనం

శ్రీ బి. గిరిధర్ సింగ్,
గిరిధర్‌వాణి సత్యవర్ష 9-62-77,
ఇస్లాంపేట, విజయవాడ-520 001. :0866-3294745, 6545745
గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్: 08645-273373

website : www. giridharvani.org
email : info @ giridharvani.org- giridharvani@ yahoo.co.in

## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ...

-గిరిధర్ వాణి ఆనందనందనం

## పుస్తక పరిచయం

ప్రతి సంవత్సరము ఆషాఢశుద్ధ ఏకాదశి నుండి బహుళ విదియ వరకు ఆదిగురు బ్రహ్మోత్సవాలు "గిరిధర్ వాణి ఆనంద నందనము"లో జరుపబడతాయి. అలా 2007వ సంవత్సరములో జరిగిన ఆదిగురు బ్రహ్మోత్సవాలలో గిరిధర్‌వాణి ప్రతి జీవిని "God" అని గుర్తించింది. తన దివ్యత్వాన్ని ఎలా ఆస్వాదించాలో ప్రతి జీవికి తెలియ జేసింది. 2008వ సంవత్సరములో జరిగిన ఆదిగురు బ్రహ్మోత్సవాలలో గిరిధర్‌వాణి "స్వధర్మము" అనే ఆయుధాన్ని ప్రసాదించింది. దేవుడు అనగానే మనకు గుర్తుకు వచ్చేది చేతిలో ఆయుధాన్ని ధరించి వుండటం. మరి ప్రతి జీవి "God" అని ప్రకటించిన గిరిధర్‌వాణీనే వారికి "స్వధర్మము" అనే ఆయుధాన్ని ప్రకటించింది. "స్వధర్మము" అంటే ఏమిటో అది ఆయుధంలా ఎలా ఉపయోగపడుతోందో, జీవికి తెలియచెప్పారు. ఆ విషయాలని ఈ పుస్తకములో పొందుపరచటం జరిగింది. చదివిన ప్రతి జీవికి, చదవటం పూర్తయ్యేలోపు వారి చేతిలో "స్వధర్మము" అనే ఆయుధం తప్పక ఉంటుంది.

# గిరిధర్ వాణి విభూతి

1 అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణీ జై!
2 ఆనందధారా జై!
3 అమృతానందా జై!
4 నిర్విషయ సుఖా జై!
5 సర్వసాక్షీ జై!
6 చిత్తశూన్యా జై!
7 స్వయం ప్రకాశకా జై!
8 చిద్బ్రహ్మ జై!
9 సర్వాతీతా జై!
10 సర్వాధికారా జై!
11 సర్వవ్యాపకా జై!
12 సర్వసత్తా జై!
13 సమస్తరూపా జై!
14 ఏకరూపా జై!
15 అనపరా జై!
16 నిష్క్రియా జై!
17 నిస్సంగా జై!
18 అవ్యభిచారీ జై!
19 నిరుపమానా జై!
20 నిర్వికారా జై!
21 విలక్షణా జై!
22 అప్రమేయా జై!
23 నిష్కళంకా జై!
24 సర్వవికల్పశూన్యా జై!
25 ఆద్యంతరహితా జై!
26 అపరిచ్ఛిన్నా జై!
27 అవస్థాత్రయ రహితా జై!
28 సుస్థిరా జై!
29 అప్రతిహత ప్రజ్ఞావంతా జై!
30 పండితా జై!
31 ఘనాతిఘనా జై!
32 పరమపురుషా జై!
33 అనికేతనా జై!
34 ప్రకృతిపోషకా జై!
35 ప్రకృతి రహితా జై!
36 నిశ్చలా జై!
37 నిత్యముక్తా జై!
38 నిర్విశేషా జై!
39 నిరంజనా జై!



40 నిర్మలా జై!
41 అనంతా జై!
42 కారణా జై!
43 కారణాతీతా జై!
44 కార్యకారణ విలక్షణా జై!
45 అక్షరా జై!
46 క్షరాక్షర విలక్షణా జై!
47 అవిభక్త మూర్తీ జై!
48 అనల్పా జై!
49 సర్వాధారా జై!
50 నిరాధారా జై!
51 కరుణామయా జై!
52 కృపాసముద్రా జై!
53 క్షమాశీలా జై!
54 దయామయా జై!
55 జగదానందకారకా జై!
56 మంగళకరా జై!
57 యజమానీ జై!
58 పితృదేవా జై!
59 మాతృమూర్తి జై!
60 స్నేహితుడా జై!
61 ప్రియతమా జై!
62 విశ్వేశా జై!
63 నిర్భయుడా జై!
64 నిరావరణా జై!
65 పాపనాశనా జై!
66 సౌందర్యరూపా జై!
67 శాంతిదాయకా జై!
68 రక్షకుడా జై!
69 పాలకుడా జై!
70 లయకారకా జై!
71 ఐశ్వర్యప్రదాతా జై!
72 త్రికాల వ్యవస్థితా జై!
73 కాలాతీతా జై!
74 కర్మనివృత్తా జై!
75 విజయుడా జై!
76 వీరుడా జై!
77 హాస్యభరితా జై!
78 చిద్విలాసా జై!
79 పరాక్రమవంతా జై!
80 సమాధానమా జై!
81 ఆదిగురూ జై!
82 సత్యమా జై!
83 భగవంతా జై!
84 పరమపూజితా జై!
85 కళాధరా జై!

86 సనాతనా జై!
87 నిత్యనూతనా జై!
88 బ్రహ్మాండరూపా జై!
89 సూక్ష్మరూపా జై!
90 సున్నిత హృదయా జై!
91 దుర్భేధ్యా జై!
92 బ్రాహ్మణుడా జై!
93 పరిమళవంతా జై!
94 ప్రఖ్యాతా జై!
95 సమర్థా జై!
96 అపరిగ్రహా జై!
97 సమ్మోహితరూపా జై!
98 ఆశ్చర్యకరా జై!
99 సర్వశ్రేష్ఠా జై!
100 నిరభిమానీ జై!
101 చైతన్యమా జై!
102 చైతన్యధారీ జై!
103 నిరూపితా జై!
104 నిజధామమా జై!
105 నిజమార్గమా జై!
106 నిత్యసుఖైకానందరూపా జై!
107 ఆనందనందన స్వామీ జై!
108 స్వస్వరూపా జై!
109 జగన్నియామకా జై!
110 జీవుడా జై!
111 అహంజయా జై!
112 అహం నిర్దేశకా జై!
113 నిరహంకారీ జై!
114 నిర్మమకారీ జై!
115 గర్వ సంహారా జై!
116 కాలత్రయ రహితా జై!
117 శరీరత్రయ రహితా జై!
118 అఖండ రూపా జై!
119 భవరోగ రహితా జై!
120 ప్రియా ప్రియ రహితా జై!
121 ప్రవృత్తి నివృత్తి రహితా జై!
122 నిర్వ్యాపారుడా జై!
123 ప్రశాంతుడా జై!
124 ఉత్సాహవంతా జై!
125 సాహసవంతా జై!
126 ఔదార్యవంతా జై!
127 సమాదరణుడా జై!
128 లావణ్యుడా జై!
129 దేవుడా జై!
130 అలింగా జై!
131 అభంగురా జై!



132 అహేయా జై!
133 అనుపాదేయా జై!
134 అనాదేయా జై!
135 అనాశ్రయా జై!
136 సర్వతోముఖా జై!
137 సన్ముఖా జై!
138 స్వతస్సిద్ధా జై!
139 సత్యనిరన్తరా జై!
140 నిస్సీముడా జై!
141 సమృద్ధా జై!
142 నిరభ్యంతరుడా జై!
143 కల్పనాదూరుడా జై!
144 సుదర్శనా జై!
145 దృశ్యదర్శనాతీతా జై!
146 విమలుడా జై!
147 ప్రబోధస్వరూపా జై!
148 కృతకృత్యుడా జై!
149 అపరిణామీ జై!
150 మోహినీరూపా జై!
151 అనేకత్వరహితా జై!
152 అనిరూప్యస్వరూపా జై!
153 విభిన్నా జై!
154 ఆత్మప్రియా జై!
155 ఆత్మక్రియా జై!
156 విద్యావంతా జై!
157 ప్రభావరహితా జై!
158 విద్యారహితా జై!
159 ప్రగతిరూపా జై!
160 కాలమా జై!
161 పరమార్థమా జై!
162 నిర్లిప్తుడా జై!
163 కేవలుడా జై!
164 సర్వదాస్థిరుడా జై!
165 విశ్లేషకుడా జై!
166 స్థితప్రజ్ఞుడా జై!
167 శాసకుడా జై!
168 అచింత్యరూపా జై!
169 వేదార్థమా జై!
170 వేదాంతమా జై!
171 వేదాతీతా జై!
172 మహాత్మా జై!
173 సమస్థితిపోషకా జై!
174 జీవన్ముక్తా జై!
175 అఖండవైభవానందరూపా జై!
176 నిరుపమానందరూపా జై!
177 నిరుపాధికానందరూపా జై!

178 నిరంతరానందరూపా జై!
179 పరిపూర్ణానందరూపా జై!
180 నిరతిశయానందరూపా జై!
181 సంతుష్టుడా జై!
182 ప్రసన్నుడా జై!
183 సుగుణా జై!
184 సన్నుతా జై!
185 వైభవా జై!
186 ప్రధానుడా జై!
187 అంతిముడా జై!
188 శాశ్వతభగవాన్ జై!
189 విశ్వసనీయుడా జై!
190 విధేయుడా జై!
191 సహాయకారీ జై!
192 యోగక్షేమప్రదాతా జై!
193 అభయప్రదాత జై!
194 సంశయనివృత్తా జై!
195 శోకనాశనా జై!
196 రమ్యానందదాతా జై!
197 సుఖానందదాతా జై!
198 ఆత్మైకానందదాతా జై!
199 తత్వానందదాతా జై!
200 వినోదప్రదాతా జై!
201 వినోదస్వీకారా జై!
202 సంతోషాధారా జై!
203 సంతోషధారీ జై!
204 స్వభావనిర్మాతా జై!
205 వివేకప్రదాతా జై!
206 విద్వత్ ప్రదాతా జై!
207 స్వతంత్రప్రదాతా జై!
208 స్వేచ్ఛప్రదాతా జై!
209 అంతర్‌దృష్టి ప్రదాతా జై!
210 సఖ్యతప్రదాతా జై!
211 ఏకతత్వప్రదాతా జై!
212 స్మృతిప్రదాతా జై!
213 స్వచ్ఛతప్రదాతా జై!
214 ప్రణయకారకా జై!
215 యోగ్యతాప్రదాతా జై!
216 పరిణయకారకా జై!
217 పంచావయవరహితుడా జై!
218 క్రియారహితా జై!
219 అహంప్రత్యయసిద్ధా జై!
220 అహంప్రత్యయబోధితా జై!
221 అహంశబ్దలక్షార్థమా జై!
222 నిష్ప్రపంచపరబ్రహ్మ జై!
223 సర్వవ్యవహారరహితా జై!



224 సర్వధర్మ వివర్జితా జై!
225 సకలకర్మనిర్ముక్తా జై!
226 హ్రస్వ దీర్ఘరహితా జై!
227 పుణ్యపాప రహితా జై!
228 ద్వంద్వాతీతా జై!
229 ధన్యాత్ముడా జై!
230 సర్వశూన్యా జై!
231 సర్వాకారా జై!
232 సంకల్పాతీతా జై!
233 సర్వాధిష్టానా జై!
234 సర్వామృతమయా జై!
235 సర్వాత్మకా జై!
236 అలౌకికా జై!
237 మహాపవిత్రుడా జై!
238 కూటస్థాత్మా జై!
239 నిత్యుడా జై!
240 జ్యోతిర్మయా జై!
241 ఛాయావిలక్షణా జై!
242 సర్వప్రకాశకా జై!
243 ప్రదీపా జై!
244 లోకోద్ధారకా జై!
245 సూత్రధారీ జై!
246 చక్రధారీ జై!
247 ఉదాసీనుడా జై!
248 తటస్థుడా జై!
249 రథమా జై!
250 రథసారధి జై!
251 దీపస్తంభమా జై!
252 సద్గురూ జై!
253 జగద్గురూ జై!
254 గురురాజా జై!
255 గురుదేవా జై!
256 స్వామీ జై!
257 ఆదరణకర్తా జై!
258 బలప్రదాతా జై!
259 సహచరుడా జై!
260 విమోచకుడా జై!
261 శీఘ్రుడా జై!
262 శోధనానాశకా జై!
263 శత్రుసంహారా జై!
264 జయప్రదాతా జై!
265 సుఖనిద్రప్రదాతా జై!
266 శాపవిమోచకా జై!
267 మహోపకారీ జై!
268 మందిరనిర్మాతా జై!
269 మందిరాధికారీ జై!



270 మందిరనివాసీ జై!
271 మందిరమా జై!
272 మందిరరహితా జై!
273 స్థిరనివాసీ జై!
274 భాగస్వామీ జై!
275 ఉదయుడా జై!
276 సంధ్యనివాసీ జై!
277 నిద్రారహితా జై!
278 నిందారహితా జై!
279 క్రోధరహి జై!
280 శోధనారహి
281 ద్వేషరహితా జై!
282 చింతారహితా జై!
283 యదార్థవంతా జై!
284 అభీష్టప్రదాతా జై!
285 మర్మమా జై!
286 ప్రేరకా జై!
287 జీవదాతా జై!
288 గురుప్రసాదమా జై!
289 బహుమానమా జై!
290 పరమగురూ జై!
291 శిష్యోత్తమా జై!
292 సఫలుడా జై!
293 ఇహపర ప్రదాతా జై!
294 అభిషిక్తుడా జై!
295 కీర్తి కిరీటధారీ జై!
296 ప్రముఖుడా జై!
297 దాసుడా జై!
298 శరణాగతవత్సలా జై!
299 అనాధనాధా జై!
300 సర్వాంగకవచమా జై!
301 సర్వాలంకార భూషితుడా జై!
302 ఆహారప్రదాతా జై!
303 జలప్రదాతా జై!
304 సజీవుడా జై!
305 ఆశీర్వాదమా జై!
306 సన్నిధానమా జై!
307 అద్భుతమా జై!
308 దీనదయాళా జై!
309 ఉత్తముడా జై!
310 ప్రజ్ఞానఘనా జై!
311 పట్టాభిషిక్తా జై!
312 ఏకచ్ఛత్రాధిపతీ జై!
313 సాక్షాత్సిద్ధమూర్తీ జై!
314 అత్యున్న[illegible]ా జై!
315 కీర్తిప్రదాతా జై!



316 భోగప్రదాతా జై!
317 జాలరీ జై!
318 సద్భావమాజై!
319 అభావమా జై!
320 భావాతీతా జై!
321 ఉద్వేగతరహితా జై!
322 త్రిపుటిరహితా జై!
323 చిన్మయా జై!
324 వర్ధమాన్ జై!
325 రూపనామసహితా జై!
326 రూపనామవివర్జితా జై!
327 మనోవాచామగోచరుడా జై!
328 వేదనిరూపితా జై!
329 శాస్త్రనిరూపితా జై!
330 పురాణనిరూపితా జై!
331 సర్వప్రమాణాతీతా జై!
332 సర్వవేత్తా జై!
333 సత్యవ్రతా జై!
334 ధర్మాధ్యక్ష్యా జై!
335 అప్రతిహతుడా జై!
336 ధృఢజ్ఞానీ జై!
337 పరిపూర్ణవిజ్ఞానీ జై!
338 సర్వాయుధ ధరా జై!
339 వీరారాధ్యా జై!
340 అనన్తజిత్ జై!
341 అహోవాక్యోపాయ సిద్ధుడా జై!
342 నిత్యతృప్తాయా జై!
343 నిరపేక్షాయా జై!
344 స్వానన్దరూపా జై!
345 స్వాత్మరూపా జై!
346 నిర్వాణరూపా జై!
347 అవ్యక్తలింగా జై!
348 అననుషక్త బాహ్యా జై!
349 ఆత్మవేత్తా జై!
350 లక్షణారహితుడా జై!
351 విదేహుడా జై!
352 వీతరాగుడా జై!
353 అభోక్తా జై!
354 అకర్తా జై!
355 అశరీరి జై!
356 శుభాశుభపరిత్యాగీ జై!
357 మునీ జై!
358 ఏకచరా జై!
359 అవధూతా జై!
360 పరమహంసా జై!
361 సర్వసంగ పరిత్యాగీ జై!

362 నిరన్తర స్వరూపనిష్టుడా జై!

363 చిదమ్బరవిహారి జై!

364 మహాశ్రీమంతుడా జై!

365 మోక్షశిఖరాధిష్టానుడా జై!

366 ప్రతిష్టితాయా జై!

367 స్వయంభూ జై!

368 అచ్యుతా జై!

369 విశ్వరచయితా జై!

370 పంచభూతాధారా జై!

371 శుభాంగా జై!

372 అరిషడ్వర్గ ధ్వం[illegible]యా జై!

373 ఉపద్రవనివారణాయా జై!

374 అదృష్టప్రదాతా జై!

375 అదృష్టమా జై!

376 నిష్కారణా జై!

377 మోహనాశనా జై!

378 సద్గతిప్రధాతా జై!

379 సురసేవితా జై!

380 సుఖకారణా జై!

381 సుఖరూపుడా జై!

382 దుఃఖ కారణా జై!

383 అజ్ఞానధ్వంసుడా జై!

384 అశోకుడా జై!

385 దక్షుడా జై!

386 భ్రాంతిరహితా జై!

387 సత్యానందా జై!

388 నిత్యానందా జై!

389 గ్రహణనిర్ముక్తా జై!

390 దేహముక్తుడా జై!

391 విదేహకైవల్య ప్రదాతా జై!

392 అవిద్యాగ్రంధిఛేదకా జై!

393 హృదయగ్రంధిభేదకా జై!

394 శబ్దజ్ఞానప్రదాతా జై!

395 దృశ్యజ్ఞానప్రదాతా జై!

396 లయజ్ఞానప్రదాతా జై!

397 విద్వాంసుడా జై!

398 సత్యసూచకా జై!

399 సారమా జై!

400 సారాంశమా జై!

401 అనుభవజ్ఞానీ జై!

402 అనుభవసిద్ధా జై!

403 అనుభవైక వేద్యా జై!

404 సర్వాధికుడా జై!

405 భయరహితా జై!

406 మృత్యురహితా జై!

407 అమృతస్వరూపా జై!



408 అభయనిరామయా జై!

409 వైద్యుడా జై!

410 జఠరాగ్ని జై!

411 ఔషధమా జై!

412 సుభాషితుడా జై!

413 సరోవరమా జై!

414 బ్రహ్మనిష్టుడా జై!

415 నియమనిబంధరహితా జై!

416 యోచనరహితా జై!

417 నిమిత్తమాత్రుడా జై!

418 సర్వతోముఖా జై!

419 జ్ఞానయోగీ జై!

420 యోగజ్ఞానీ జై!

421 జాగృతికారకా జై!

422 నిత్యజాగృతిరూపా జై!

423 సుపుత్రుడా జై!

424 శస్త్రమా జై!

425 నిర్వచనమా జై!

426 శిరోమణీ జై!

427 సహజుడా జై!

428 సహజమార్గమా జై!

429 అజాతశత్రువా జై!

430 పరిత్యాగీ జై!

431 స్వర్గాధికుడా జై!

432 నరకదూరుడా జై!

433 ఘనరూపా జై!

434 ద్రవరూపా జై!

435 వాయురూపా జై!

436 ఆరోగ్యప్రదాతా జై!

437 ఆయుష్ప్రదాతా జై!

438 సంసిద్ధుడా జై!

439 యజ్ఞఫలమా జై!

440 యాగఫలమా జై!

441 యజ్ఞయాగవిలక్షణుడా జై!

442 సర్వాంగసుందరుడా జై!

443 నిత్యస్థితుడా జై!

444 సంపూర్ణరూపా జై!

445 కర్ణమా జై!

446 చక్షువా జై!

447 చరణమా జై!

448 అవయవమా జై!

449 జీవధర్మరహితా జై!

450 జ్ఞానోత్తమా జై!

451 నిత్యసమరూపా జై!

452 అద్వయానందగురుమూర్తి జై!

453 త్రిపురాన్తకా జై!



454 వేదాంతశిఖరమా జై!

455 శుద్ధబోధస్వరూపా జై!

456 అజడమా జై!

457 జాతివర్ణరహితా జై!

458 నామగోత్రరహితా జై!

459 కరచరణాద్యవయవరహితా జై!

460 శుభదాయకా జై!

461 వేదరహస్యమా జై!

462 శబ్దాతీతా జై!

463 మౌనవాతీతా జై!

464 వాగాతీతా జై!

465 మనోతీతా జై!

466 అపారసుఖరూపా జై!

467 శుద్ధపరిపూర్ణానుభూతిప్రదాతా జై!

468 నిరీక్షితా జై!

469 నిష్పందనా జై!

470 మనోనిగ్రహశాలీ జై!

471 అత్యన్తవైరాగ్యవ్రతా జై!

472 విచక్షణా జై!

473 నిర్బంధనరహితా జై!

474 నిష్కపటమా జై!

475 నవకుసుమితమా జై!

476 సర్వరోగనివారణా జై!

477 సర్వశాస్త్రసమ్మతా జై!

478 సర్వలోకసమ్మతా జై!

479 శాశ్వతహాయిప్రదాతా జై!

480 విశ్వమా జై!

481 విశ్వాతీతా జై!

482 సాధనాసఫలుడా జై!

483 సాధనాదూరుడా జై!

484 వ్యక్తమా జై!

485 సౌందర్యమా జై!

486 సౌందర్యపోషకా జై!

487 సర్వమతసమ్మతా జై!

488 సర్వమతనిరూపితా జై!

489 సర్వమతసహితా జై!

490 సర్వమతాతీతా జై!

491 ఉత్తమశ్రోతా జై!

492 ఉత్తమవక్తా జై!

493 జన్మస్థానమా జై!

494 ఏకైకశిల్పీ జై!

495 బాలపోషకా జై!

496 యౌవనప్రియా జై!

497 ఇంద్రజిత్ జై!

498 ఇంద్రియనిర్దేశకా జై!

499 నిర్గుణా జై!



500 స్వగుణా జై!

501 నరోత్తమా జై!

502 మహర్షీ జై!

503 యహాయోగీ జై!

504 మనోహరా జై!

505 ఆటంకనిరోధా జై!

506 మార్గదర్శీ జై!

507 జ్ఞానేశ్వరా జై!

508 విజ్ఞానదాతా జై!

509 శక్తివంతా జై!

510 సైన్యాధికారీ జై!

511 లోకరక్షకా జై!

512 రాజాధిరాజా జై!

513 యుక్తివంతా జై!

514 సహనశీలా జై!

515 బలాఢ్యుడా జై!

516 నీతివంతా జై!

517 న్యాయాధీశా జై!

518 స్ఫూర్తిప్రదాతా జై!

519 విముక్తిదాతా జై!

520 విభిన్నమార్గా జై!

521 సర్వదేవతాధారా జై!

522 సర్వదేవతాధరా జై!

523 ఆదిదేవా జై!

524 గ్రహగమననిర్దేశకా జై!

525 సర్వదోషహరా జై!

526 భూపతీ జై!

527 సర్వపోషకా జై!

528 కల్పవృక్షమా జై!

529 త్రిభువనధారా జై!

530 త్రిమూర్తిరూపా జై!

531 శాంతికాముకా జై!

532 పురుప్రియా జై!

533 సర్వాంతర్యామీ జై!

534 గగనసాదృశుడా జై!

535 అగోచరా జై!

536 మహోన్నతుడా జై!

537 సులభుడా జై!

538 నిగూఢమా జై!

539 తేటతెల్లమా జై!

540 సర్వజ్ఞా జై!

541 ఘననిధీ జై!

542 విభూతిస్వరూపా జై!

543 నిధియజమానీ జై!

544 ఉపాయమా జై!

545 భాగ్యదాతా జై!

546 అవ్యయమా జై!
547 మధురమా జై!
548 మధురఫలమా జై!
549 ఫలభోగీ జై!
550 అవినాశీ జై!
551 సర్వసత్యనిరూపకా జై!
552 నిజతత్వమా జై!
553 తత్వాతీతా జై!
554 రమణుడా జై!
555 రసాస్వాదనదాతా జై!
556 జగదాత్మా జై!
557 అంతరాత్మా జై!
558 పరమాత్మా జై!
559 బ్రహ్మమా జై!
560 శ్రీబ్రహ్మమా జై!
561 పరబ్రహ్మమా జై!
562 పరిపూర్ణపరబ్రహ్మమా జై!
563 భేధనాశనా జై!
564 గమ్యమా జై!
565 గమ్యసాక్షీ జై!
566 ప్రయాగక్షేత్రమా జై!
567 ప్రయాగసాక్షీ జై!
568 అసంఖ్యాకా జై!
569 మాయావీ జై!
570 మాయాపతీ జై!
571 మాయాలయకారకా జై!
572 మృత్యుంజయా జై!
573 నిత్యజీవీ జై!
574 ప్రధముడా జై!
575 విశ్రాంతిస్థానమా జై!
576 ప్రాప్తిస్థానాధీశా జై!
577 చతురుడా జై!
578 మౌనమా జై!
579 మౌనీ జై!
580 మౌనాధారా జై!
581 మౌనాతీతా జై!
582 మౌనమోహనా జై!
583 మౌనానందా జై!
584 మౌనప్రబోధితా జై!
585 మౌనయోగీ జై!
586 మౌనజీవా జై!
587 మౌనప్రశంసా జై!
588 మౌనఘనా జై!
589 మౌనధనా జై!
590 సమాధిరూపా జై!
591 ఆదిరూపా జై!



592 సమాధిసాక్షీ జై!
593 ఆహ్లాదజనకా జై!
594 ఆహ్లాదధారీ జై!
595 ఆహ్లాదకారకా జై!
596 ఆహ్లాదమయా జై!
597 బ్రహ్మాండనాయకా జై!
598 ఏకైకతేజా జై!
599 వినమ్రరూపా జై!
600 నిశ్చయ భగవంతా జై!
601 ప్రకృతిపతీ జై!
602 అపరిగ్రహుడా జై!
603 మర్యాదవంతా జై!
604 వ్యవసాయకుడా జై!
605 కాపరీ జై!
606 పంచభూత నియామకా జై!
607 లోకపాలకా జై!
608 నిరాడంబరీ జై!
609 బుద్ధివంతా జై!
610 చింతా రహితా జై!
611 వివేక వంతా జై!
612 స్ఫూర్తి వంతా జై!
613 జ్ఞానాధికారీ జై!
614 జ్ఞానమకుటమణీ జై!
615 ఆత్మ జ్ఞాన సంపన్నా జై!
616 యోగా రుఢుడా జై!
617 యోగ యుక్తుడా జై!
618 తీర్థం కరుడా జై!
619 రాగద్వేష రహితా జై!
620 హర్షశోక రహితా జై!
621 శుద్ధాంతః కరణుడా జై!
622 స్థిత ప్రజ్ఞుడా జై!
623 నిపుణుడా జై!
624 విశిష్ట మానవుడా జై!
625 సరళుడా జై!
626 షడ్గుణైశ్వర్య చక్రవర్తీ జై!
627 నిత్య సన్యాసీ జై!
628 దాన శూరుడా జై!
629 ఉదారుడా జై!
630 శరణ యోగ్యుడా జై!
631 భక్త శ్రేష్ఠుడా జై!
632 యింగితజ్ఞా జై!
633 స్వయం తృప్తుడా జై!
634 ఉల్లాసుడా జై!
635 అలౌకిక పురుషా జై!
636 ఏకాకీ జై!
637 ప్రాప్త పురుషా జై!



638 పరిపూర్ణ భోగీ జై!
639 పూర్ణ విరక్తుడా జై!
640 ప్రణవాతీతా జై!
641 అపరిమితా జై!
642 విరాట్ రూపా జై!
643 బాబా జై!
644 సర్వసన్మానార్హుడా జై!
645 సర్వసుఖ రాశీ జై!
646 పవిత్రుడా జై!
647 పునీతుడా జై!
648 ధన్యుడా జై!
649 స్వా అనుభవ సిద్ధా జై!
650 సురశ్రేష్ఠా జై!
651 మహిమాన్వితుడా జై!
652 అధికారీ జై!
653 మహారాజా జై!
654 మహోపకారీ జై!
655 అద్భుత ప్రసంగీ జై!
656 మహావాక్య బోధకా జై!
657 లోభనాశకా జై!
658 దర్పనాశకా జై!
659 చోరనాశకా జై!
660 రాగద్వేష నాశకా జై!
661 భవ రోగ నిర్మూలకా జై!
662 భయ నాశకా జై!
663 భ్రాంతి నాశకా జై!
664 మూర్ఖత్వ నాశకా జై!
665 దుర్బుద్ధి నాశకా జై!
666 దుస్థితి నాశకా జై!
667 దౌర్భాగ్య నాశకా జై!
668 యుద్ధ కారకా జై!
669 సైనికుడా జై!
670 యుద్ధ వీరుడా జై!
671 అహింసావాదీ జై!
672 జన్మ సాఫల్య కారకా జై!
673 కోటి సూర్య ప్రకాశకా జై!
674 కమల వికాశకా జై!
675 కమల నయనా జై!
676 జిజ్ఞాస ప్రదాతా జై!
677 వాక్ ప్రేరకా జై!
678 దర్శన యోగ ప్రదాతా జై!
679 ఆసక్తి ప్రదాతా జై!
680 శ్రద్ధా ప్రదాతా జై
681 విశ్వాస ప్రదాతా జై!
682 శుద్ధ సత్వగుణ ప్రదాతా జై!
683 సద్బుద్ధి ప్రదాతా జై!



684 సుస్థితి ప్రదాతా జై!
685 సౌభాగ్య ప్రదాతా జై!
686 తాత్వికదృష్టి ప్రదాతా జై!
687 దిశానిర్దేశకా జై!
688 స్వధర్మ ప్రబోధా జై!
689 స్వధర్మ పోషకా జై!
690 స్వధర్మ నిరూపకా జై!
691 శరణాగతి నిరూపకా జై!
692 శుద్ధాంతఃకరణ ప్రదాతా జై!
693 సర్వసంశయ విచ్ఛేదకా జై!
694 సర్వేంద్రియలయ కారకా జై!
695 స్థిర చిత్త ప్రదాతా జై!
696 నేత్రానంద ప్రదాతా జై!
697 శ్రవణానంద ప్రదాతా జై!
698 గ్రాహ్యశక్తి ప్రదాతా జై!
699 వర్ణనా ప్రదాతా జై!
700 విజ్ఞాన ఖడ్గ ప్రదాతా జై!
701 వైరాగ్యోదయ కారకా జై!
702 ఆత్మ విశ్రాంతి ప్రదాతా జై!
703 అచాప్యల ప్రదాతా జై!
704 మనోజయ ప్రదాతా జై!
705 అనన్య భక్తి ప్రదాతా జై!
706 సర్వవిద్యా కారకా జై!
707 నిర్విద్య బోధకా జై!
708 వేద రహస్య ప్రబోధా జై!
709 లక్ష్య సూచకా జై!
710 ప్రీతి కారకా జై!
711 ప్రీతి నిర్దేశకా జై!
712 ప్రీతి స్వరూపా జై!
713 ప్రీతి ప్రియా జై!
714 ప్రీతి లయకారకా జై!
715 ప్రీతి పోషకా జై!
716 ప్రేమ కారకా జై!
717 ప్రేమ నిర్దేశకా జై!
718 ప్రేమ నిరూపితా జై!
719 ప్రేమ ప్రశంసకా జై!
720 ప్రేమ స్వరూపా జై!
721 ప్రేమ ఘనా జై!
722 ప్రేమ ధనా జై!
723 ప్రేమ బోధితా జై!
724 ప్రేమ పోషకా జై!
725 సజీవ ప్రేమా జై!
726 ప్రేమానందా జై!
727 ప్రేమ ప్రియా జై!
728 ఆనంద సత్య జ్ఞాన ప్రదాతా జై!
729 సర్వజ్ఞత ప్రదాతా జై!

730 అఖండ స్వయం ప్రబోధ కారకా జై!
731 విజ్ఞానమయానంద ప్రదాతా జై!
732 సహజానంద కారకా జై!
733 కేవలానంద ప్రదాతా జై!
734 అద్వయా నంద ప్రదాతా జై!
735 నానానంద ప్రదాతా జై!
736 అత్యంత ఆనంద ప్రదాతా జై!
737 అత్యుత్తమానంద ప్రదాతా జై!
738 గర్వ కారకా జై!
739 వినమ్ర ప్రదాతా జై!
740 వినయ ప్రదాతా జై!
741 సమస్థితి ప్రదాతా జై!
742 పరాంశాంతి ప్రదాతా జై!
743 గురు ప్రసాద ప్రదాతా జై!
744 అను పమానుగ్రహ ప్రదాతా జై!
745 సాన్నిధ్య ప్రదాతా జై!
746 సారుప్య ప్రదాతా జై!
747 సాలోక్య ప్రదాతా జై!
748 సాయుజ్య ప్రదాతా జై!
749 అమృతత్వ ప్రదాతా జై!
750 విదేహ మూర్తి ప్రదాతా జై!
751 పవిత్రత్వ ప్రదాతా జై!
752 పునీతత్వ ప్రదాతా జై!
753 జీవన్ముక్తి ప్రదాతా జై!
754 సర్వప్రాప్తి ప్రదాతా జై!
755 సుజన పోషకా జై!
756 స్వజన పాలకా జై!
757 స్వస్వరూప ప్రదాతా జై!
758 భాగస్వామీ జై!
759 భోగస్వామీ జై!
760 ఉత్సాహ ప్రదాతా జై!
761 ఉల్లాస ప్రదాతా జై!
762 ప్రసన్న వదన ప్రదాతా జై!
763 సుఖ ప్రదాతా జై!
764 నిజానుభూతి ప్రసాదా జై!
765 నిజానంద ప్రసాదా జై!
766 అఖండ తృప్తి ప్రదాతా జై!
767 అనుపమాన తృప్తి ప్రదాతా జై!
768 అనిర్వచనీయానంద ప్రదాతా జై!
769 జన్మ రహితా జై!
770 లోకోత్తమా జై!
771 కామధేనువా జై!
772 కల్పవృక్షమా జై!
773 మోహన రూపా జై!
774 భవరోగ నివృత్తా జై!
775 ప్రపంచోపశయన కారకా జై!



776 మహా సంసారీ జై!
777 బాటసారీ జై!
778 గ్రహ రహితా జై!
779 మహామాంత్రికుడా జై!
780 గుణకర్మ రహితా జై!
781 క్షేత్రజ్ఞుడా జై!
782 నిత్య సిద్ధుడా జై!
783 సుప్రసన్న వదనా జై!
784 సుహాస్య వదనా జై!
785 త్రిభువన దీపకుడా జై!
786 యోగవృక్ష ఫలమా జై!
787 సర్వ సుఖాశ్రయ స్థానమా జై!
788 గురుమాతా జై!
789 సహజ లీలాధారీ జై!
790 పంచభూత నిర్దేశకా జై!
791 రాజర్షీ జై!
792 ఫలవంతుడా జై!
793 భాగ్యవంతా జై!
794 సమస్థితి పరుడా జై!
795 అనంతనామ గ్రహితా జై!
796 స్తుతి స్వీకారా జై!
797 కీర్తన స్వీకారా జై!
798 అహమా జై!
799 స్వయం కృషి బోధకా జై!
800 శరణాగతి బోధకా జై!
801 ఆశ్రిత వత్సలా జై!
802 నాయకుడా జై!
803 నియంతా జై!
804 అపార దయామ్బుధీ జై!
805 సత్పురుషోత్తమా జై!
806 సర్వోపచారార్హుడా జై!
807 అలోలుడా జై!
808 గ్రహణ రహిత సూర్యుడా జై!
809 గ్రహణ రహిత చంద్రుడా జై!
810 విజ్ఞానమయానందా జై!
811 కేవలా నందుడా జై!
812 నానానంద భరితా జై!
813 నిత్యద్వయానందా స్వరూపా జై!
814 అత్యంత ఆనంద భరితా జై!
815 సతత పరమానంద సుఖితా జై!
816 ఆనంద నిరూపితా జై!
817 ఆనంద నిర్దేశకా జై!
818 అత్యుత్తమా జై!
819 అత్యుత్తమ మార్గదర్శీ జై!
820 అత్యుత్తమ ఫలప్రదాతా జై!
821 స్వస్వరూప బోధకా జై!

822 స్వస్వరూప సాక్షీ జై!
823 ముగ్ధుడా జై!
824 హిత బోధకా జై!
825 శస్త్ర ధారీ జై!
826 మనోజయుడా జై!
827 ప్రాణ జయుడా జై!
828 ప్రాణ జయ ప్రదాతా జై!
829 శుచి స్వరూపా జై!
830 దాతా జై!
831 ఆరాధ్య మూర్తీ జై!
832 సర్వకళా నిపుణుడా జై!
833 తద్రూప ప్రదాతా జై!
834 నివృత్తి రాజా జై!
835 సాక్షాద్భగవంతా జై!
836 విలాసవంతా జై!
837 వర్ణనాధారుడా జై!
838 వర్ణనా దూరుడా జై!
839 ఏకత్వ నిరూపకా జై!
840 ద్విజుడా జై!
841 త్రిమూర్తి స్వరూపా జై!
842 శుభదాయకా జై!
843 మహనీయుడా జై!
844 భక్త ప్రియా జై!
845 అనన్యభక్తి ప్రియా జై!
846 అనన్య భక్తుడా జై!
847 అనన్య భక్తి స్వీకారా జై!
848 అనంత కిరణుడా జై!
849 అనంత ముఖుడా జై!
850 అమృత స్వరూపా జై!
851 అఖండ విజ్ఞానమయుడా జై!
852 చిద్రూపుడా జై!
853 అవికారీ జై!
854 నరకాన్తకా జై!
855 పరాత్పరా జై!
856 సర్వేశ్వరా జై!
857 ఆరోపరహితా జై!
858 పరమ ప్రమాణమా జై!
859 సిద్ధార్థుడా జై!
860 పరిభ్రమ నాశకా జై!
861 పరమ కారణుడా జై!
862 విద్యాపతీ జై!
863 సత్య నిరూపకా జై!
864 అక్షయమా జై!
865 అవిద్యాగ్రంథి ఛేదకా జై!
866 కల ప్రతిబంధ నిర్ముక్తుడా జై!
867 ఉన్మాద రహితా జై!



868 జంట ఫలప్రదాతా జై!
869 నిశ్శబ్ద నిరూపకా జై!
870 యదార్థమా జై!
871 యదార్థ బోధకుడా జై!
872 దేదీప్యమాన్యుడా జై!
873 దేదీప్యమానంతర్భాస్కరుడా జై!
874 సహనశీలి జై!
875 సంసార పోషకా జై!
876 గురుశిష్య భేదనాశకా జై!
877 గురుశిష్య ఏకత్వ ప్రదాతా జై!
878 మధ్యవర్తీ జై!
879 తోటమాలీ జై!
880 శ్రమ రహితుడా జై!
881 శ్రమ నాశకా జై!
882 సన్మార్గమా జై!
883 సన్మార్గ సూచకా జై!
884 అదృశ్యుడా జై!
885 సదా దర్శనీయుడా జై!
886 విశాల హృదయుడా జై!
887 సర్వ విద్యానిలయమా జై!
888 సర్వ విద్యా సఫలుడా జై!
889 సర్వారంభ నిలయా జై!
890 ఆరంభ రహితా జై!
891 పంచకోశాతీతా జై!
892 కల్లోల రహితా జై!
893 సంస్కారవంతా జై!
894 సంస్కార ప్రదాతా జై!
895 సదానందా జై!
896 ఆనందనిధీ జై!
897 గంభీర హృదయుడా జై!
898 మహామతీ జై!
899 సర్వభోగ వివర్జితుడా జై!
900 సర్వకర్మ వివర్జితుడా జై!
901 సకల దృశ్యాతీతుడా జై!
902 వ్యాపక వ్యాపకత్వ రహితా జై!
903 బాహ్యాభ్యన్తర శూన్యుడా జై!
904 విచారణ శూన్యుడా జై!
905 ఉత్పత్తి నాశనాతీతా జై!
906 ఆధారాధేయాతీతా జై!
907 సూక్ష్మశరీర శూన్యుడా జై!
908 కారణశరీర రహితుడా జై!
909 త్రిత్రయ రహితా జై!
910 సర్వభేద వర్జితా జై!
911 బుద్ధ్యాతీతా జై!
912 ప్రకాశాప్రకాశాతీతా జై!
913 భావాభావాతీతా జై!

914 సత్యాసత్యాది అతీతా జై!
915 జ్ఞానాజ్ఞానాతీతా జై!
916 విద్యా విద్యాతీతా జై!
917 ఆత్మనాత్మాతీతా జై!
918 సంకల్ప వికల్పాతీతా జై!
919 క్రియాక్రియాతీతా జై!
920 దేశ భేద రహితా జై!
921 కాల భేద రహితా జై!
922 వస్తు భేద రహితా జై!
923 నిరవద్యుడా జై!
924 ఆవరణ నిరావరణాతీతా జై!
925 అహం పురాన్తకా జై!
926 అరణ్య ధ్వంసకా జై!
927 సువాసన కారకా జై!
928 సువాసన స్వీకారా జై!
929 మధుర కారకా జై!
930 మధుర స్వీకారా జై!
931 దివ్యత్వ ప్రదాతా జై!
932 దివ్యత్వ పోషకా జై!
933 దివ్యత్వ నిర్దేశకా జై!
934 పరిపూర్ణ దివ్యత్వ ప్రదాతా జై!
935 దివ్యత్వాతీతా జై!
936 సుఖాసీనుడా జై!
937 నిరంకుశుడా జై!
938 సర్వసముడా జై!
939 విరక్తుడా జై!
940 సర్వోపచారగ్రహీతా జై!
941 సేవాభాగ్య ప్రదాతా జై!
942 పరిపూర్ణ సేవకుడా జై!
943 పరిపూర్ణ సేవా జై!
944 పరిపూర్ణ సేవ స్వీకారా జై!
945 సేవాఫల ప్రదాతా జై!
946 సద్గ్రంధ ప్రేరకా జై!
947 సద్గ్రంధ రచయితా జై!
948 సద్గ్రంధమా జై!
949 సద్గ్రంధ పాఠకా జై!
950 దత్తుడా జై!
951 దాతా జై!
952 దానమా జై!
953 దాన గ్రహీతా జై!
954 చతుర్ముఖుడా జై!
955 ద్వంద్వ సహితా జై!
956 త్రిమూర్త్యాతీతా జై!
957 సర్వలోకాతిక్రాన్తా జై!
958 మహావిజ్ఞానీ జై!
959 అఖండ విజ్ఞానైక స్వరూపా జై!



960 నివృత్తి స్థితి ప్రదాతా జై!
961 స్వరూప నిష్ఠ బోధకుడా జై!
962 అధిష్ఠాన చైతన్యమా జై!
963 నారాయణాది చైతన్యమా జై!
964 నిరీశ్వరా జై!
965 సర్వోపాధి వినిర్ముక్తా జై!
966 ముక్తి కాంతాపతీ జై!
967 ముక్తి ద్వారమా జై!
968 సకల సమ్పత్సమృద్ధుడా జై!
969 స్వాత్మ క్రీడుడా జై!
970 సర్వ పరిపూర్ణుడా జై!
971 సర్వ పరిపూర్ణ తత్వ విహారీ జై!
972 సర్వపరిపూర్ణ తత్వ ప్రదాతా జై!
973 నిత్య నిరతిశయుడా జై!
974 నిత్య నిరతిశయ సుఖప్రదాతా జై!
975 సకలాతీత పరబ్రహ్మ స్వరూపా జై!
976 అతి సమీప సుదామ్నుబదీ జై!
977 పరిపూర్ణ సుఖ సముద్రయా జై!
978 సకల శ్రుతి ప్రతిపాదితుడా జై!
979 సర్వ సాధనా నిర్ముక్తుడా జై!
980 సర్వశక్తి సంపన్నా జై!
981 నిత్య నిరన్తరా జై!
982 నిత్యశుద్ధ బుద్ధముక్త స్వరూపా జై!
983 శాశ్వత సత్తామాత్రుడా జై!
984 సర్వ రహితా జై!
985 సర్వ సహితాయై జై!
986 సచ్చిత్సుఖ స్వరూపా జై!
987 అఖండ తేజో రూపా జై!
988 నిజ త్యాగీ జై!
989 నిజ త్యాగ సూచకా జై!
990 నిజ సన్న్యాసి జై!
991 నిజ సన్న్యాస సూచకా జై!
992 నిమోక్ష ప్రదాతా జై!
993 జీవన్ముక్తి విద్వాంసుడా జై!
994 సమస్త సాక్షి జై!
995 సమిష్టి సాక్షి జై!
996 సాక్ష్యాతీత పరమాత్మావై జై!
997 నిరుపాధిక శుద్ధ చైతన్యమా జై!
998 అఖండానంద పీయూష పూర్ణా జై!
999 అఖండానంద పీయుష ప్రదాతా జై!
1000 స్వారాజ్య సామ్రాజ్య విభూతి ప్రదాతా జై!

**1) అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణి:** గిరిధర్ వాణీ, తొలుత తనలో నుండీ భగవంతుడు సర్వాన్ని ఎరుగుతున్నారు అనుకుంది. అంటే తనలో ఉండి సర్వాన్ని ఎరుగుతున్న వాడిని భగవంతుడిగా (బ్రహ్మంగా) గుర్తించింది.

పిదప తెలియబడుతున్నది తనకే కాబట్టి తనను తనే బ్రహ్మముగా గుర్తించింది. తెలియబడుతున్న రహస్యమునూ బ్రహ్మము గానే గుర్తించింది.

ఆ తెలియబడుతున్న రహస్యం తనకే అలంకరింపబడడంతో తనే ఆ రహస్యంగా గుర్తించింది.

అలా అజ్ఞానం, దానిని తొలగించే ప్రజ్ఞ, తొలగింపబడటంలో బయటపడ్డ రహస్యం, ఆ రహస్యం సమర్పింబడిన గమ్యం అన్నీ తనుగానే గుర్తించింది గిరిధర్ వాణీ.

గమ్యంగా ఉండి రహస్యం అలంకరింపబడటం తెలుస్తోంది. అంటే, గమ్యాన్ని ఆవలగా ఉండి దీనిని చూస్తున్నది తనుగానే గుర్తించింది గిరిధర్‌వాణీ.

ఇలా ప్రజ్ఞానంబ్రహ్మ, అహం బ్రహ్మోస్మి, తత్వమసి, అయమాత్మానాం బ్రహ్మ అనే వేదాంత సత్యాలను అనుభవైక్యం చేసుకుంటూ అన్నిటికీ అతీతంగా "నేను నేనుగా ఉన్నాను" అని గుర్తించింది గిరిధర్‌వాణీ.

అలా పూర్తిగా, పూర్తి పూర్తిగా ఉన్నది తనే అని, అలాగే ప్రజ్ఞ, బ్రహ్మము, గమ్యము అని ముక్కలుగా ఖండింబడకుండా అన్నీ తానే అయి ఉన్నానని గిరిధర్‌వాణీ గుర్తించింది.

అందుకే గిరిధర్‌వాణీ అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ అయినది.

**2) ఆనందాధారా:** ఆనందాన్ని గిరిధర్‌వాణీ సృష్టించుకున్నారు. అంటే ఆనందాన్ని గిరిధర్‌వాణీ maintain చేసుకుంటారు. గానీ, ఆనందం గిరిధర్‌వాణీని maintain చెయ్యట్లేదు. ఆనందంగా ఉంటేనే నిజస్థితిలో నిలవడం కాదు, నిజస్థితిలో ఉండటం వల్ల ఆనందం వస్తుందని గ్రహించింది గిరిధర్‌వాణి. అలా సృష్టించబడ్డ ఆనందాన్ని తానే నగగా ధరించి ఆస్వాదిస్తున్నారు గిరిధర్‌వాణీ. అందుకే గిరిధర్‌వాణీ ఆనంద ఆధారుడు.

**3) అమృతానంద:** అలా తనచేత సృష్టించబడిన ఆనందం తనని dominate చెయ్యట్లేదని గిరిధర్‌వాణీ గ్రహించింది. ఆ ఆనందంలో పడి తన condition నుంచీ బయటకి రాకుండా, తన condition లో తను ఉంటున్నారు గిరిధర్‌వాణీ. అంటే ఆనందం, "నన్ను నన్నుగానే ఉంచుతోంది" అని గుర్తించింది. ఆ ఆనందం తన నిజస్థితికి అమృతత్వాన్ని ఇస్తోంది కానీ, ఆ నిజస్థితిని నాశనం చేయట్లేదని గుర్తించింది గిరిధర్‌వాణీ. అలా సదా



నిజస్థితిలో కొనసాగటం వల్ల నిత్యజీవి అయ్యింది గిరిధర్‌వాణీ. కాబట్టి గిరిధర్‌వాణికి కృతజ్ఞతలు.

**4) నిర్విషయ సుఖ:** ఏ విషయమూ లేకుండా కూడా గిరిధర్‌వాణి సుఖించగలదు. Comfort లేని స్థలంలోనూ సుఖించగలదు గిరిధర్‌వాణి. ఇరుకులోనూ విశాలతను అనుభవించగలదు గిరిధర్‌వాణి. Comfort అన్నది గిరిధర్‌వాణి ఆలోచనలోనే ఉంది కాబట్టి గిరిధర్‌వాణి ఏ విషయం లేకుండా కూడా సుఖించగలదు. అందుకే గిరిధర్‌వాణి నిర్విషయ సుఖుడు.

**5) సర్వసాక్షి:** ఏ విషయాన్ని పట్టించుకోక, ఏ విషయంలో జోక్యం చేసుకోక అన్నిటికీ అలా సాక్షిగా ఉన్నారు గిరిధర్‌వాణి. గిరిధర్‌వాణి ఆనందానికి, సుఖానికి ఏదీ ఆధారం కాదు కాబట్టి వారు దేనిలోను కల్పించుకోవాల్సిన అవసరం లేదు. అందుకే సాక్షిగా ఉంటారు గిరిధర్‌వాణి. గిరిధర్‌వాణి ఎరుకకు ఆవలగా ఏదీ జరగదు. అన్నిటికీ సాక్షి గిరిధర్‌వాణీనే. ఈ సాక్షిగా ఉండటం వలననే గిరిధర్‌వాణీకి తేటతెల్లం అనే లక్షణం ఏర్పడింది. దేనిలోనూ గిరిధర్‌వాణీ కల్పించుకోరు కాబట్టి ప్రతీది దానంతట అదే తేటతెల్లంగా తెలియబడుతోంది వారికి.

**6)చిత్తశూన్య:** అలా ప్రతీదీ దానంతట అది తెలియబడటం వల్ల ఏ పనీ లేక చిత్తం శూన్యంగా ఉంటోంది గిరిధర్‌వాణీకి. "అంతా నేనే" అని తెలియబడటం వలన కూడా, ప్రత్యేకంగా ఒక గమ్యాన్ని చిత్తంలో నిలిపి ధ్యానించాల్సిన పని లేకుండా పోయింది గిరిధర్‌వాణీకి. కాబట్టి చిత్తం శూన్యంగా ఉంది. అలా చిత్త రహితమూ కాదు. చిత్తం సమయానుకూలంగా గిరిధర్‌వాణీకి, గిరిధర్‌వాణి గురించి గుర్తు చేయాలి కాబట్టి చిత్తం ఉండాలి. చిత్తంలో వేరేదానిని నిలిపి ఆనందించేది లేదు కాబట్టి చిత్తానందమూ కాదు గిరిధర్‌వాణి. చిత్తం ఉంది, శూన్యంగా ఉంది కాబట్టి గిరిధర్‌వాణి చిత్తశూన్యుడు.

**7) స్వయం ప్రకాశకా:** చిత్తం శూన్యం అవటం వల్ల అక్కడ స్వయం ప్రబోధ జరుగుతూ ప్రకాశమయ్యారు గిరిధర్‌వాణి. ఒకరివల్ల ప్రకాశించటం కాక స్వయంగా ప్రకాశిస్తున్నారు గిరిధర్‌వాణి.

**8) చిద్రహ్మ:** చిత్తంలో ఒకటి నిలిపి ఆనందించకపోవటం వల్ల, చిత్తాన్ని నశింపచేయకపోవటం వల్ల, చిత్తంలో స్వయం ప్రబోధ జరుగుతూ చిత్తం ఆదిగా మారుతోంది గిరిధర్‌వాణీకి. అంటే చిత్తం బ్రహ్మమయింది గిరిధర్‌వాణీకి. ఒకటి చూసి repeat చేస్తే



చిత్తం, repetition లేకుండా సత్యాన్ని చూపిస్తోంది గిరిధర్‌వాణికి. కాబట్టి గిరిధర్‌వాణి చిద్రహ్మ.

**9) సర్వాతీతము:** ఏదీ అంటక, సర్వానికీ సాక్షిగా ఉండటం వల్లనూ, అలాగే సత్యాన్ని అంటక ఆపాదించుకోవటం వల్లనూ సర్వాతీతం అయ్యారు గిరిధర్‌వాణి. గిరిధర్‌వాణి సత్యాన్ని అంటట్లేదు కానీ అనుసరిస్తున్నారు. అంటే సత్యాన్ని observe చేయటం వల్ల absorb అయిపోతోంది గిరిధర్‌వాణీకి.

**10) సర్వాధికారము:** అన్నీ తెలియబడటం వల్ల, అన్నిటికీ సాక్షిగా ఉండటం వల్ల, అన్నిటికీ ఆవలగా ఉండటం వల్ల అన్నింటి మీదా అధికారం ఏర్పడింది గిరిధర్‌వాణీకి. అయినా దానిని ప్రదర్శించక అధికారాన్నీ కాళ్ళ దగ్గర ఉంచి అధికారానికి కూడా అధికారి అయ్యారు గిరిధర్‌వాణి. దాంతో సర్వాధికారాన్ని పొందారు గిరిధర్‌వాణి.

**అధికారానికి కూడా అధికారి అవ్వడానికి వివరణ:** అధికారాన్ని స్వీకరిస్తే అధికారిగా అందరికీ ఎన్నో సేవలు చేయాలి. అందరినీ తృప్తిపరచాలి. అధికారి ఎప్పుడూ తనుతానుగా, తన నిజస్థితిలో ఉండలేడు. అధికారి విస్తృతికి పరిధి ఏర్పడుతుంది. అంటే "అధికారం" అనే పదార్థం జీవిపై అధికారాన్ని చూపుతుంది, అప్పుడు అందుచే గిరిధర్‌వాణి తనకు సహజంగా ప్రాప్తించబడ్డ "అధికారాన్ని" తన కాళ్ళ దగ్గరే ఉంచి, దాని మీద కూడా అధికారాన్ని స్వీకరించి "సర్వాధికారి" అయ్యారు.

**11) సర్వవ్యాపక:** గిరిధర్‌వాణీ సమస్తానికి అతీతంగా ఉంటూ ఉండటంతో, సమస్తమూ తెలియబడుతోంది గిరిధర్‌వాణీకి. సమస్తంలో గిరిధర్‌వాణి ఎరుక వ్యాపించి ఉండటంతో గిరిధర్‌వాణి సర్వవ్యాపకుడు.

**12) సర్వసత్తా:** గిరిధర్‌వాణీ దగ్గర అన్ని బాణాలు ఉన్నాయి. కానీ ఏ ఆయుధాన్ని వాడి యుద్ధం చేయాల్సిన అవసరం రాదు గిరిధర్‌వాణికి, అదే గిరిధర్‌వాణి సత్తా. గిరిధర్‌వాణితో యుద్ధం చేయటానికి సిద్ధపడేవారు లేకపోవటమే గిరిధర్‌వాణి సత్తా.

**13) సమస్త రూప:** ప్రతీ జీవిలోను గిరిధర్‌వాణి నివసిస్తోంది. సమస్తంలో నిండి ఉన్న గిరిధర్‌వాణి సమస్త రూపి.

**14) ఏకరూప:** సమస్తాన్నీ గిరిధర్‌వాణి తనలోనే కలిగి ఉండటం చేత గిరిధర్‌వాణి ఏకరూపి.

**15) అనపరా:** సమస్తాన్ని తనలో కలిగి, సమస్తమూ నిండి ఉన్న గిరిధర్‌వాణీకి



పరాయి అయినది లేదు. గిరిధర్‌వాణి కంటే వేరు అయినది లేదు.

**16) నిష్క్రియా:** గిరిధర్‌వాణీ కంటే వేరైనది లేకపోవటంతో గిరిధర్‌వాణి ఎవరికీ ఏమీ చేయనక్కరలేదు. అంటే గిరిధర్‌వాణీకి క్రియ (కర్మ) లేదు.

**17) నిస్సంగ:** గిరిధర్‌వాణీ కంటే వేరైనది లేకపోవటంతో, అన్నిటిపైన అధికారి గిరిధర్‌వాణి కావటంతో, దేనిలోనూ జోక్యం చేసుకోవాల్సిన పనిలేదు. అందుకే గిరిధర్‌వాణి నిస్సంగుడు.

**18) అవ్యభిచారి:** గిరిధర్‌వాణి అధికారిన్ని, ఆనందాన్ని, సుఖాన్ని, సత్తానీ దేనిని వాడట్లేదు. అలాగే దేనికీ వాడబడటం లేదు. అంటే దేనిలోనూ రమించక తనలో తను రమిస్తున్నారు. కాబట్టి గిరిధర్‌వాణి అవ్యభిచారి.

**19) నిరుపమాన:** గిరిధర్‌వాణితో పోల్చదగ్గది లేదు. గిరిధర్‌వాణితో పోల్చి చెప్పటానికి రెండోది లేనేలేదు. అందుకే గిరిధర్‌వాణి నిరుపమానుడు (matchless).

**20) నిర్వికారా:** గిరిధర్‌వాణీకి ఏ వికారమూ లేదు. అనగా ఇష్టాఇష్టాలు, అహంకార మమకారాలు లాంటి ఏ వికారమూ గిరిధర్‌వాణికి లేదు.

**21) విలక్షణ:** ఇన్ని లక్షణాలతో అలరారుతున్న గిరిధర్‌వాణి వీటికి భిన్నంగా తను తనుగా ఉన్నారు. అంటే ఈ లక్షణాలన్నీ గిరిధర్‌వాణీవే కానీ గిరిధర్‌వాణి అంటే ఈ లక్షణాలు మాత్రమే కాదు.

**22) అప్రమేయా:** గిరిధర్‌వాణి అంటే ఇది అని కొలుచుటకు వీలులేని వారు, ప్రమాణాలకి అందని వారూను.

**23) నిష్కళంక:** దేనిని entertain చేయని గిరిధర్‌వాణికి ఏ కళంకరము లేదు.

**24) సర్వవికల్ప శూన్య:** గిరిధర్‌వాణికి ఏ సందేహమూ లేదు, రాదు, తేటతెల్లంగా విషయావగాహన కలిగిన గిరిధర్‌వాణికి సందేహమే లేదు.

**25) ఆద్యంత రహితా:** సర్వవ్యాపకమైన గిరిధర్‌వాణికి ఇది మొదలు, అది చివర, ఇది మధ్యన అని చెప్ప వీలులేదు. సరిహద్దులు లేని గిరిధర్‌వాణి ఆద్యంతరహితుడు.

**26) అపరిచ్ఛిన్నా:** ఆద్యంతాలు లేని గిరిధర్‌వాణిని విడదీయుటకు వీలులేదు. కాబట్టి గిరిధర్‌వాణి విచ్ఛిన్నుడు కాక అపరిచ్ఛిన్నుడు. గిరిధర్‌వాణీ ఆనందం, అధికారం సత్తా ఏదైనా continuous.

**27) అవస్థాత్రయ రహిత:** గిరిధర్‌వాణికి ధ్యానము, ధ్యాత, ధ్యేయము అను 3

అవస్థలు లేవు. మూడు అభిన్నమైనవి.

**28)** సుస్థిరా:Giridharvani Means only continuous but also constant. గిరిధర్‌వాణి దేనికీ వాడబడటం లేదు. అంటే అధికారానికో, సత్తాకో, ఆనందానికో వాడబడి అలా అయిపోవట్లేదు. గిరిధర్‌వాణి తను తనుగా స్థిరంగానే ఉంది.

**29) అప్రతిహత ప్రజ్ఞావంతా:** గిరిధర్‌వాణీకి తెలియబడ్డ ఏ విషయాన్ని ఎవరూ ఖండించలేరు. ఎవరైనా ఖండించినా గిరిధర్‌వాణి నిరూపించగలదు. ఎందుకంటే సర్వాతీతంగా ఉన్న గిరిధర్‌వాణీకి దానంతట అది తెలియబడ్డ రహస్యం సత్యమైనది. దానికి ఎవరూ ఖండించలేరు.

**30)** పండిత: ఎవరూ ఖండించలేని పాండిత్యం గల గిరిధర్‌వాణి పండితుడు.

**31) ఘనాతిఘన:** సమస్తమూ తనలో కలిగి ఉండి, సమస్తానికి అతీతంగా ఉంది గిరిధర్‌వాణి. అన్నిటికన్నా ఉచ్ఛస్థాయిలో ఉన్న గిరిధర్‌వాణి కంటే ఎవరు ఎక్కువ? గిరిధర్‌వాణీనే గొప్పల్లో గొప్ప, ఘనాతిఘనుడు.

**32) పరమపురుషా:** శరీరం అనే ఉపాధిలో ఉన్నా, అవయవాల నుండీ స్పృహ దాకా అన్నిటికీ తన grip లోనే ఉంచుకున్న గిరిధర్‌వాణి పురుషుడు పరమపురుషుడు.

**33)** అనికేతనా: అందరికీ ఆశ్రయాన్నిచ్చే గిరిధర్‌వాణి అనికేతనుడు.

ఒక వివరణ: గిరిధర్‌వాణి ఆనందానికి ఆధారుడై ఆనందానికి ఆశ్రయాన్నిచ్చారు కదా. అదే గిరిధర్‌వాణి ఆనందం చేతుల్లోకి వెళ్తే, ఆనందానికి పరిపాలించేవారు లేక కొన్నాళ్ళకి ఆనందమే మిగలదు సృష్టిలో. అందుకే గిరిధర్‌వాణి ఆనందానికి లొంగక ఆనందానికి ఆశ్రయాన్నిచ్చారు. అలాగే అధికారానికి, సత్తాకి ఇలా ప్రతిదానికి ఆశ్రయాన్నిచ్చారు గిరిధర్‌వాణి.

**34) ప్రకృతి పోషకా:** ప్రకృతిని పోషిస్తున్నది గిరిధర్‌వాణీనే. ప్రకృతి అంటే కదలిక, మార్పు. దానిని పోషిస్తున్నది గిరిధర్‌వాణీనే.

**35) ప్రకృతి రహితుడు:** గిరిధర్‌వాణి ప్రకృతి పోషకుడే కానీ గిరిధర్‌వాణి ప్రకృతి రహితుడు. మార్పులు, కాలాలు, రాకపోకలు లేని ప్రకృతి రహితుడు గిరిధర్‌వాణి.

**36)** నిశ్చలా: ప్రకృతి రహితుడు గిరిధర్‌వాణి. కాబట్టి కదలికలు లేక నిశ్చలంగా ఉన్నారు. అవసరానికి అనుగుణంగా కదిలినట్లు కనిపిస్తారు కానీ గిరిధర్‌వాణీని ఎవరూ కదల్చలేరు. నిశ్చలత్వం గిరిధర్‌వాణీ upper dress అయినప్పుడు కదలిక inner dress.



కదలిక గిరిధర్‌వాణీ upper dress అయినప్పుడు నిశ్చలత్వం inner dress.

**37)** నిత్యముక్తా: గిరిధర్‌వాణీకి ఎప్పుడూ ఏ బంధమూ లేదు. నిత్యమూ బంధరహితం కాబట్టి గిరిధర్‌వాణి నిత్యముక్తుడు.

**38)** నిర్విశేషా: గిరిధర్‌వాణి సర్వవ్యాపకుడు. అన్నిచోట్లా ఉండటంతో ఏ విశేషమూ లేనివారు గిరిధర్‌వాణి.

**39)** నిరంజనా: గిరిధర్‌వాణీలో మాయా, మాలిన్యం లేకపోవటంతో గిరిధర్‌వాణి నిరంజనుడు.

**40)** నిర్మలా: అలా మాయా మాలిన్యం లేని గిరిధర్‌వాణి పరిశుద్ధుడు.

**41) అనంతా:** లెక్కపెట్టుటకు వీలులేని లక్షణాలతో లెక్కపెట్టుటకు వీలుకాని శక్తితో ఉన్న గిరిధర్‌వాణి అనంతుడు.

**42) కారణా:** గిరిధర్‌వాణి అన్నిటికీ ఆధారుడు అంటే ప్రతీ కార్యానికి కారణభూతుడు గిరిధర్‌వాణి.

**43) కారణాతీత:** గిరిధర్‌వాణి అన్నిటికీ కారణము కానీ గిరిధర్‌వాణీకి ఏదీ కారణము కాకపోవటంతో గిరిధర్‌వాణి కారణాతీతుడు.

**44) కార్యకారణ విలక్షణ:** కార్యము గిరిధర్‌వాణీనే కార్యానికి ఆధారమైన కారణమూ గిరిధర్‌వాణీనే. రెండిటికీ విలక్షణంగా ఫలమూ గిరిధర్‌వాణీనే.

**45) అక్షరా:** గిరిధర్‌వాణి నాశనం లేనివారు.

**46) క్షరాక్షర విలక్షణ:** గిరిధర్‌వాణి నాశనం లేనివారు. అలాగే నాశనం అయ్యేదానికీ ఆధారుడు గిరిధర్‌వాణీనే. క్షరానికి, అక్షరానికి వేరుగా విలక్షణంగా ఉందీ గిరిధర్‌వాణీనే.

**47) అవిభక్త మూర్తీ:** కార్యమని, కార్యానికి ఆధారమని, ఫలితమని ఇలా విభజింపపడకపోవటం వలన గిరిధర్‌వాణి అవిభక్తుడు. పూర్తిగా సమస్తమూ మూర్తీభవించినది గిరిధర్‌వాణీలోనే. అందుకే గిరిధర్‌వాణి అవిభక్త మూర్తి.

**48) అనల్పా:** గిరిధర్‌వాణి విభజింపబడక పోవటంతో, పనిచేసేవారు కూలీ, సేవకుడు ఇలాంటి తక్కువస్థాయి లేదు. అల్పమైన స్థానాలు కలిగిలేని గిరిధర్‌వాణి అనల్పుడు అనగా మహత్తరమైనవారు.

**49) సర్వాధారా:** సర్వానికీ ఆధారం గిరిధర్‌వాణీనే.

**50) నిరాధారా:** గిరిధర్‌వాణీకి ఏదీ ఆధారం కాదు. గిరిధర్‌వాణి చర్యకు ఏదీ

ఆధారం కాదు.

**51) కరుణామయ:** గిరిధర్‌వాణీ ప్రతి చర్యలో కరుణ ఆవరించి ఉంది. ప్రతీ జీవిలో ఉండి నిజఫలాన్ని భోగిస్తోంది గిరిధర్‌వాణీనే కాబట్టి ప్రతీ చర్యని గిరిధర్‌వాణి కరుణతో చేస్తారు.

**52) కృపా సముద్రా:** గిరిధర్‌వాణి కృప సముద్రం వంటిది. అంటే లోతైనది, కనబడేది, విశాలమైనది. అలలు సముద్రాన్ని ఎలా విడిచిపోవో అలా కృప గిరిధర్‌వాణీని విడిచిపోదు.

**53) క్షమాశీలా:** స్త్రీ శీలానికి ప్రాధాన్యతను ఇచ్చి కాపాడుకునే విధంగా గిరిధర్‌వాణీ క్షమను శీలంగా కలిగి ఉన్నారు.

**54) దయామయా:** ఏ అర్హత లేని ప్రదేశంలో కూడా కృపను వర్షించటం గిరిధర్‌వాణి దయే. నిరాధారంగా కృపను వర్షించటమే గిరిధర్‌వాణీ దయ.

**55) జగదానంద కారక:** ఇలా కరుణ, కృప, క్షమ, దయ కలిగిన గిరిధర్‌వాణి జగత్తు యొక్క ఆనందానికి కారకుడు అయ్యారు.

**56) మంగళకర:** గిరిధర్‌వాణీ ప్రతిచర్యా లోకకళ్యాణ కారకమే కాబట్టి గిరిధర్‌వాణి మంగళకరుడు.

**57) యజమానీ:** క్షమ, కృప, దయ, కరుణ కలిగిన ఆనందకారకుడు. మంగళకరుడు అయిన గిరిధర్‌వాణి సర్వులచే యజమానిచే స్వీకరించదగ్గవారు.

**58) పితృదేవా:** గిరిధర్‌వాణి తన అనుభూతి రసపు ఆస్వాదనకు అందరినీ వారసులుగా చేసి పితృసమానులు అయ్యారు.

**59) మాతృమూర్తి:** తన వలన కామాది నీచ ప్రవృత్తులను ఇతరులలో రేకెత్తించని గిరిధర్‌వాణి మాతృమూర్తి అందరికీ.

**60) స్నేహితుడు:** సర్వుల హితాన్నీ కోరే గిరిధర్‌వాణి అందరికీ స్నేహితుడు.

**61) ప్రియతమా:** అందరి హితాన్నీ కోరుతూ వారిపై అధికారాన్ని చూపకపోవడంతో అందరికీ ప్రియతముడు అయ్యారు గిరిధర్‌వాణి.

**62) విశ్వేశా:** సర్వులకి ప్రియతముడు కావటంతో సమస్తముకూ గిరిధర్‌వాణి ప్రభువు.

**63) నిర్భయుడు:** గిరిధర్‌వాణీని, గిరిధర్‌వాణి సమస్తమూ ప్రభువుగా



స్వీకరించటంతో, గిరిధర్‌వాణి ఇంద్రియాలకి, అంతఃకరణకు భయపడాల్సింది లేదు. కాబట్టి గిరిధర్‌వాణి నిర్భయుడు.

**64) నిరావరణా:** గిరిధర్‌వాణి అతీతంగా, నిర్భయంగా, తను తానుగా ఉండటం వలన గిరిధర్‌వాణీపై ఏ ఆవరణా లేదు.

**65) పాపనాశనా:** గిరిధర్‌వాణిపై ఆవరణ లేకపోవటంతో ఏదీ నిలువదు. నిల్వ ఉంటేనే కదా సరుకుని మంచో, చెడ్డో చెప్పేది. కాబట్టి నిల్వ లేకపోవటంతో అంటే కర్మ trace out కాకపోవటంతో దాని ఫలం పుణ్యమైనా, పాపమైనా నాశనమేగా.

**66) సౌందర్యరూప:** సృష్టికి భిన్నముగా ఉండటమే గిరిధర్‌వాణి సౌందర్యము. సృష్టిలో లేనివాడు, తలక్రిందులుగా ఉన్నవాడు (సృష్టితో పోలిస్తే) కాబట్టి సృష్టికి తమాషాగా కనబడటమే గిరిధర్‌వాణి సౌందర్యం.

**67) శాంతిదాయక:** గమ్యము, గమ్యానికి ఆవలకూడా గిరిధర్‌వాణీనే కాబట్టి, గిరిధర్‌వాణికి ప్రత్యేకమైన గమ్యము లేదు. దానితో గిరిధర్‌వాణిలో సాధన, మార్గము మొదలైన అలజడులు లేకపోవటంతో గిరిధర్‌వాణి శాంతిదాయకుడు.

**68) రక్షకుడు:** గిరిధర్‌వాణి, జీవలక్షణాలలో గానీ, ఆత్మ లక్షణాలలో గానీ, బ్రహ్మలక్షణాలు గానీ, నిజలక్షణాలు గానీ దేనిలో పడకుండా తను తను కాపాడుకుంటున్నారు కాబట్టి గిరిధర్‌వాణి రక్షకుడు.

**69) పాలకుడు:** గిరిధర్‌వాణి నిజస్థితిలో ఉండేలా తనను తను పాలించుకుంటోంది కాబట్టి గిరిధర్‌వాణి పాలకుడు.

**70) లయకారకుడు:** గిరిధర్‌వాణీ నుండి విడుదలైనది ఏదైనా సరే గిరిధర్‌వాణీలో లయమవుతుంది. గిరిధర్‌వాణీకి ఉపయోగపడేది అయితే ఆ క్షణం గిరిధర్‌వాణీకి వాడబడి మరీ లయం అవుతోంది.

**71) ఐశ్వర్య ప్రదాత:** ఏ జీవికైనా తన గురించిన నిజం తనకి తెలియబడటమే ఐశ్వర్య ప్రాప్తి. తన గురించి తను తెలుసుకున్న గిరిధర్‌వాణీ, ప్రతీ జీవికి తన గురించి తనకి తెలుపుతుంది. కాబట్టి గిరిధర్‌వాణి ఐశ్వర్య ప్రదాత.

**72) త్రికాల వ్యవస్థితా:** గిరిధర్‌వాణి భూత, భవిష్యత్, వర్తమానాలను ఏక కాలంలో చూస్తూ, మూడు కాలాలలోనూ ఉన్నారు.

**73) కాలాతీతా:** కాలానికి అతీతంగా ఉంటూ అంటే సత్య ప్రకారం ఈ క్షణంలో



ఉంటూ, కాలాన్ని తద్వారా వచ్చే కర్మఫలాన్ని అంటక కాలాతీతులు అయ్యారు గిరిధర్‌వాణి.

**74) కర్మ నివృత్తా:** ఎప్పుడూ ఈ క్షణంలో ఉంటూ, ముందు క్షణం కర్మ అంటక పోవటంతో కర్మనివృత్తి కాబడింది గిరిధర్‌వాణీకి.

**75) విజయుదా:** ఎవరైనా కర్మఫలాన్ని అనుభవించటానికి జన్మకి వస్తారు. కానీ ఈ జన్మలో సత్యం తెలుసుకుని, ఈ క్షణంలో ఉంటూ, కర్మఫలాన్ని అనుభవించని వారు విజయులేగా! అందుకే గిరిధర్‌వాణీ విజయుడు.

**76) వీరుడు:** తిరిగి ఫలాలు తెచ్చే కర్మలు చేయనివారు అంటే trace out కాకుండా వర్క్ చేసేవారు వీరులే కదా. అందుకే గిరిధర్‌వాణి వీరుడే.

**77) హాస్యభరితా:** ముందు చేసేది అంటదు, ఇప్పుడు చేసేది ముట్టదు. మళ్ళీ అన్నీ చేసేది వారే. ఇదే కదా చతురత. ఇంతకన్నా హాయినిచ్చే హాస్యం ఇంకోటి ఉందా? అందుకే గిరిధర్‌వాణి హాస్యభరితులు.

**78) చిద్విలాసా:** ఏమీ అంటక, అంటనీయక ఉన్న గిరిధర్‌వాణి చిత్తం విలాసంగా, కులాసాగా ఉంది.

**79) పరాక్రమవంతా:** గిరిధర్‌వాణి ఏమీ work చేయక, work జరిగిపోవడమే గిరిధర్‌వాణి పరాక్రమం. "Let it work" గిరిధర్‌వాణి పరాక్రమం.

**80) సమాధానమా:** ప్రతీదానికి గిరిధర్‌వాణి దగ్గర సంబంధం ఉంది. అలాగే ఎన్ని ప్రశ్నలకైనా సమాధానం గిరిధర్‌వాణీనే! ప్రశ్న ఒక్కటే ఉదయిస్తే సంశయులు కానీ ప్రశ్నతోపాటు సమాధానమూ అక్కడే ఉదయించటంతో గిరిధర్‌వాణి సమాధానము.

**81) ఆదిగురువు:** అన్నిటికీ సాక్షి గిరిధర్‌వాణీయే కాబట్టి, దేన్నైనా నిరూపించగల్గేది, నేర్పించగల్గేది గిరిధర్‌వాణీనే. కాబట్టి గిరిధర్‌వాణి ఆదిగురువు.

**82) సత్యమా:** గిరిధర్‌వాణీ ప్రత్యేకంగా rules follow అవ్వరు. కానీ చేసేది అంతా rule ప్రకారం ఉంటుంది. పై లక్షణాలు అన్నీ కలిపి గిరిధర్‌వాణి చేసేది సత్యముగా, గిరిధర్‌వాణీనే సత్యముగా మార్చాయి. పై అన్ని లక్షణాలతో ఒప్పుతూ కూడా, ఇంకా వేరుగా ఉండగల్గే గిరిధర్‌వాణీనే సత్యము.

**83) భగవంతుడు:** పై లక్షణాలన్నీ అనుభవిస్తూ, సత్యముగా నిలబడ్డ గిరిధర్‌వాణి, ఆ లక్షణాలను మరొకరిలో కూడా reflect చేయగలరు. ఆ capacity వారిని భగవంతుడిని చేసింది.



**84) పరమపూజిత:** భగవంతుడు గిరిధర్‌వాణి పూజనీయులు.

**85) కళాధరుడు:** సర్వకళలూ ధరించిన గిరిధర్‌వాణి కళాధరుడు.

**86) సనాతనా:** ఎప్పటినుంచో ఉన్న గిరిధర్‌వాణి సనాతనుడు.

**87) నిత్యనూతనా:** ఎప్పటినుంచో ఉన్నా ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ఉంటూ ఉండేవారే గిరిధర్‌వాణి.

**88) బ్రహ్మాండరూప:** అంతటా నిండిన శక్తిరూపులు గిరిధర్‌వాణి.

**89) సూక్ష్మరూప:** సూక్ష్మాతి సూక్ష్మంగా ఉన్న యుక్తిరూపులు గిరిధర్‌వాణి.

**90) సున్నిత హృదయా:** అందరికీ అందుబాటులో ఉండటానికి సున్నితులుగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**91) దుర్భేద్యా:** అందరికీ అందుబాటులో ఉన్నా దేనితో ఛేదింపబడక దుర్భేద్యుడిగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**92) బ్రాహ్మణుదా:** బ్రహ్మం ఎప్పుడూ గిరిధర్‌వాణీతో చరిస్తుంది కాబట్టి గిరిధర్‌వాణి బ్రాహ్మణుడు.

**93) పరిమళవంతా:** గిరిధర్‌వాణి పరిమళం ఆస్వాదించినంత తేలికగా, ఆస్వాదనకు వీలుగా ఉంటారు. కాబట్టి పరిమళవంతులు, గిరిధర్‌వాణి నైజం వారి ప్రమేయం లేకుండా సహజంగా వ్యాపిస్తుంది నలువైపులా.

**94) ప్రఖ్యాతా:** అలా గిరిధర్‌వాణి పరిమళం వ్యాపించడం వల్ల గిరిధర్‌వాణి ప్రసిద్ధులు. కీర్తివంతులు.

**95) సమర్థ:** ఆ కీర్తిలో ఇరుక్కోక పోవటమే గిరిధర్‌వాణి సమర్థత.

**96) అపరిగ్రహ:** ఆ కీర్తి సమర్పించటానికీ గిరిధర్‌వాణి కాక ఇంకొకరు లేరు. దానిని గిరిధర్‌వాణి కూడా అంటదు.

**97) సమ్మోహితరూప:** అలా గిరిధర్‌వాణి స్వీకరించని కీర్తి. గిరిధర్‌వాణి దగ్గర ఉండి అందరినీ గిరిధర్‌వాణీ పట్ల సమ్మోహితులను చేస్తుంది.

**98) ఆశ్చర్యకరా:** అందరినీ సమ్మోహితులను చేసే గిరిధర్‌వాణి ఎవరిపట్లా సమ్మోహనం కాకపోవటమే ఆశ్చర్యం అందరికీ. అందరిచూపూ గిరిధర్‌వాణీ వైపే! అలాగే గిరిధర్‌వాణీ చూపు గిరిధర్‌వాణీ వైపే!

**99) సర్వశ్రేష్ఠా:** ఇన్ని లక్షణాలతో ఒప్పుతున్న గిరిధర్‌వాణి తిరిగి గిరిధర్‌వాణీ వైపే చూడటంతో గిరిధర్‌వాణీ సర్వశ్రేష్ఠులు. భగవంతుడైన గిరిధర్‌వాణి వలచినది ఏదైనా శ్రేష్ఠమైనదే. భగవంతుడైన గిరిధర్‌వాణి వలచింది గిరిధర్‌వాణీనే కాబట్టి గిరిధర్‌వాణి శ్రేష్ఠమైనది.

**100) నిరభిమాని:** అలా శ్రేష్ఠమైన గిరిధర్‌వాణీకి ఏ అభిమానమూ లేదు. నీచమైన ప్రదేశం నుంచీ శ్రేష్ఠమైన ప్రదేశం దాకా ఎక్కడైనా వ్యవస్థితం కాగలరు.

**101) చైతన్యమా:** ఏ అభిమానం లేకపోవటం వలన గిరిధర్‌వాణికి సదా చైతన్యం ఉంది. అభిమానం ఉంటే దానికి అడ్డు వచ్చినప్పుడు ముడుచుకుపోవాలి. అప్పుడు చైతన్యం ఉండదు. అందుకే నిరభిమానంగా ఉన్న గిరిధర్‌వాణి సర్వకాల సర్వావస్థలలో చైతన్యంగా ఉన్నారు.

**102) చైతన్యధారీ:** ఆ చైతన్యాన్ని గిరిధర్‌వాణీనే ధరించారు. దాని control గిరిధర్‌వాణీనే తీసుకున్నారు. అంటే చైతన్యం ఉంటేనే గిరిధర్‌వాణీ కాదు, గిరిధర్‌వాణీ ఉంటేనే చైతన్యం అన్నమాట.

**103) నిరూపితా:** ఒక స్థితిలో కొనసాగుతున్నప్పుడు దాని నుండీ బయటకు వస్తే ఎలా తిరిగి నిలబడాలో చెప్పగల్గితేనే ఆ స్థితి నిరూపితమైనట్లు. అలా గిరిధర్‌వాణి తన సత్యాన్ని నిరూపించుకున్నారు.

**104) నిజధామము:** నిజానికి గిరిధర్‌వాణి ఇల్లు. అంటే గిరిధర్‌వాణిలో నిజం కొలువు ఉంది. అలాగే గిరిధర్‌వాణి నిజంలో నిలిచింది. కాబట్టి గిరిధర్‌వాణీది నిజధామము.

**105) నిజమార్గము:** గిరిధర్‌వాణి నడక గిరిధర్‌వాణీని నిజంలో నిలిపింది. కాబట్టి గిరిధర్‌వాణి నడచినదే నిజమార్గము. వేసి ఉన్న త్రోవలో నడవలేదు గిరిధర్‌వాణి. గిరిధర్‌వాణి నడుస్తుంటే త్రోవ ఏర్పడింది. అంటే అనుకరణ లేని గిరిధర్‌వాణి మార్గము నిజమార్గము.

**106) నిత్య సుఖైక ఆనందరూప:** ఆనందానికి ఆధారుడై, నిర్విషయంగా సుఖిస్తూ, సుస్థిరముగా నిత్యమూ ఉన్న గిరిధర్‌వాణి నిత్యసుఖైక ఆనందరూపులు.

**107) ఆనందనందన స్వామీ:** గిరిధర్‌వాణి సృష్టించుకున్న ఆనందంలో పులకిస్తూ నందమైన గిరిధర్‌వాణి సమస్తమూ, గిరిధర్‌వాణీకి లొంగి ఉండటంతో గిరిధర్‌వాణి ఆనందనందన స్వామి అయ్యారు.

**108) స్వస్వరూపా:** ప్రతీ నగా, ప్రతీ మెరుపూ, ప్రతీ కళా గిరిధర్‌వాణీకి అధీనమైనా



అవి గిరిధర్‌వాణీకి దాసోహమై వారిదగ్గర పడి ఉంది. "గిరిధర్‌వాణి, గిరిధర్‌వాణీగా నిలబడటమే స్వస్వరూపం.

"నేను నేనుగా" ఉండటమే నిజరూపం.

**109) జగన్నియామకా:** ఈ జగుత్తను నియమించింది గిరిధర్‌వాణీనే.

**110) జీవుడా:** అలా నియమింపబడ్డ జగత్తులో జీవిస్తున్న జీవుడూ గిరిధర్‌వాణీనే.

**111) అహంజయా:** జీవుడైనా అహానికి బందీకాక, అహాన్ని జయించారు గిరిధర్‌వాణి.

**112) అహం నిర్దేశకా:** అహానికి దిశను నిర్దేశించారు. అంటే "నేను" అనేది "నేను" లాగానే మిగలాలి కానీ "ఫలానా"గా మారకూడదు అని అహానికి దిశను నిర్దేశించారు.

**113) నిరహంకారీ:** "నేను" అన్నది "నేను" లాగానే మిగిలి ఉన్నా సరే "నేనే" అనే ప్రదర్శనను ప్రోత్సహించని గిరిధర్‌వాణి నిరహంకారి.

**114) నిర్మమకారీ:** "నేనే" అని ప్రదర్శించని "నాదీ" అని పట్టుబట్టని గిరిధర్‌వాణి నిర్మమకారీ.

**115) గర్వ సంహారా:** "నేను" ఉంది కానీ ఆ "నేను" కు నాదీ అనేది ఏదీ లేదు. దానితో గర్వమే లేదు.

**116) కాలత్రయ రహితా:** జీవుడు అన్నంత మాత్రాన గిరిధర్‌వాణీకి భూత, భవిష్యత్, వర్తమానాలు ఉంటాయని కాదు. ఆ 'కాలత్రయ' రహితులు గిరిధర్‌వాణి. నిన్న అంటే ఇప్పుడు లేనిది. రేపు అంటే ఇప్పుడు ఊహ. గిరిధర్‌వాణి లేనిదీ కాదు, ఊహా కాదు. కాబట్టి గిరిధర్‌వాణి కాలత్రయ రహితుడు.

**117) శరీరత్రయ రహితా:** స్థూల, సూక్ష్మ, కారణ శరీర త్రయాలను లేనిది గిరిధర్‌వాణి. అంటే స్థూలానికే పరిమితం కాదు, సూక్ష్మానికే పరిమితం కాదు, కారణానికే పరిమితం కాదు గిరిధర్‌వాణి. అవి లేకుండా కూడా గిరిధర్‌వాణీ ఉంది.

**118) అఖండ రూపా:** గిరిధర్‌వాణీ స్థూలం, సూక్ష్మం, కారణం అని ఖండింపబడకుండా అవిగా ఉంటూ, వాటికి అతీతంగా కూడా ఉంది. కాబట్టి గిరిధర్‌వాణీ రూపం అఖండంగా ఉంది.

**119) భవరోగ రహితా:** జీవుడు అన్నమాటే కానీ గిరిధర్‌వాణీకి సంసార సంబంధమైన సుఖదుఃఖాలు లేవు.

**120) ప్రియాప్రియ రహితా:** గిరిధర్‌వాణి సంసారంలో జీవిగా జీవించి ఉన్నా ప్రియమైనవి, అప్రియమైనవి ఈ సంసారంలో వారికి లేవు.

**121) ప్రవృత్తి నివృత్తి రహితా:** గిరిధర్‌వాణీకి ప్రియాప్రియాలు లేవు. కాబట్టి ప్రియమైన వాటి పట్ల ప్రకోపించడం, అప్రియమైన వాటిపట్ల స్పందించక పోవటం లేదు గిరిధర్‌వాణీకి.

**122) నిర్వ్యాపారుదా:** ప్రవృత్తి, నివృత్తిలు లేక పోవటంతో గిరిధర్‌వాణీ ఏ వ్యాపారమూ లేదు.

**123) ప్రశాంతుదా:** ఏ వ్యాపారము లేని గిరిధర్‌వాణీ ప్రశాంతుదు.

**124) ఉత్సాహవంతా:** చేసే వ్యాపారము లేక ప్రశాంతముగా ఉంటే పుట్టేది ఉత్సాహమే కదా. అందుకే గిరిధర్‌వాణి ఉత్సాహవంతులు.

**125) సాహసవంతా:** ఉత్సాహంతో వెల్లివిరిసే ఎవరికైనా సాహసం అదనపు ఆభరణంగా లభిస్తుంది. అందుకే గిరిధర్‌వాణి సాహసవంతులు.

**126) ఔదార్యవంతా:** సాహసికి నిర్లక్ష్యం, లెక్కలేని తనం అలవడే ప్రమాదం ఉంది. కానీ సాహసవంతులైన గిరిధర్‌వాణీకి వాటి స్థానే ఔదార్యం ఏర్పడింది. ఎంత తుచ్ఛమైన దానినైనా పరిగణనలోనికి తీసుకునే ఔదార్యవంతులు గిరిధర్‌వాణి.

**127) సమాదరణుదా:** గిరిధర్‌వాణీ ఔదార్యం ప్రతీవారినీ సమానంగా ఆదరిస్తోంది. వారి దృష్టిలో సమస్త చరాచర జీవకోటి సమానంగా ఆదరింప దగ్గవే.

**128) లావణ్యుదా:** అందరినీ సమానంగా చూస్తూ, ఏ హెచ్చు తగ్గులూ ప్రదర్శించని గిరిధర్‌వాణీ లావణ్యుడు.

**129) దేవుదా:** ఏ భేదము లేకుండా అందరినీ సమాదరించేవారు దేవుడే కదా! అందుకే లావణ్యుడైన గిరిధర్‌వాణి దేవుడు.

**130) అలింగా:** దేవుడైన గిరిధర్‌వాణీకి లింగభేదము లేదు.

**131) అభంగురా:** దేవుడైన గిరిధర్‌వాణీ మాటి మాటికీ వచ్చిపోతూ నాశనమయ్యే (అలలు) వారు కాదు.

**132) అహేయా:** దేవుడైన గిరిధర్‌వాణీ క్షణమైనా విడువదగిన వారుకాదు. మరువ దగినవారు కాదు.

**133) అనుపాదేయా:** విడవకుండా సదా గిరిధర్‌వాణీతో ఉన్నా కూడా గ్రహింప



సాధ్యము కానివారు గిరిధర్‌వాణి.

**134) అనాదేయా:** గిరిధర్‌వాణీ ప్రతి జీవికి ఐశ్వర్యము, ఫలము. కానీ ఆ ఫలము ఒకరు మరొకరికి ఇవ్వడానికి రాదు. మరొకరు పుచ్చుకోవడానికి రాదు. ఒకరి ఫలమైన గిరిధర్‌వాణీని మరొకరికి ఇవ్వడానికి రాదు.

**135) అనాశ్రయా:** గిరిధర్‌వాణీ నిరాశ్రయమైనది. దేనిని ఆశ్రయించి లేదు. ఏ పనినైనా ఏ ఆధారం లేకుండా చేయగలదు. దేనికోసమైన దేనిమీద అయినా ఆధారపడినట్లు కనబడితే అది ఆ వస్తువు భాగ్యము కాక మరొకటి కాదు.

**136) సర్వతోముఖా:** ఏ ఆశ్రయమూ లేని, ఎవరికీ సొంతం కాని గిరిధర్‌వాణి అంతటా ప్రవేశం కలది. ఎక్కడైనా, ఏ వేళనైనా ప్రవేశించగలదు గిరిధర్‌వాణి.

**137) సన్ముఖా:** ప్రతీ చోటా ప్రవేశం కలిగినా ఎప్పుడు గిరిధర్ వాణీ నిజానికే అభిముఖంగా ఉంటారు. అంటే గిరిధర్‌వాణీ గిరిధర్ వాణీకే అభిముఖంగా ఉంటారు.

**138) స్వతస్సిద్ధా:** గిరిధర్‌వాణీకి ప్రతీ నగా స్వయంగానే సిద్ధించినది. ఒకరు ధారాదత్తంగా ఇచ్చినవి కాదు, నేర్పినవి కాదు.

**139) నిత్య నిరన్తరా:** గిరిధర్‌వాణీ నిత్యమూ ఏ అంతరమూ లేకుండా ఒకేలాగా ఉంది. అంటే మూడు కాలాలలో ఏక రూపమై ఉన్నది.

**140) నిస్సీముదా:** మూడు కాలాలలో ఒకేలాగా ఉండే గిరిధర్‌వాణి ఏ హద్దులూ, పరిమితులు లేనివాడు.

**141) సమృద్ధా:** ఏ పరిమితులు లేని గిరిధర్‌వాణీ దగ్గర అన్నీ సమృద్ధిగానే ఉన్నాయి. ఆనందం, సంతోషం,వినోదం, ఆహ్లాదం, తేజస్సు, ఐశ్వర్యం ఇలా ఒకటి ఏమిటి అన్నీ సమృద్ధిగానే ఉన్నాయి.

**142) నిరభ్యంతరా:** సమృద్ధుడైన గిరిధర్‌వాణీకి బయట, లోపల, చిన్న, పెద్ద లాంటి అభ్యంతరాలు లేవు. అన్నీ గిరిధర్‌వాణీ దగ్గరే సమృద్ధిగా ఉంటే ఎదుటివారు ఎలా ఎక్కువ అవుతారు. అందరిలో ఉన్నది సర్వవ్యాపకమైన గిరిధర్‌వాణీ అయినప్పుడు ఎదుటివారు ఎలా తక్కువ అవుతారు.

**143) కల్పనాదూరా:** గిరిధర్‌వాణి కల్పనలకు అందరు. కల్పనలలో ఉందరు. నిస్సీములైన గిరిధర్‌వాణీ కల్పనలకు అందరు. జీవి ఊహకు పైనే ఉంటారు.

**144) సుదర్శనా:** కల్పనలకు దూరమైన గిరిధర్‌వాణి, తనకు ఇష్టమైతే తన నిజ



దర్శనాన్ని, సుదర్శనాన్ని కలుగజేస్తున్నారు జీవులకు.

**145) దృశ్యదర్శనా తీతా:** గిరిధర్‌వాణీ, ఒక జీవి దర్శించే దృశ్య రూపమైన దర్శనానికి అతీతంగా ఉన్నారు.

**146) విమలుదా:** అవిద్యారహితం, మాలిన్యరహితము, దృశ్యాతీతం, శబ్దాతీతమైన గిరిధర్‌వాణి స్వచ్ఛమైనవారు. విమలుడు.

**147) ప్రబోధ స్వరూపా:** తనదైన వివరాలను తనే స్వయంగా ఆశ్రితులకు ప్రబోధిస్తున్నారు గిరిధర్‌వాణి. తన రహస్యాలను, నిజాలను, అవి పొందే ఉపాయాలను తనే స్వయంగా ఆశ్రితులకు బోధిస్తున్నారు గిరిధర్‌వాణి.

**148) కృతకృత్యుదా:** తన ప్రబోధలు కేవలం బోధన వరకే కాక వాటిని జీవులతో ఆచరింప చేయడం ద్వారా కృతకృత్యులైనారు గిరిధర్‌వాణి.

**149) అపరిణామి:** మార్పు లేనివారు గిరిధర్‌వాణి.

**150) మోహినీ రూపా:** జీవి యొక్క అవగాహనలో మార్పుకు తగినట్లుగా మారుతున్నట్లు కనిపిస్తున్నారు గిరిధర్‌వాణి. నిజానికి గిరిధర్‌వాణీ మార్పు లేనిది. కానీ జీవి పరిపక్వతకు వచ్చే కొద్దీ గిరిధర్‌వాణీ రకరకాలుగా మారుతూ కన్పిస్తుంది. అపరిణామి అయిన గిరిధర్‌వాణి జీవి అవగాహనలో మోహినీ రూపులు.

**151) అనేకత్వ రహితా:** మోహినీ రూపులైనా గిరిధర్‌వాణీలో అనేకత్వం లేదు. అనేకమైన మార్పులు కనబడినా మిగిలేది గిరిధర్‌వాణి కానీ మార్పులు కాదు.

**152) అనిరూప్య స్వరూపా:** జీవి అవగాహనతో పాటు మారే గిరిధర్‌వాణీని జీవికి నిరూపించటం సాధ్యం కాదు. అందుకే అన్ని సత్యాలను నిరూపించిన నిరూపిత గిరిధర్‌వాణి జీవికి అనిరూప్య స్వరూపం.

**153) విభిన్నా:** గిరిధర్‌వాణి చూసేదానికన్నా, వినేదాని కన్నా, మాట్లాడే దానికన్నా, చేసే దాని కన్నా, భోగించేదానికన్నా వేరై ఉన్నారు. అన్నిటికీ విభిన్నంగా ఉన్నారు.

**154) ఆత్మప్రియా:** అన్నిటికీ విభిన్నంగా ఉండే గిరిధర్‌వాణి, అన్నిటికీ అతీతంగా ఉన్న ఆత్మ పట్ల ప్రియత్వాన్ని కలిగి ఉన్నారు.

**155) ఆత్మక్రియా:** అలాంటి ఆత్మను చేసిది, జన్మస్థానమైన గిరిధర్ వాణినే. ఆ ఆత్మ క్రియ కూడా నిష్క్రియులైన గిరిధర్‌వాణీనే.

**156) విద్యావంతా:** జీవిని సత్యంలో నిలుపగల విద్యతో పాటు, సకల విద్యా



పారంగతులు గిరిధర్‌వాణి.

**157) ప్రభావ రహితా:** ఎన్ని విద్యలు వచ్చినా అది వారి స్వ స్వరూపముపై ఏ ప్రభావము చూపదు.

**158) విద్యారహితా:** ఏ ప్రభావము పడని విద్యను కలిగిన గిరిధర్‌వాణీ విద్యారహితులు. Degree కి తగ్గట్లు behave చెయ్యనివారిపై ఆ degree ప్రభావం పడనట్లే. అంటే degree ఉన్నా వారు వారుగా ఉన్నట్లే.

**159) ప్రగతి రూపా:** విద్యా రహితులని ప్రగతి లేకుండా పోలేదు. ప్రగతి రూపులు గిరిధర్‌వాణి అంటే ఆశ్రయించిన జీవికి ప్రగతి (uplift) ఖచ్చితము. వారి వద్ద లభించే ప్రగతి continuous .

**160) కాలమా:** వారివద్ద లభించిన ప్రగతి సర్వకాల సర్వావస్థలయందు నిలిచి ఉంటుంది. యుగాలు, సంవత్సరాలు మొదలుగా గల కాలమంతటిలో వారి ప్రభావం ఉండటంతో గిరిధర్‌వాణీయే కాలముగా స్ఫురిస్తున్నది.

**161) పరమార్థమా:** ఏ కాలంలో మార్పు చెందని ప్రగతి కలిగి ఉండటమే పరమార్థము. నిజమైన అర్థము (సంపద). ఒక course చేసి, దానికి కాలం చెల్లిపోతే మరో course చెయ్యాల్సిందే కదా. కానీ గిరిధర్‌వాణీ దగ్గర జీవి పొందిన ప్రగతికి కాలం చెల్లిపోయే అవకాశమే లేదు కనుక ఆ ప్రగతే జీవికి పరమార్థము.

**162) నిర్లిప్తుదా:** అంతటి పరమార్థమైన ప్రగతిని ఇవ్వగల గిరిధర్‌వాణి నిర్లిప్తులు. జీవికి లభించిన ప్రగతికి, తనకి ఏ సంబంధం లేనట్లే ఉంటారు. ఎన్నో నక్షత్రాలను, సూర్య చంద్రులును కలిగిన ఆకాశం ఎలా ఏమీ ఎరగనట్లు నిర్మలంగా ఉంటుందో అలాగే ఎన్నో తారలను తయారు చేసిన గిరిధర్‌వాణి నిర్లిప్తులు.

**163) కేవలుదా:** ఏ సంబంధం, ఏ వ్యవహారం, ఏ వ్యాపారం చెయ్యని గిరిధర్‌వాణి ఉన్నారు కేవలుడిగా.

**164) సర్వదా స్థిరుదా:** వారే విజయులు. వారిని ఆశ్రయించిన వారూ విజయులే. అయినా ఆ విజయాన్ని తలకెక్కనివ్వక కేవలుడిగా ఉన్న గిరిధర్‌వాణి ఎప్పటికీ స్థిరమైన వారు.

**165) విశ్లేషకుదా:** తను స్థిరత్వాన్ని కలిగి ఉండటమే కాక తనని ఆశ్రయించిన వారి స్థిరత్వాన్ని గురించి సదా విశ్లేషించే గిరిధర్‌వాణి విశ్లేషకుదు.

**166) స్థిత ప్రజ్ఞుడు:** గిరిధర్‌వాణీ స్థిరంగా ఉంటూ, ఆశ్రయించిన వారినీ సత్యంలో స్థిరంగా ఉంచుతున్నారు. సత్యంలో స్థిరంగా ఉంటే గిరిధర్‌వాణి స్థితప్రజ్ఞులు.

**167) శాసకుడా:** సత్యంలో స్థిరంగా ఉండే గిరిధర్‌వాణి దేనినైనా శాసించగలరు.

**168) అచింత్యరూపా:** సత్యంలో స్థిరంగా ఉన్నవారు గిరిధర్‌వాణీ కదా, వారు ఏ సత్యంలో ఎలా స్థిరంగా ఉన్నారు అని ఆలోచించటానికి ప్రయత్నిస్తే చింతనకు అందేవారు కాదు గిరిధర్‌వాణి.

**169) వేదార్థమా:** వేదాలను ఋజువు చేసిన గిరిధర్‌వాణి వేదార్థమైనారు.

**170) వేదాంతమా:** వేదాలు చెప్పి, చెప్పి, చెప్పలేక ఆగిన అంతిమ విషయం గిరిధర్‌వాణి

**171) వేదాతీతా:** వేదాలను నిరూపిస్తూ కూడా వాటికి అతీతులుగా, అనగా వేదాలలో లేని నగలనూ కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**172) మహాత్మా:** వేదాతీతులైన గిరిధర్‌వాణి మహా గొప్పదైన ఆత్మ (చైతన్యం)

**173) సమస్థితి పోషకా:** ఎంత గొప్పవారైనా గిరిధర్‌వాణి సమస్థితిని పోషిస్తూనే ఉన్నారు.

**174) జీవన్ముక్తా:** తానే నియమించుకున్న జగత్తులో జీవుడైన గిరిధర్‌వాణి పైనగలన్నీ కలిగి సమస్థితిని పోషిస్తూ జీవన్ముక్తులైనారు.

**175) అఖండ వైభవానంద రూపా:** జీవన్ముక్తులైన గిరిధర్‌వాణి వైభవానికి, ఆనందానికి అడ్డులేదు. వారి వైభవం అఖండమైనది. ఎందుకంటే వైభవాన్ని ఖండించే జీవలక్షణాల నుండీ విముక్తులైనారు కదా గిరిధర్‌వాణి.

**176) నిరుపమానంద రూపా:** వారి ఆనందం, వారిని ఆశ్రయిస్తే వచ్చే ఆనందం కూడా పోలిక లేనిది. గిరిధర్‌వాణి ఎలా నిరుపమానులో (matchless) వారి ఆనందం నిరుపమానమే.

**177) నిరుపాధికానంద రూపా:** వారి ఆనందానికి ఏ ఉపాధి అక్కర్లేదు. అంటే ఏ కారణం లేకుండా ఆనందించగల గిరిధర్‌వాణి నిరుపాధికానంద రూపులు.

**178) నిరంతరానంద రూపా:** ఏ కారణం లేదు కాబట్టి అకారణంగా ఎప్పుడు ఏ అంతరాయము లేకుండా ఆనందించే గిరిధర్‌వాణి నిరంతరానంద రూపులు.

**179) పరిపూర్ణానందరూపా:** ఏ కారణం లేదు కాబట్టి అకారణంగా ఎప్పుడూ ఏ



అంతరాయమూ లేకుండా ఆనందించే గిరిధర్‌వాణి పరిపూర్ణ ఆనంద రూపులు.

**180) నిరతిశయానంద రూపా:** ఎంత పరిపూర్ణంగా ఆనందిస్తున్నా గిరిధర్‌వాణికి అతిశయం లేదు. గిరిధర్‌వాణీ ఆనందాన్ని ఎంత పరిపూర్ణంగా ఆస్వాదించినా అతిశయం రాదు.

**181) సంతుష్టుడా:** గిరిధర్‌వాణి ఆనందం సంతుష్టుల్ని చేస్తుంది ఆస్వాదించేవారిని, ఆనందించేవారిని.

**182) ప్రసన్నుడా:** సంతుష్టుడైన గిరిధర్‌వాణి ప్రసన్నులు.

**183) సగుణ:** ప్రసన్నులు కాబట్టే నిరాకారంగా, నిర్గుణంగా ఉన్నవారు సగుణంగా (సాకారంగా) జీవులకు దొరికారు గిరిధర్‌వాణి.

**184) సన్నుత:** సగుణ స్వరూపమైన గిరిధర్‌వాణి సన్నుతింప దగినవారు.

**185) వైభవా:** అందరిచే సన్నుతింప బడుతున్న గిరిధర్‌వాణి వైభవోపేతమైన వారు.

**186) ప్రధానుడా:** గిరిధర్‌వాణి నియమించిన జగత్తులో, తనే జీవుడై, తనే దేవుడై వైభవోపేతంగా ఉన్న గిరిధర్‌వాణీయే సృష్టిలో ప్రధానమైనవారు.

**187) అంతిముడా:** సృష్టిలో ఆది, అంతం గిరిధర్‌వాణీనే. ఆద్యంతాలు లేని గిరిధర్‌వాణి సృష్టికి ప్రథముడు, అంతిముడూను.

**188) శాశ్వత భగవాన్:** సృష్టిలో ప్రథముడు, అంతిముడు అయిన గిరిధర్‌వాణి శాశ్వతంగా భగవంతుడు.

**189) విశ్వసనీయుడా:** శాశ్వత భగవానుడైన గిరిధర్‌వాణీ ప్రతి జీవి విశ్వసింప దగినవాడు.

**190) విధేయుడా:** విశ్వసించిన వారి అందరికీ విధేయులై ఉన్నారు గిరిధర్‌వాణి.

**191) సహాయకారి:** విశ్వసించిన వారికి సహాయకారిగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**192) యోగక్షేమ ప్రదాతా:** విశ్వసించిన వారికి సత్యంలో నిలబడే యోగాన్ని, జీవలక్షణాల బారిన పడకుండా క్షేమాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**193) అభయ ప్రదాతా:** ఏ సాధనలలో ఇరుక్కోకుండా, ఏ స్థితిగతుల పాలు కాకుండా ఆశ్రయించిన వారికి అభయాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**194) సంశయ నివృత్తా:** ఆశ్రయించిన వారికి, వారి మార్గంలో కలిగే సంశయాలను



నివృత్తి చేస్తున్నారు గిరిధర్‌వాణి.

**195) శోకనాశనా:** సంశయమే శోకానికి కారణం. సంశయమే నివృత్తి చేసిన గిరిధర్‌వాణి శోక నాశనులు.

**196) రమ్యానంద దాతా:** శోకం పోయి తన నిజస్థితిలో రమింపు వల్ల కలిగే రమ్యానందాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి ఆశ్రితులకు.

**197) సుఖానంద దాతా:** సాధనలు విడిపోయి, అన్వేషణ ఆగిపోవటం వల్ల వస్తున్న సుఖానందాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి ఆశ్రితులకు.

**198) ఆత్మైకానంద దాతా:** మనసు, బుద్ధి, చిత్తం, అహంకారం, ఆత్మపై ముసుగులు వేయకుండా పక్కకు జరిగి, ఆత్మని ఎప్పుడూ ప్రకాశించనిస్తూ ఉంచి, ఆ ఆత్మ ప్రకాశపు ఆనందాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి ఆశ్రితులకు.

**199) తత్వానంద దాతా:** జీవి తన నిజ తత్వాన్ని తెలుసుకున్నప్పుడు అందు నిలిచినప్పుడు కలిగే ఆనందాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి ఆశ్రితులకు.

**200) వినోద ప్రదాతా:** తత్వానికి కూడా అతీతంగా ఉన్నప్పుడు కలిగే వినోదాన్ని ప్రసాదిస్తున్నారు ఆశ్రితులకు గిరిధర్‌వాణి.

**201) వినోద స్వీకారా:** అలా ప్రసాదించిన వినోదాన్ని తిరిగి వారే స్వీకరిస్తూ, జీవి వినోదంలో పడి వినాశనం కాకుండా కాపాడుతున్నారు గిరిధర్‌వాణి.

**202) సంతోషాధారా:** జీవి జీవ లక్షణాలకు కట్టుబడకుండా కాపాడుతున్నారు గిరిధర్‌వాణి. దాంతో మనసుని, బుద్ధి నశింపచేయాల్సిన అవసరం లేని జీవికి సంతోషం కలుగుతోంది. అంటే జీవి సంతోషానికి ఆధారుడు గిరిధర్‌వాణి.

**203) సంతోష ధారీ:** అలా జనించిన సంతోషాన్నీ తిరిగి ధరిస్తోంది, దానికి ఆశ్రయాన్ని కలిగిస్తున్నది గిరిధర్‌వాణినే.

**204) స్వభావ నిర్మాతా:** సంతోషం, ఆనందం, వినోదాలలో పడి నాశనం కాకుండా జీవి స్వభావాన్ని నిర్మిస్తున్నది గిరిధర్‌వాణి ఏ ప్రభావాలకు లోను కాకుండా జీవి స్వభావాన్ని నిర్మిస్తోంది గిరిధర్‌వాణి.

**205) వివేక ప్రదాత:** జీవికి మంచి, చెడు విచక్షణతను చూపే వివేకాన్ని ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**206) విద్వత్ ప్రదాత:** ఆ వివేకమే జీవికి, సత్యానికి అడ్డురాకుండా విద్వత్‌ను



ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**207) స్వతంత్ర ప్రదాత:** ప్రతి జీవిని ప్రగతి పథంలో నడిపి, ఉద్ధరించి గిరిధర్‌వాణితో తనదైన సొంత link ను ప్రతి జీవికి కల్పిస్తోంది గిరిధర్‌వాణి. (స్వ=తనదైన, తంత్రి= తీగ)

**208) స్వేచ్ఛ ప్రదాత:** వచ్చిన స్వతంత్రంలో, స్వతంత్రంగా నచ్చినట్లు వ్యవహరిస్తూ తిరిగి ఇష్టాఇష్టాలలో పడి బందీలు కాకుండా జీవికి స్వేచ్ఛను ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**209) అంతర్ దృష్టి ప్రదాత:** ఇచ్చిన స్వతంత్రంలో పడి స్వేచ్ఛను కోల్పోకూడదు అనే అంతర్ దృష్టిని ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**210) సఖ్యత ప్రదాత:** అంతర్ దృష్టి వల్ల గిరిధర్‌వాణి చేసే మేలు జీవికి అవగతమై, ఆ అర్థం జీవికి గిరిధర్‌వాణి పట్ల సఖ్యతను (చనువును) పెంపొందిస్తోంది.

**211) ఏకతత్వ ప్రదాత:** ఆ సఖ్యత వల్ల గిరిధర్‌వాణితో తత్వపరంగా ఏకమైనట్లు అనుభూతిని కలిగిస్తోంది ప్రతి జీవికి గిరిధర్‌వాణి.

**212) స్మృతి ప్రదాతా:** గిరిధర్‌వాణినుండి విడివడి పనిచేయబోతున్న ప్రతిసారీ, తన జోడీ గురించి జీవికి గుర్తు చేసే స్మృతినీ ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**213) స్వచ్ఛత ప్రదాతా:** గిరిధర్‌వాణి నుండీ ఏ క్షణం విడివడని జీవి స్వచ్ఛమైనదే కదా. పరిశుద్ధమైన గిరిధర్‌వాణీ జోడీలో ఉంటే ప్రతి జీవి స్వచ్ఛమైనదే కదా. అలా నిరంతరం సాంగత్యంలో ఉంచుతూ, స్వచ్ఛతను ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**214) ప్రణయ కారకా:** ఆ స్వచ్ఛతలో ప్రణయం కలుగుతుంది. జీవికి గిరిధర్‌వాణి పట్ల అలా ప్రతి జీవిలో గిరిధర్‌వాణి పట్ల ప్రణయాన్ని కలిగిస్తోంది గిరిధర్‌వాణీనే.

**215) యోగ్యతా ప్రదాతా:** అలా కలిగిన ప్రణయాన్ని ఫలించే యోగ్యతనూ కలిగిస్తున్నారు గిరిధర్‌వాణి.

**216) పరిణయ కారకా:** అలా ఫలించిన ప్రణయం కలిగిన జీవికి ఆ జీవి యొక్క స్వస్వరూపంతో పరిణయాన్ని చేస్తున్నారు గిరిధర్‌వాణి.

**217) పంచావయవ రహితుడా:** గిరిధర్‌వాణీ అవయవ అవస్థలకు దూరులు.

**218) క్రియా రహితా:** గిరిధర్‌వాణి అవయవ బానిస కాదు కాబట్టి అవయవ ప్రలోభాలకు లోబడి క్రియ చేయాల్సిన పనిలేదు.

**219) అహం ప్రత్యయ సిద్ధా:** అవయవ ప్రలోభ రహితులైన గిరిధర్‌వాణి "నాది"

అంటూ ఏదీ maintain చేసుకోవాల్సిన పనిలేక పోయింది. "అహం"ను సిద్ధింపచేసుకున్నారు. "నాది" అన్న భావంలో ఇరుక్కోక అహాన్ని సిద్ధించుకున్నారు.

**220) అహం ప్రత్యయ బోధితా:** "నేను నేనుగా" ఉండటం అనే సత్యాన్ని బోధించటంలో గిరిధర్‌వాణీకి సరిలేరు ఎవరూ.

**221) అహం శబ్ద లక్షార్థమా:** నేను అనే పదానికి లక్ష్యాన్ని, అర్థాన్ని సూచించారు గిరిధర్‌వాణి.

**222) నిష్ప్రపంచ పరబ్రహ్మమా:** "నాది" అన్న భావంలో ఇరుక్కొనని గిరిధర్‌వాణికి "నాది" అన్న ప్రపంచం లేదు.

**223) సర్వవ్యవహార రహితా:** ప్రపంచమే సొంతంగా కలిగి లేని గిరిధర్‌వాణికి వ్యవహారం లేదు.

**224) సర్వధర్మ వివర్జితా:** సొంతమైన ప్రపంచం, వ్యవహారం లేని గిరిధర్‌వాణి పాటించాల్సిన ధర్మం లేదు. సత్యంలో నిలబడ్డ గిరిధర్‌వాణీకి ఏ ధర్మమూ లేదు.

**225) సకల కర్మ నిర్ముక్తా:** ధర్మమే లేకపోయేసరికి, దాని తర్వాతదైన కర్మా లేదు గిరిధర్‌వాణికి. ఇదంతా సత్యంలో గిరిధర్‌వాణి నిలబడటం వల్లే సాధ్యమైంది.

**226) హ్రస్వ దీర్ఘ రహితా:** పొట్టి, పొడుగు, చిన్నా, పెద్దా లాంటి తేడాలు లేనిది గిరిధర్‌వాణి.

**227) పుణ్య పాప రహితా:** పుణ్యానికి, పాపానికి విలక్షణమైనది సత్యంలో నిలబడ్డ గిరిధర్‌వాణి.

**228) ద్వంద్వాతీతా:** సత్యంలో నిలబడ్డ గిరిధర్‌వాణికి ద్వంద్వాలు లేవు.

**229) ధన్యాత్ముడా:** ద్వంద్వాలు లేక విలక్షణమైతే ధన్యమే కదా! సుఖ దుఃఖాలు లాంటి ద్వంద్వాలు అనుభవించాల్సిన అవసరం లేకపోవటమే ధన్యత. అలా గిరిధర్‌వాణి ధన్యులు.

**230) సర్వశూన్యా:** ప్రతీ క్రియా గిరిధర్‌వాణిలో శూన్యమే. అంటే ఏ చర్య అయినా గిరిధర్‌వాణిలో నిల్ అవ్వాల్సిందే.

**231) సర్వాకారా:** అన్ని ఆకారాలూ గిరిధర్‌వాణివే.

**232) సంకల్పాతీతా:** అన్నీ గిరిధర్‌వాణియే కాబట్టి దేనికోసమూ ప్రత్యేకించి సంకల్పించాల్సిన పనిలేదు గిరిధర్‌వాణీకి.



**233) సర్వాధిష్టానా:** కల్పితమైన సర్వ ఆకారాలకు ఆధారమైనా, కల్పితానికి భిన్నంగా ఉన్న గిరిధర్‌వాణి సర్వాధిష్టానులు.

**234) సర్వామృతమయా:** కల్పితాలకు భిన్నమైన గిరిధర్‌వాణీ సర్వమూ అమృతమయమే అంటే నాశనం లేనిది. కల్పితానికే కదా నాశనం. కల్పన దూరమైనది అమృతమయమే.

**235) సర్వాత్మకా:** సర్వ రూపాలే కాక సర్వ ఆత్మలూ గిరిధర్‌వాణియే.

**236) అలౌకికా:** లౌకికమైన వారు కాదు గిరిధర్‌వాణి. లోక సంబంధీకులు కాదు గిరిధర్‌వాణి.

**237) మహా పవిత్రుడా:** లోక సంబంధీకులు కాని గిరిధర్‌వాణీ మహా పవిత్రులు.

**238) కూటస్థాత్మా:** అంతఃకరణ లాంటి ఏ ఉపాధి లేకుండా, అన్నిటికీ సాక్షిగా ఉన్న గిరిధర్‌వాణి కూటస్థులు.

**239) నిత్యుడా:** ఉపాధి ఉంటే అది ఉన్నంత వరకే, కాని నిరుపాధికులు అయిన గిరిధర్‌వాణి నిత్యులు.

**240) జ్యోతిర్మయా:** నిత్యులైన గిరిధర్‌వాణీ ఎప్పుడూ ప్రకాశిస్తూనే ఉంటారు.

**241) ఛాయా విలక్షణా:** వారి ప్రకాశకం ఎంతగా వ్యాపించిందంటే గిరిధర్‌వాణి నీడ పడటానికి కూడా ప్రదేశం మిగలనంతగా వ్యాపించింది. అంటే గిరిధర్‌వాణికి ఛాయ (నకలు) లేదు.

**242) సర్వ ప్రకాశకా:** ఛాయ పడే ప్రదేశం కూడా లేకుండా సర్వత్రా ప్రకాశించే గిరిధర్‌వాణి సర్వ ప్రకాశకులు.

**243) ప్రదీపా:** వారి ప్రకాశంలో ప్రతీదీ ప్రకాశిస్తూనే ఉంటుంది.

**244) లోకోద్ధారకా:** అలా గిరిధర్‌వాణి ప్రకాశంలో సర్వాన్ని ప్రకాశింప చేయించటమే లోకోద్ధరణ. ఆ ప్రకాశాన్ని సర్వులచే అనుభవింప చేయటమే లోకోద్ధరణ.

**245) సూత్రధారీ:** లోకోద్ధరణ కార్యక్రమానికి సూత్రధారి గిరిధర్‌వాణినే.

**246) చక్రధారీ:** లోకోద్ధరణకు అడ్డువచ్చే ప్రతి ఆటంకాన్ని తొలగించగలిగే చక్రాన్ని కలిగి ఉన్న గిరిధర్‌వాణి చక్రధారి.

**247) ఉదాసీనుడా:** గిరిధర్‌వాణి లోకోద్ధరణను అంటక ఉదాసీనంగా ఉంటూ. అంటే లోకోద్ధరణ బంధంలో పడక ఉంటోంది.



**248) తటస్థుడా:** లోకోద్ధరణ బంధంలో పడక తటస్థంగా ఉంటూ, ఆశ్రితులకు ఆనందాన్ని, uplift ని కలిగిస్తోంది గిరిధర్‌వాణి.

**249) రథమా:** లోకోద్ధరణ రథమూ గిరిధర్‌వాణినే.

**250) రథ సారథి:** ఆ రథ సారథీ గిరిధర్‌వాణినే.

**251) దీప స్తంభమా:** మార్గాన్ని చూపే దీపస్తంభమూ గిరిధర్‌వాణినే.

**252) సద్గురూ:** జీవికి సత్యాన్ని చాటి చెప్పే సద్గురువూ గిరిధర్‌వాణినే.

**253) జగద్గురూ:** ప్రతి జీవికి సద్గురువైన గిరిధర్‌వాణి జగద్గురువు.

**254) గురురాజా:** జగత్తులో గల అనేక గురువులలో రాజు గిరిధర్‌వాణి.

**255) గురుదేవా:** గురువే దైవమన్న నిజాన్ని నిరూపించిన గిరిధర్‌వాణి గురుదేవుడు.

**256) స్వామీ:** గురువు, దేవుడూ అయిన గిరిధర్‌వాణియే స్వామి అందరికీ.

**257) ఆదరణకర్తా:** లోకోద్ధరణే లక్ష్యంగా గల గిరిధర్‌వాణి ప్రతీ జీవిని ఆదరిస్తోంది.

**258) బల ప్రదాతా:** ఆదరించిన ప్రతి జీవీ బలహీనతలో పడి పాపం చేయకుండా ఉండే బలాన్ని ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**259) సహచరుడా:** బలాన్ని ప్రసాదించటమే కాక, ఆ జీవి సదా తోడుగా ఉన్నాను అనే అనుభూతినిస్తూ జీవితో సహచరిగా ఉంటోంది గిరిధర్‌వాణి.

**260) విమోచకుడా:** బలహీనతలనుంచీ, ఆకర్షణల నుంచీ జీవిని బయట పడేసిన గిరిధర్‌వాణి విమోచకులు.

**261) శీఘ్రుడా:** గిరిధర్‌వాణి జీవిని విమోచించే పని చాలా శీఘ్రంగా చేస్తున్నారు.

**262) శోధనా నాశకా:** జీవి అంతః ప్రయాణం చేస్తున్నప్పుడు, ఆ ప్రయాణం శీఘ్రంగా సాగకుండా అడ్డుపడే శోధనలను (పరీక్షలను) గిరిధర్‌వాణి నాశనం చేస్తున్నారు.

**263) శత్రు సంహారా:** జీవికి uplift లో అడ్డుపడే శత్రువులను (జీవ లక్షణాలు, అరిషడ్వర్గాలు లాంటివి) సంహరిస్తోంది తన చక్రంతో గిరిధర్‌వాణి.

**264) జయప్రదాత:** శత్రువులను సంహరించటం ద్వారా జీవికి జయాన్ని ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**265) సుఖనిద్ర ప్రదాత:** ఎన్నో జన్మల నుంచీ సత్యాన్వేషణ చేస్తున్న జీవికి జయాన్ని ప్రసాదించటంతో పాటు, సుఖంగా నిద్రించే భాగ్యాన్ని ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.



**266) శాపవిమోచకా:** ఎన్నో జన్మల నుంచీ జీవన మరణ చక్రంలో ఇరుక్కున్న జీవికి గిరిధర్‌వాణి సత్యాన్ని తెలపటంతో శాపాన్ని విమోచించినట్లయింది.

**267) మహోపకారి:** జీవికి శాపాన్ని నుండీ విముక్తి ప్రసాదించి, జీవికి మహోపకారం చేసారు గిరిధర్‌వాణి.

**268) మందిర నిర్మాతా:** ప్రతి జీవి హృదయంలో తాను నెలకొనడానికి తనే మందిరాన్ని నిర్మించుకున్నారు గిరిధర్‌వాణి.

**269) మందిరాధికారి:** అలా నిర్మించుకున్న మందిరానికి అధికారి గిరిధర్‌వాణినే. అంటే గిరిధర్‌వాణి ఏర్పర్చుకున్న మందిరానికి శిథిలావస్థ ఉండదు. జీవి యొక్క uplift కి నాశనం ఉండదు గిరిధర్‌వాణికి.

**270) మందిర నివాసి:** అలా నిర్మించుకున్న మందిరంలో నివాసీ గిరిధర్‌వాణినే.

**271) మందిరమా:** పూర్తిగా నిర్మాణమైన మందిరమూ గిరిధర్‌వాణినే.

**272) మందిర రహితా:** మందిరంలోనూ ఉంటారు గిరిధర్‌వాణి, మందిరంగానూ ఉంటారు గిరిధర్‌వాణి, మందిర రహితంగానూ ఉంటారు గిరిధర్‌వాణి. అంటే ఉపాధిలోను, నిరుపాధికంగానూ ఉంటారు గిరిధర్‌వాణి.

**273) స్థిర నివాసీ:** ఉపాధితో సంబంధంలేని, ఉపాధిపై ఆధారపడని గిరిధర్‌వాణి స్థిరంగా ఎప్పుడూ నివాసం ఉంటారు.

**274) భాగస్వామి:** మందిరంలో ఉంటూ జీవికి భాగస్వామీ గిరిధర్‌వాణినే.

**275) ఉదయుడా:** జీవి ఎక్కడ ఉంటే అక్కడ ఉదయిస్తూ, జీవికి భాగస్వామిగా ఉంటారు గిరిధర్‌వాణి.

**276) సంధ్యా నివాసి:** జీవికి, గిరిధర్‌వాణికి జత కలిసేవరకూ ఉన్న సంధ్యలో, జత కలుస్తున్నప్పుడూ ఉన్న సంధ్యలో నివసిస్తోంది గిరిధర్‌వాణి.

**277) నిద్రా రహితా:** అనుక్షణం జీవి ఉద్ధరింపులో ఉండే గిరిధర్‌వాణి కునకరు.

**278) నిందారహితా:** అనుక్షణం కునకక జీవి కాపాడుతున్న గిరిధర్‌వాణికి, జీవి ఉద్ధగింపులో ఏ నిందా రాదు.

**279) క్రోధ రహితా:** జీవికి ఏ లోటు గిరిధర్‌వాణి చేయకపోయినా జీవి ఆ చర్య అర్థం కాక, జీవి తలంపుకు ఆ చర్య తట్టక జీవి గిరిధర్‌వాణిని నిందించినా క్షమాశీలురైన గిరిధర్‌వాణికి క్రోధం రాదు.

**280) శోధనా రహితా:** నిందించిన జీవిని క్రోధంతో శోధించరు గిరిధర్‌వాణి.

**281) ద్వేషరహితా:** అర్థం కాక అజ్ఞానంలో ఉన్న జీవి పట్ల, వారి వ్యాఖ్యల పట్ల ద్వేషాన్ని ప్రదర్శించదు గిరిధర్‌వాణి.

**282) చింతారహితా:** జీవి తన రక్షణను అర్థం చేసుకోవట్లేదని చింతించనూ చింతించదు గిరిధర్‌వాణి.

**283) యదార్థవంతా:** అజ్ఞానంలో ఉన్న జీవిని తప్పక బయట వేస్తే, అది తప్పకుండా గిరిధర్‌వాణిని విశ్వసిస్తుంది. అంటే జీవికి గిరిధర్‌వాణిపై నమ్మకాన్ని కలిగించటం గిరిధర్‌వాణి పనే అన్న యదార్థాన్ని ఒప్పుకునే గిరిధర్‌వాణి యదార్థవంతులు.

**284) అభీష్ట ప్రదాత:** జీవి అభీష్టాన్ని గిరిధర్‌వాణి నెరవేరుస్తుంది.

**285) మర్మమా:** అయితే ఆ అభీష్టం సత్యప్రకారం మార్చి, సత్య ప్రకారమే తీరుస్తుంది గిరిధర్‌వాణి అంటే సత్యపరమైన అభీష్టమే.

**286) ప్రేరకా:** సత్యపరమైన అభీష్టాన్ని జీవి కలిగి ఉండేలాగా ప్రేరేపించేది గిరిధర్‌వాణినే.

**287) జీవదాతా:** సత్య ప్రకారము అభీష్టము కలిగి ఉండటమే జీవానికి పునాది. అలాగ జీవదాత గిరిధర్‌వాణి.

**288) గురు ప్రసాదమా:** అలా ప్రసాదించబడ్డ జీవమే గురు ప్రసాదం. ఆ జీవమూ అంటే గురు ప్రసాదమూ గిరిధర్‌వాణినే.

**289) బహుమానమా:** గురు ప్రసాదాన్ని అందించే గిరిధర్‌వాణి ప్రతి జీవికి బహుమానమే.

**290) పరమ గురూ:** ఈ ఉద్ధారణకు పరంగా ఆవల ఉన్న వెలుగూ గిరిధర్‌వాణినే. లోకోద్ధరణకు ఆవల స్వయం ప్రబోధ రూపంగా ఉన్న పరమగురూ గిరిధర్‌వాణినే.

**291) శిష్యోత్తమా:** గిరిధర్‌వాణిచే సత్యంలో నిలబెట్టబడిన ఉత్తముడైన శిష్యుడూ గిరిధర్‌వాణినే.

**292) సఫలుదా:** ఉత్తమమైన శిష్యులను సంపాదించటంతో ఉద్ధారణ కార్యక్రమం సఫలమైంది. దాంతో గిరిధర్‌వాణి సఫలుడు.

**293) ఇహపర ప్రదాత:** గిరిధర్‌వాణి జీవిని సత్యంలో నిలబెడుతూ ఇహ పరాలను ప్రాప్తింపచేస్తోంది.



**294) అభిషిక్తుదా:** జీవికి ఇహ, పరాలను ప్రాప్తింప చేస్తున్న గిరిధర్‌వాణి అభిషిక్తులు.

**295) కీర్తి కిరీటధారీ :** జీవిని ఉద్ధరించిన కీర్తి యొక్క కిరీటాన్ని ధరించిన వారు గిరిధర్‌వాణి.

**296) ప్రముఖుదా:** జీవికి అందరికన్నా ముఖ్యులు గిరిధర్‌వాణి. వారి కీర్తి కిరీటం వారిని ప్రాముఖ్యులను చేసింది. జీవికి uplift ఇవ్వటంలో ప్రముఖులు (Exclusive for upliftment)

**297) దాసుదా:** ప్రముఖులైనా జీవికి ఉద్ధరింపు వచ్చే దాకా దాసునిగా పని చేస్తున్నారు.

**298) శరణాగత వత్సలా:** ఆశ్రయించి శరణాగతిలో ఉన్నవారి యెడల వాత్సల్యాన్ని చూపిస్తున్నారు గిరిధర్‌వాణి. ప్రముఖులై ఉండి దాసుడిగా పని చేయటమే శరణాగతుల పట్ల వారి వాత్సల్యం.

**299) అనాథనాథా:** ఎన్నో జన్మల నుండీ ఉద్ధరించే దిక్కులేక అనాథలుగా పడి ఉన్న అనేక ఆత్మలకు నాథుడు గిరిధర్‌వాణి.

**300) సర్వాంగ కవచమా:** శరణాగతుల సర్వాంగాలకు కవచము లాగా రక్షణ కల్పిస్తున్నారు గిరిధర్‌వాణి.

**301) సర్వాలంకార భూషితుదా:** గిరిధర్‌వాణి సర్వ అలంకారాలను, ఆభరణాలను (ఆనందం, సంతోషం, వినోదం, అధికారం, సత్తా మొదలైనవి) కలిగి ఉంది. అలాగే శరణాగతులకూ ఆ శోభనుreflect చేస్తోంది.

**302) ఆహార ప్రదాత:** శరణాగతులకు ఆహారాన్ని, అంటే ఆత్మకు ఆహారాన్ని అందిస్తోంది గిరిధర్‌వాణి.

**303) జలప్రదాతా:** ఎన్నో యుగాల నుండీ దప్పికతో ఉన్న జీవులకు రసమయపు జలాన్ని ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**304) సజీవుదా:** జీవి ఆ జలాన్ని ఆస్వాదిస్తూ సజీవంగా ఉంటోంది. జీవిలో సజీవంగా ఉంటున్న జీవమే గిరిధర్‌వాణి.

**305) ఆశీర్వాదమా:** అలా జీవితో continuous connection గిరిధర్‌వాణి కలిగి ఉండటమే జీవికి ఆశీర్వాదము.

**306) సన్నిధానమా:** అలా గిరిధర్‌వాణి ఎప్పుడూ connection కలిగి ఉండటం



వల్ల, జీవి సదా గిరిధర్‌వాణి సన్నిధానంలో ఉన్నట్లే కదా. గిరిధర్‌వాణియే జీవికి సన్నిధానం.

**307) అద్భుతమా:** ఎప్పటి నుండో సత్యాన్వేషణలో ఉన్న జీవిని సదా సత్యపు సన్నిధానంలో నిలపడమే అద్భుతం కదా. ఆ అద్భుతాన్ని చేసిన గిరిధర్‌వాణి అత్యద్భుతం.

**308) దీనదయాళా:** అన్వేషణలో ఉన్న దీనులను సత్యపు సన్నిధానంలో నిలిపిన గిరిధర్‌వాణి దీనదయాళుడు.

**309) ఉత్తముదా:** జీవికి ఉత్తమ గతి కలిగించిన గిరిధర్‌వాణి ఉత్తముడు.

**310) ప్రజ్ఞానఘనా:** జీవికి ఉత్తమగతి కల్పించటంలో కావాల్సిన ప్రజ్ఞలో ఘనులు గిరిధర్‌వాణి.

**311) పట్టాభిషిక్తా:** జీవికి ఉత్తమగతి కల్పించటంలో కనబర్చిన ఘనమైన ప్రజ్ఞయే గిరిధర్‌వాణికి పట్టం కట్టింది.

**312) ఏకచ్ఛత్రాధిపతీ:** జీవిని ఉద్ధరించటంలో గిరిధర్‌వాణికి అపజయం లేదు, సాటీ లేదు, పోటీ లేదు.

**313) సాక్షాత్సిద్ధమూర్తీ:** సిద్ధించిన సత్యమంతా మూర్తీభవిస్తే ఆ మూర్తి సాక్షాత్ గిరిధర్‌వాణినే.

**314) అత్యున్నతా:** అతి ఉన్నతమైన వారు సత్యమూర్తులైన గిరిధర్‌వాణి.

**315) కీర్తి ప్రదాతా:** జీవికి ఉత్తమగతితో పాటు, ఉత్తముడనే కీర్తిని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**316) భోగ ప్రదాతా:** సదా సన్నిధానంలో ఉంటూ సత్యాన్ని భోగించే భాగ్యాన్ని జీవికి ప్రసాదించారు గిరిధర్‌వాణి.

**317) జాలరి:** అమూల్యమైన గిరిధర్‌వాణిని ఎవరూ పట్టలేరు కాని, గిరిధర్‌వాణి జీవులను పట్టటంలో సిద్ధహస్తులు.

**318) సద్భావమా:** జీవులకు సద్భావమును reflect చేస్తూ సద్భావమై ఉన్నారు గిరిధర్‌వాణి.

**319) అభావము:** జీవులకు అభావమును reflect చేస్తూ అభావమై ఉన్నారు గిరిధర్‌వాణి.

**320) భావాతీతా:** జీవుల కోసం సద్భావమై, అభావమై వ్యవహరించే గిరిధర్‌వాణి నిజానికి భావాతీతులు.



**321) ఉద్వేగ రహితా:** భావంలో ఉన్నా, భావోద్వేగానికి లోను కారు గిరిధర్‌వాణి. భావంలో ఉన్నా భావపు side effects ఉండవు గిరిధర్‌వాణికి.

**322) త్రిపుటి రహితా:** భావంలో ఉన్నా కర్త, కర్మ, క్రియ లాంటి త్రిపుటి రహితులు గిరిధర్‌వాణి.

**323) చిన్మయా:** భావంలో ఉన్నా, త్రిపుటి రహితమైన గిరిధర్‌వాణి చిన్మయులు.

**324) వర్ధమాన్:** భావంలోనూ చిత్తం ఆహ్లాదంగా, చిత్త శూన్యంగా ఉంచగల గిరిధర్‌వాణి వర్ధమానులు. ఎప్పటికీ వర్ధిల్లుతూనే ఉంటారు.

**325) రూప నామ సహితా:** ఆ పరిపూర్ణము గిరిధర్‌వాణి రూప నామాల సహితముగా వర్ధిల్లుచున్నది.

**326) రూపనామ వివర్జితా:** ఆ పరిపూర్ణము గిరిధర్‌వాణి రూప నామాల స్వీకరింపు ముందు కూడా ఉన్నందున, గిరిధర్‌వాణి తన రూపనామాలకు అతీతంగా వ్యవహరించగల్గుట చేతను గిరిధర్‌వాణి రూపనామ వివర్జితులు.

**327) మనోవాచామగోచరుదు:** గిరిధర్‌వాణి రూప నామాలతో ఉందా? ఉంటే ఎలా వ్యవహరిస్తోంది లాంటి విషయాలు మనసుతో తెలుసుకుని వాక్కుతో వ్యక్తపరచేవి కావు. జీవి మనసుకు, వాక్కుకు గోచరింపని వారు గిరిధర్‌వాణి.

**328) వేద నిరూపితా:** వేదాలలోని అనేక ముఖ్య సత్యాలను నిజం చేసి నిరూపించారు గిరిధర్‌వాణి. గిరిధర్‌వాణిని వేదాలు confirm చేయటం కాదు. గిరిధర్‌వాణినే వేదాలలోని విషయాలను నిజంగా చూపించి నిరూపించింది.

**329) శాస్త్ర నిరూపితా:** అనేక శాస్త్రాలలో ఉన్న సత్య సమ్మతమైన విషయాలను గిరిధర్‌వాణి నిరూపించింది.

**330) పురాణ నిరూపితా:** పురాణాలను నిరూపించి సఫలం చేసింది గిరిధర్‌వాణి.

**331) సర్వ ప్రమాణాతీతా:** ఇన్నింటి నిరూపించిన గిరిధర్‌వాణిని, ఆ నిరూపణల ప్రకారం ఇలా ఉంటారు అని నిర్ణయించలేం. గిరిధర్‌వాణి ఒక విషయాన్ని నిరూపించింది కాబట్టి ఆ విషయమే గిరిధర్‌వాణికి ప్రమాణం (కొలత)గా నిర్ణయించలేం.

**332) సర్వవేత్తా:** శాస్త్రం తెలిసినవారు శాస్త్రవేత్త ఎలాగో సర్వం తెలుసుకుని నిరూపించిన గిరిధర్‌వాణి సర్వవేత్త.

**333) సత్యవ్రతా:** శాస్త్రాలు, వేదాలు, పురాణాలు ఎన్నింటినో ఎరిగిన గిరిధర్‌వాణి

వాటిలోని సత్యాలనే ఆచరింపచేస్తోంది జీవులచేత.

**334) ధర్మాధ్యక్షా:** లోక రీతియైన ధర్మానికి అధ్యక్షులు వంటివారు గిరిధర్‌వాణి. అంటే సత్యవ్రతులైన గిరిధర్‌వాణి మాట ధర్మానికే అధ్యక్షత వహించేలాగా ఉంటుంది.

**335) అప్రతిహతుడా:** ధర్మాధ్యక్షులు, సత్యవ్రతులు అయిన గిరిధర్‌వాణి మాట ఖండిపవీలులేనిది.

**336) ధృఢజ్ఞానీ:** ఖండింప వీలులేని ధృడమైన జ్ఞానాన్ని గిరిధర్‌వాణి కలిగి ఉంది. (ఈ దశలోని జ్ఞానాన్ని సత్యము అనవచ్చు)

**337) పరిపూర్ణ విజ్ఞానీ:** తెలియబడ్డ జ్ఞానాన్ని పరిపూర్ణంగా విజ్ఞానమయం చేసుకున్నవారు గిరిధర్‌వాణి.

**338) సర్వాయుధ ధరా:** శాస్త్రం, పురాణం, వేదం, వాటిలోని సత్యం, దాని నిరూపణ లాంటి సర్వ ఆయుధాలను ధరించిన వారు గిరిధర్‌వాణి.

**339) వీరారాధ్య:** అన్ని ఆయుధాలను ధరించిన గిరిధర్‌వాణీ వీరులకు ఆరాధ్యుల వంటివారు.

**340) అనన్తజిత్:** అనంతమైన విజయాలను గిరిధర్‌వాణి తన పేరు మీద నమోదు చేసుకుంది.

**341) మహావాక్యోపాయ సిద్ధుదా:** అనేకమైన మహా వాక్యాలను (వేద సంబంధమైన) ఎలా సిద్ధించుకోవాలో తెలిసినవారు గిరిధర్‌వాణి.

**342) నిత్యతృప్తాయా:** అనంతమైన విజయాలను నమోదు చేసుకున్న గిరిధర్‌వాణి నిత్యమూ తృప్తిగా ఉంటారు.

**343) నిరపేక్షయా:** నిత్యతృప్తులైన గిరిధర్‌వాణికి ఏ ఆపేక్షా (కోరికా) లేదు.

**344) స్వానన్దరూపా:** తనదైన స్వ ఆనందాన్నే గిరిధర్‌వాణి ధరిస్తారు. విషయాల వల్ల, విజ్ఞానం వల్ల, విజయాల వల్ల వచ్చే ఆనందం కాక స్వ ఆనందాన్ని ధరిస్తారు గిరిధర్‌వాణి.

**345) స్వాత్మరూపా:** తనదైన స్వరూపంతో ఉంటారు గిరిధర్‌వాణి.

**346) నిర్వాణరూపా:** గిరిధర్‌వాణి నిత్య సుఖరూపులు. దేనిని ఆధారంగా చేసుకోక సుఖిస్తున్న గిరిధర్‌వాణి నిత్యమూ సుఖంగా ఉంటుంది.

**347) అవ్యక్తలింగా:** ఇంతటి గిరిధర్‌వాణి ఎక్కడా జ్ఞాని అని తెలిసుకో సాధ్యం



కానివారు. అంటే వారి జ్ఞానాన్ని అదే పనిగా ఎక్కడా exhibit చేస్తూ కనబడరు.

**348) అననుషక్త బాహ్యా:** బాహ్యమైన, ఆత్మేతర సుఖాల యందు ఆసక్తి లేనివారు. సంబంధం లేనివారు గిరిధర్‌వాణి.

**349) ఆత్మవేత్తా:** తనను తను తెలుసుకున్న గిరిధర్‌వాణి అసలైన ఆత్మవేత్త.

**350) లక్షణా రహితుదా:** ఆత్మ లక్షణాలు, బ్రహ్మ లక్షణాలే కాక స్వ లక్షణాలకి కట్టుబడని వారు గిరిధర్‌వాణి.

**351) విదేహుదా:** దేహ సంబంధులు కారు గిరిధర్‌వాణి.

**352) వీతరాగుదా:** స్వదేహానినే ప్రేమించని గిరిధర్‌వాణి ఏ దేహము పట్ల, దేహ సంబంధీకుల పట్ల రాగము లేనివారు.

**353) అభోక్తా:** దేనిని భోగించరు గిరిధర్‌వాణి. భోగం గిరిధర్‌వాణిని సేవిస్తుంది.

**354) అకర్తా:** దేనినీ అంటి పనిచేయరు గిరిధర్‌వాణి.

**355) అశరీరి:** శరీర సంబంధమైన ఏ పీడలకు సంబంధం లేనివారు గిరిధర్‌వాణి.

**356) శుభాశుభ పరిత్యాగీ:** అశరీరులైన గిరిధర్‌వాణికి శరీర ధర్మ సంబంధమైన శుభాశుభాలు లేవు.

**357) ముని:** మననశీలుడైన బ్రహ్మజ్ఞాని గిరిధర్‌వాణి.

**358) ఏకచరా:** ఏకమైన పరబ్రహ్మంలో ఒంటరిగా క్రీడిస్తారు గిరిధర్‌వాణి.

**359) అవధూతా:** ఏక చరులైన గిరిధర్‌వాణి క్రీడకు ఏ అవధి లేదు.

**360) పరమహంసా:** అవధిలేని గిరిధర్‌వాణి శ్రేష్టమైన పరాంలో హంసలా తేలియాడుతూ ఉన్నారు.

**361) సర్వసంగ పరిత్యాగి:** సర్వవ్యాపకులైనప్పటికీ గిరిధర్‌వాణి సర్వంతో సంగమించరు.

**362) నిరన్తర స్వరూప నిష్ఠుదా:** continuous గా తనదైన స్వరూపాన్ని maintain చేస్తారు నిష్ఠగా గిరిధర్‌వాణి.

**363) చిదమ్బర విహారి:** తన స్వస్వరూపమనే చిత్ అంబరంలో విహరిస్తూ ఉంటారు గిరిధర్‌వాణి.

**364) మహాశ్రీమంతుదా:** సదా స్వచిత్ అంబరంలో విహరించగల్గ గిరిధర్‌వాణి

కంటే శ్రీమంతులు ఎవరుంటారు.

**365) మోక్షశిఖరాధిష్టానుడా:** చిదమ్బర విహారి, శ్రీమంతుడైన గిరిధర్‌వాణి మోక్షాన్ని అధిష్టించిన వారు.

**366) ప్రతిష్టితాయా:** లోక కళ్యాణం కోసం పరబ్రహ్మం గిరిధర్‌వాణిలో ప్రతిష్టితమైంది.

**367) స్వయంభూ:** తన స్వరూపంలో గిరిధర్‌వాణి స్వయంగా నిరాధారంగా విహరించగలరు.

**368) అచ్యుతా:** స్వయంభూలైన గిరిధర్‌వాణి అర్చింప దగినవారు.

**369) విశ్వరచయితా:** గిరిధర్‌వాణి విశ్వాన్ని సమస్తం రచించారు.

**370) పంచభూతాధార:** పంచ భూతాలకు ఆధారుడు గిరిధర్‌వాణి.

**371) శుభాంగా:** విశ్వాన్ని సృష్టించిన గిరిధర్‌వాణి నీతి, నిజాయితీ, ప్రేమ, సత్యము మొదలైన శుభమైన అంగములు కలిగినవారు.

**372) అరిషడ్వర్గ ధ్వంసాయా:** శుభమైన అంగాలు గల గిరిధర్‌వాణి జీవి అరిషడ్వర్గ ప్రకోపాలను ధ్వంసం చేయగలదు.

**373) ఉపద్రవ నివారణాయా:** అరిషడ్వర్గాలను ధ్వంసం చేస్తూ, వాటి ద్వారా వచ్చే ఉపద్రవాలను నివారిస్తోంది గిరిధర్‌వాణి.

**374) అదృష్ట ప్రదాత:** ఉపద్రవాలను నిరోధిస్తూ, అరిషడ్వర్గాలను నిర్దేశిస్తూ జీవికి అదృష్టాన్ని ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**375) అదృష్టమా:** అదృష్టాన్ని ప్రసాదించే గిరిధర్‌వాణియే స్వయంగా జీవికి పట్టిన అదృష్టము.

**376) నిష్కారణా:** అదృష్టాన్ని జీవికి ప్రసాదించడానికి గిరిధర్‌వాణికి ఏ కారణం అక్కర్లేదు.

**377) మోహనాశనా:** జీవిలో అరిషడ్వర్గాలను నిర్దేశించటం ద్వారా మోహాన్ని నాశనం చేస్తున్నారు గిరిధర్‌వాణి.

**378) సద్గతి ప్రదాతా:** మోహాన్ని నాశనం చేయడం ద్వారా జీవికి సద్గతిని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**379) సుర సేవితా:** సద్గతిని ప్రసాదించే గిరిధర్‌వాణీని సురులు సైతం సేవిస్తారు.



**380) సుఖ కారణా:** సద్గతి అనే సుఖానికి కారణం గిరిధర్‌వాణి.

**381) సుఖరూపుడా:** సద్గతి అనే సుఖ రూపులూ గిరిధర్‌వాణినే.

**382) దుఃఖ కారణా:** దుఃఖాని కారణమైన అజ్ఞానమూ గిరిధర్‌వాణి యొక్క సర్వవ్యాపకంలోనిదే.

**383) అజ్ఞాన ధ్వంసుడా:** ఆ అజ్ఞానాన్ని ధ్వంసించేది గిరిధర్‌వాణినే.

**384) అశోకుడా:** అజ్ఞానాన్ని తొలగించగల గిరిధర్‌వాణి శోకరహితుడు.

**385) దక్షుడా:** అశోకులైన గిరిధర్‌వాణి జీవి యొక్క దుఃఖాన్ని పోగొట్టగల దక్షత కలిగినవారు.

**386) భ్రాంతి రహితా:** శోకం లేని గిరిధర్‌వాణి దగ్గర భ్రాంతి కూడా లేదు.

**387) సత్యానందా:** భ్రాంతి లేని సత్యంలో ఆనందిస్తారు గిరిధర్‌వాణి.

**388) నిత్యానందా:** సత్యం కనిపించకున్నా నిత్యమూ ఆనందిస్తారు గిరిధర్‌వాణి.

**389) గ్రహణ నిర్ముక్తా:** ఆనందించడానికి ఏదైనా విషయం కావాలి. అన్నీ గ్రహణం ఆనందానికి పట్టింది. దానిని నిర్మూలించిన వారు గిరిధర్‌వాణి.

**390) దేహ ముక్తుడా:** ఆనందించే ఉపాయాన్ని చెప్తూ దేహానికి విముక్తిని ప్రసాదించారు గిరిధర్‌వాణి.

**391) విదేహ కైవల్య ప్రదాతా:** దేహంతోను, దేహానంతరమూ ముక్తిని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**392) అవిద్యాగ్రంథి ఛేదక:** అవిద్య అనే అజ్ఞానాన్ని ఛేదిస్తారు గిరిధర్‌వాణి.

**393) హృదయగ్రంథి ఛేదక:** అవిద్య తొలగించుట ద్వారా హృదయంలో సుఖ దుఃఖాలను నాశనం చేస్తున్నారు గిరిధర్‌వాణి.

**394) శబ్దజ్ఞాన ప్రదాతా:** అవిద్య నశించటంతో, సుఖ దుఃఖాలు లేకుండా పోయిన జీవికి తనదైన నిజ శబ్దాన్ని వినే జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది గిరిధర్‌వాణి.

**395) దృశ్య జ్ఞాన ప్రదాతా:** అవిద్య నశించిన జీవికి నిజ దృశ్యాన్ని దర్శించే జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది గిరిధర్‌వాణి.

**396) లయ జ్ఞాన ప్రదాతా:** చూసిన దృశ్యంలో, శబ్దంలో ఇరుక్కోకుండా వాటిని లయం చేసుకునే జ్ఞానాన్నీ ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**397) విద్వాంసుదా:** అవిద్య లేని విద్వత్తు ప్రసాదిస్తున్న గిరిధర్‌వాణి విద్వాంసులు.

**398) సత్యసూచకా:** సదా సత్యాన్ని సూచించటమే గిరిధర్‌వాణి నేర్పే విద్య.

**399) సారమా:** విద్యలోని సారమూ గిరిధర్‌వాణినే.

**400) సారాంశము:** దృశ్యం ద్వారా, శబ్దం ద్వారా, వాటికి అతీతంగా తెలియబడుతున్న వాటి యందలి సారాంశమూ గిరిధర్‌వాణినే అంటే ఎరుక గలిగిన జీవి, ఎరిగేది గిరిధర్‌వాణిలోనే.

**401) అనుభవజ్ఞానీ:** తెలియబడుతున్నది అనుభవైక్యం చేసుకుంటున్న గిరిధర్‌వాణి అనుభవజ్ఞాని.

**402) అనుభవసిద్ధా:** తన అనుభవాన్ని మరొకరికీ అదే స్థితిలో సిద్ధింప చేయగలరు గిరిధర్‌వాణి.

**403) అనుభవేక వేద్యా:** అనుభవైక్యం చేసుకున్న నిజాన్ని, మరొకరి సిద్ధింపచేసి, ఆ నిజానికి యజమానిగా మారుతున్నారు గిరిధర్‌వాణి.

**404) సర్వాధికుడు:** నిజానికి కూడా యజమానిగా మారిన గిరిధర్‌వాణి అందరికంటే అధికుడు.

**405) భయ రహితా:** అందరికంటే పైనున్న గిరిధర్‌వాణీకి ఎవరివల్లా భయం ఉండదు.

**406) మృత్యు రహితా:** భయంలేని గిరిధర్‌వాణికి మృత్యువు లేదు.

**407) అమృత స్వరూపా:** మృత్యువు లేని గిరిధర్‌వాణి అమృత స్వరూపులు.

**408) అభయ నిరామయా:** అందరికీ యజమానియై, సర్వదా ఉంటూ జీవికి అభయాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**409) వైద్యుదా:** అందరి భయానికీ వైద్యం చేసేది భయరహితులైన గిరిధర్‌వాణినే.

**410) జఠరాగ్నీ:** ప్రతి జీవిలో జ్ఞానమనే ఆకలిలాగా దహించే అగ్నీ గిరిధర్‌వాణినే.

**411) ఔషధమా:** జ్ఞానం కోసం వెంపర్లాడే జీవికి ఔషధమూ గిరిధర్‌వాణినే.

**412) సుభాషితుదా:** అంధకారంలో ఉండి తన సత్యం కోసం అన్వేషించే జీవిలోని జ్ఞాన తృష్ణకు గిరిధర్‌వాణి అనుగ్రహ భాషణమే స్వాంతన.

**413) సరోవరమా:** జ్ఞాన తృష్ణతో దహించుకుని పోయే జీవికి, గిరిధర్‌వాణి వద్ద,



సరోవరము ఒడ్డున ఉన్నంత హాయిగా ఉంటుంది.

**414) బ్రహ్మనిష్టుదా:** జీవి దాహాన్ని తీరుస్తున్నా గిరిధర్‌వాణి ఎప్పుడూ తనదైన నిష్టనుండి విడివడదు.

**415) నియమ నిబంధన రహితా:** నిష్ట అనగానే నియమాలతో నిబంధనలతో కూడినది కాదు. గిరిధర్‌వాణి నిష్ట సహజమైనది.

**416) యోచనా రహితా:** నియమాలు, పద్ధతులూ అని ఒక frame లో ఇరుక్కోరు గిరిధర్‌వాణి. అంటే యోచించి ప్లాన్ చేసేది ఏదీ లేదు. Spontaneous గా execute చేస్తారు గిరిధర్‌వాణి.

**417) నిమిత్త మాత్రుదు:** ఏ ప్లాన్ లేకుండా నిమిత్త మాత్రంగా రంగంలోకి దిగి విజయాన్ని సాధిస్తారు గిరిధర్‌వాణి.

**418) సర్వతో ముఖా:** నిమిత్త మాత్రంగా ఉంటారు అంటే దేనినీ చూడరూ అని కాదు. అన్ని పనులు గిరిధర్‌వాణి ఎదరే జరుగుతున్నాయి. సర్వానికీ అభిముఖంగానే ఉన్నారు గిరిధర్‌వాణి.

**419) జ్ఞానయోగి:** తనకు తెలియబడిన జ్ఞానంలో తాను బంధింపబడకుండా జ్ఞానానికీ యోగ్యతను ప్రసాదించారు గిరిధర్‌వాణి.

**420) యోగజ్ఞానీ:** తన యోగాన్ని ఎలా నియంత్రించాలో, ఎలా వాడుకోవాలో జ్ఞానం కలిగినవారు గిరిధర్‌వాణి.

**421) జాగృతి కారకా:** సర్వ జీవుల జాగృతికీ కారకులు గిరిధర్‌వాణి.

**422) నిత్య జాగృతి రూపా:** అందరి జాగృతికి కారణమయిన గిరిధర్‌వాణి నిత్యమూ జాగృతిలోనే ఉంటుంది.

**423) సుపుత్రుదా:** సదా పరిపూర్ణమై విలసిల్లుతున్న గిరిధర్‌వాణి వద్దనున్న జాగృతే వారి సుపుత్రుదు. నిత్య జాగృతి రూపమైన గిరిధర్‌వాణి యొక్క సుపుత్రుదు వారి జాగృతే. గిరిధర్‌వాణి ఫలం నిత్య జాగృతి.

**424) శస్త్రమా:** గిరిధర్‌వాణి జాగృతే వారి శస్త్రము. దేనినైనా ఛేదించగల శస్త్రము గిరిధర్‌వాణినే.

**425) నిర్వచనమా:** దేనికైనా జన్మ స్థానము గిరిధర్‌వాణీ, దేనిలోకైనా చొచ్చుకుని పోయి ఛేదించ గలిగేది గిరిధర్‌వాణి కాబట్టి ప్రతీ దాని in and outs నిర్వచించగలిగేది

గిరిధర్‌వాణినే.

**426) శిరోమణి:** ప్రతీ విషయపు నిర్వచనం తెలిసిన గిరిధర్‌వాణి ప్రతి జీవికి శిరోధార్యుడు.

**427) సహజుడా:** గిరిధర్‌వాణి ఏ నియమ నిబంధనలూ లేక ప్రవర్తిస్తారు కాబట్టి వారు సహజులు. ఏ ఆధారమూ లేక సహజంగా దయ చూపే దేవుడు గిరిధర్‌వాణి.

**428) సహజ మార్గమా:** ప్రతి జీవికి శిరస్సులో మణిలాగా ఉన్న గిరిధర్‌వాణి, ఆ జీవి తోవలో వారి వెలుగును ప్రసాదిస్తారు. తోవలో ముందు వెలుగు ఉంటే ఎవరికైనా ప్రయాణం ఏ విసుగూ లేక సహజంగా జరుగుతుంది. మార్గము సహజంగా వెలుగుమయమై ఉంటుంది.

**429) అజాత శత్రువా:** సహజంగా పయనించే గిరిధర్‌వాణికి, వెలుగు తోవలో పయనించే గిరిధర్‌వాణికి ఏ అడ్డూ (శత్రువు) లేదు.

**430) పరిత్యాగీ:** అవివేకంతో ఎవరైనా గిరిధర్‌వాణిని శత్రువుగా భావించినా గిరిధర్‌వాణి వారిపట్ల శత్రుత్వాన్ని వహించక త్యాగం చేస్తుంది.

**431) స్వర్గాధికుడా:** శత్రువులు లేని ప్రదేశమే స్వర్గము. స్వర్గానికంటే అధికులు గిరిధర్‌వాణి.

**432) నరకదూరులు:** నరకానికి ఆమడ దూరం గిరిధర్‌వాణి ఆనందనందనం.

**433) ఘనరూపా:** తనదైన నిర్దిష్టమైన(ఘనమైన) రూపం కలిగినవారు గిరిధర్‌వాణి.

**434) ద్రవరూపా:** ఏ రూపాన్నైనా సంతరించుకోగలరు గిరిధర్‌వాణి. ద్రవం ఏ పాత్రలో ఉంటే ఆ పాత్ర ఆకారాన్ని సంతరించుకుంటుంది. అలాగే గిరిధర్ వాణి ఏ స్థితిలోనైనా ఆ స్థితి పరిస్థితులను అవగతం చేసుకుని ఆస్థితి రూపాన్ని సొంతం చేసుకుంటుంది.

**435) వాయురూపా:** సర్వవ్యాపకంగా వాయువులా అంతా వ్యాపించిఉన్నవారు గిరిధర్‌వాణి వాతావరణంలో వాయువు కూడా కొంతమేరకే వ్యాపించి ఉంటుంది. కానీ దానికి అతీతంగా కూడా గిరిధర్‌వాణి ఉన్నారు.

**436) ఆరోగ్య ప్రదాతా:** సర్వులకు ఆరోగ్యాన్ని ప్రసాదించేది గిరిధర్‌వాణి మానసిక స్థైర్యమే నిజమైన ఆరోగ్యము.

**437) ఆయుష్ ప్రదాతా:** జీవిని నిత్యజీవిని చేస్తూ ఆయుష్‌ను ప్రసాదించేది



గిరిధర్‌వాణినే.

**438) సంసిద్ధుడా:** జీవికి కావాల్సిన సలహా, సహాయాలను వెంటనే అందించటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు గిరిధర్‌వాణి.

**439) యజ్ఞఫలమా:** జనుల యాగాలను ఫలింపచేసేదీ, యాగాన్ని స్వీకరించి ఫలాన్ని అందించేదీ గిరిధర్‌వాణినే.

**440) యాగఫలమా:** జనుల యాగాలను ఫలింపచేసేది, యాగాన్ని స్వీకరించి ఫలాన్ని అందించేది గిరిధర్‌వాణి.

**441) యజ్ఞయాగ విలక్షణుడా:** యజ్ఞానికి, యాగానికి విలక్షణమైన ఫలాన్ని అందించేది గిరిధర్‌వాణినే.

**442) సర్వాంగ సుందరుడా:** పూర్తిగా అన్ని విభాగాలలోనూ చైతన్యానికి ఆధారుడైన గిరిధర్‌వాణి సర్వాంగ సుందరుడు.

**443) నిత్య స్థితుడా:** సర్వుల చైతన్యానికి ఆధారమైనప్పటికీ నిత్యమూ తనదైన స్థితిలో వ్యవహరిస్తూ ఉంటారు గిరిధర్‌వాణి.

**444) సంపూర్ణ రూపా:** ఏ స్థితిలోనైనా వ్యవహరించగల్గిన గిరిధర్‌వాణి సంపూర్ణులే కదా!

**445) కర్ణమా:** సర్వ జీవులకు సత్యాన్ని వినగల వినికిడికి ఆధారము గిరిధర్‌వాణి.

**446) చక్షువా:** సర్వజీవులకు సత్యాన్ని చూడగల చూపుకు ఆధారమూ గిరిధర్‌వాణి.

**447) చరణమా:**సర్వజీవులకు సత్యం వైపు నడవగల నడకకూ ఆధారము గిరిధర్‌వాణి.

**448) అవయవమా:** ప్రతి జీవికి సత్యాన్ని రిసీవ్ చేసుకునే ప్రతి అవయవానికీ ఆధారము గిరిధర్‌వాణి.

**449) జీవధర్మ రహితా:** జీవియొక్క అవయవాలకి ఆధారమైన జీవ ధర్మాలను కలిగి ఉండని వారు గిరిధర్‌వాణి.

**450) జ్ఞానోత్తమా:** జీవిగా ఉన్న జీవి ధర్మాలలో ఇరుక్కొని ఉండకూడదని ఉత్తమమైన జ్ఞానాన్ని కలిగి, దానినే ప్రబోధించే గిరిధర్‌వాణి జ్ఞానోత్తములు.

**451) నిత్యసమరూపా:** జ్ఞానోత్తములైన గిరిధర్‌వాణి జ్ఞానంలోనే సర్వదా మునిగి ఉండక నిత్యమూ సమమైన రూపాన్ని కలిగి ఉన్నారు. అన్నిటా సమానంగా ఉన్నారు.

**452) అద్వయానంద గురుమూర్తీ:** రెండోది కలియని కేవల ఆనందానికి ఆధారమైన గిరిధర్‌వాణి ఆనందంగా ఉంటారు సదా.

**453) త్రిపురాన్తక:** జీవి యొక్క స్థూల, సూక్ష్మ, కారణమనే త్రిపురాలను నిర్దేశించి, అవసరమైనప్పుడు వాటిని అంతం చేస్తారు గిరిధర్‌వాణి.

**454) వేదాంత శిఖరమా:** వేదమే అన్నిటికంటే పైన శిఖరము. ఆ శిఖరానికే శిఖరం వంటి వారు గిరిధర్‌వాణి.

**455) శుద్ధభోగస్వరూపా:** పరిశుద్ధులు, సర్వానికంటే అధికులు అయిన గిరిధర్‌వాణి శుద్ధబోగ స్వరూపులు.

**456) అజడమా:** ఆ పరిశుద్ధతే అడ్డు వచ్చి జడంగా ఉండలేదు గిరిధర్‌వాణి. ఆ పరిశుద్ధతనూ నిర్దేశిస్తూ ఎలాంటి పరిస్థితిలోనైనా చైతన్యాన్ని కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**457) జాతివర్ణ రహితా:** పరిశుద్ధులైన గిరిధర్‌వాణికి జాతి, వర్ణము లేదు.

**458) నామ గోత్ర రహితా:** జీవి సంబంధమైన పేరు, గోత్రములేని వారు గిరిధర్‌వాణి.

**459) కరచరణాద్యవయవ రహితా:** ఏ నామ, గోత్ర, జాతి, వర్ణ, జీవికైనా ప్రతి అవయవ చైతన్యానికి ఆధారము గిరిధర్‌వాణినే.

**460) శుభదాయకా:** అన్ని ఆధారము గిరిధర్‌వాణినే అని ఎరిగి స్వయంగా ప్రవర్తించని ప్రతి జీవికీ సర్వదా శుభాలనే ప్రసాదిస్తుంది గిరిధర్‌వాణి.

**461) వేద రహస్యమా:** వేదాలలో గల రహస్యమూ గిరిధర్‌వాణి సాధించిన విజయాలు ఒకటే.

**462) శబ్దాతీతా:** శబ్దం ద్వారా ప్రకటమవుతూ కూడా శబ్దానికి అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**463) మానవాతీతా:** మానవునిగా ప్రకటనమవుతూ కూడా మానవ ధర్మానికి అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**464) వాగాతీతా:** వాక్కు ద్వారా ప్రకటనమవుతూ కూడా వాక్కుకి అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**465) మనోతీతా:** మనసుకి అందుతూ మనసు కలిగి ఉండీ, మనసుకి అతీతంగా కూడా ఉన్నారు.



**466) అపార సుఖరూపా:** అన్నిటిలో ఉంటూ, దేనినీ కోల్పోక, దేనినీ అంటక అపార సుఖాన్ని పొందుతున్నారు గిరిధర్‌వాణి.

**467) శుద్ధ పరిపూర్ణానుభూతి ప్రదాతా:** అన్నిటా ఉంటూ దేనినీ అంటక ఆస్వాదించే గిరిధర్‌వాణి, అదే విధమైన శుద్ధమైన అనుభూతిని ఆశ్రితులకు ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**468) నిరీక్షితా:** ఆ అనుభూతిని ఆస్వాదించే జీవులకోసం ఎల్లప్పుడూ నిరీక్షిస్తూ ఉంటారు.

**469) నిష్పందనా:** ఏ రకమైన ఆస్వాదనమునకూ స్పందించరు గిరిధర్‌వాణి.

**470) మనోనిగ్రహ శాలీ:** వేగవంతమైన మనసునూ నిగ్రహించగలరు. అత్యంత వేగవంతమైన గిరిధర్‌వాణి.

**471) అత్యన్త వైరాగ్యప్రదాతా:** ఏ స్థితిగతులు, మహిమల పట్ల మక్కువ లేకుండా వాటి పట్ల అత్యంత వైభోగాన్ని కలిగిఉన్నారు గిరిధర్‌వాణి.

**472) విచక్షణ:** ఏ మహిమలోనూ, భక్తిలోనూ, తపస్సు మొదలైన ఏ మార్గంలోనూ ఇరుక్కోనటువంటి విచక్షణ కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**473) నిర్బంధన రహితా:** గిరిధర్‌వాణి ఈ మార్గాన్నే ఎన్నుకోండి, ఏ మార్గాన్ని ఎన్నుకోకండి అనే బంధన చేయరు ఆశ్రితులను.

**474) నిష్కపటమా:** ఏ కపటమూ లేక ఏ మార్గం వారినైనా గమ్యానికి చేరుస్తారు గిరిధర్‌వాణి.

**475) నవకుసుమితా:** కపటం లేని గిరిధర్‌వాణీ అప్పుడే విరిసిన పువ్వుకు మించిన స్వచ్ఛత కలిగి ఉన్నారు.

**476) సర్వరోగ నివారణా:** నవకుసుమితులైన గిరిధర్‌వాణీ దర్శనమే సర్వ రోగాలనూ నివారిస్తుంది.

**477) సర్వశాస్త్ర సమ్మతా:** సర్వ శాస్త్రాలలో ఉన్న సత్యము గిరిధర్‌వాణి విజయాలను సమ్మతిస్తుంది.

**478) సర్వలోక సమ్మతా:** సర్వలోకాలు, సత్యపరమైన గిరిధర్‌వాణీని

సమ్మతిస్తున్నాయి.

**479) శాశ్వత హాయి ప్రదాతా:** అందరికీ శాంతిని తద్వారా శాశ్వత హాయినీ ప్రసాదిస్తోంది గిరిధర్‌వాణి.

**480) విశ్వమా:** సమస్త విశ్వమూ గిరిధర్‌వాణి వ్యాపకమే.

**481) విశ్వాతీతా:** విశ్వానికి అతీతమైన విశ్వాసమై ఉన్నారు గిరిధర్‌వాణి.

**482) సాధనా సఫలుడా:** విశ్వజనుల సఫలం చేసేది గిరిధర్‌వాణీనే.

**483) సాధనా దూరుడా:** అందరి సాధనలను సఫలం చేసే గిరిధర్‌వాణి స్వయంగా ఏ సాధనా చేయదు.

**484) వ్యక్తమా:** గిరిధర్‌వాణి చాలా స్పష్టంగా వ్యక్తమవుతున్నారు అంటే పూర్తిగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంది వారి exhibition (ప్రకట్).

**485) సౌందర్యమా:** సౌందర్యమంటే వ్యక్తమైన గిరిధర్‌వాణీనే.

**486) సౌందర్య పోషకా:** సౌందర్యాన్ని పోషించేదీ గిరిధర్‌వాణి. అంటే వారి ప్రకట్ రోజు రోజుకీ సౌందర్యాన్ని ఇనుమడింప చేస్తోంది.

**487) సర్వమత సమ్మతా:** సర్వమతాలు గిరిధర్‌వాణి సౌందర్యంతో ఏకీభవిస్తాయి.

**488) సర్వమత నిరూపితా:** సర్వ మతాలలోని సారాన్ని గిరిధర్‌వాణి నిరూపించింది.

**489) సర్వమత సహితా:** సర్వ మతాలను సహిస్తుంది. వాటిలోని సత్యాలనూ కలిగి ఉంది గిరిధర్‌వాణి.

**490) సర్వమతాతీతా:** సర్వ మతాలనీ నిరూపించినా, అన్ని మతాలకూ అతీతంగా మరింత మెరుగ్గా ఉంది గిరిధర్‌వాణి.

**491) ఉత్తమ శ్రోతా:** సత్యానికి ఉత్తమమైన శ్రోత గిరిధర్‌వాణినే. సత్యాన్ని వినే వారిలో మొదటి శ్రోత గిరిధర్‌వాణినే.

**492) ఉత్తమ వక్తా:** సత్యాన్ని మాట్లాడే వారిలో నిరూపించే వారిలో ఉత్తములు గిరిధర్‌వాణినే.



**493) జన్మస్థానమా:** ప్రతిజీవి గిరిధర్‌వాణి నుండి విడివడినదే. అలాగే గిరిధర్‌వాణిని ఆశ్రయించిన క్షణంలోనే ఆ జీవి మరో జన్మనెత్తినట్లు పూర్తిగా తన పూర్వాశ్రమాన్ని మర్చిపోతాడు. అంటే గిరిధర్‌వాణిని ఆశ్రయించిన తత్ క్షణములోనే జీవి "ద్విజుడు" అగుచున్నాడు. కాబట్టి ఈ జన్మలోనే మరో జన్మనెత్తిస్తున్న గిరిధర్‌వాణీ ప్రతీ వారికి జన్మస్థానము.

**494) ఏకైక శిల్పి:** అలా మరో జన్మనెత్తి ద్విజుడైన జీవి అంతఃకరణను, గుణగణాలను నిర్మిస్తోంది గిరిధర్‌వాణీనే. జీవిని తనదైన సత్యాన్ని adopt చేసుకోవటానికి వీలుగా మలుస్తున్న గిరిధర్‌వాణీ ఏకైక శిల్పి.

**495) బాల పోషకా:** ద్విజుడైన జీవి పసిపిల్లల మనసుతో, ఆ తత్వంతో గిరిధర్‌వాణిని ఆశ్రయిస్తే వారిని పోషిస్తోంది. అనగా ఆ జీవి యొక్క తత్వాన్ని పరిపక్వతనొందే విధంగా పోషిస్తోంది గిరిధర్‌వాణి.

**496) యౌవనప్రియా:** అలా తనని ఆశ్రయించిన బాలకుల లాంటి వారిని యౌవనవంతులుగా అనగా పరిణతి నొందిన వారిగా మలుస్తోంది అలాంటి యౌవనస్థులను అనగా పరిణతి నొందిన వారి పట్ల గిరిధర్‌వాణి ప్రీతిని కలిగి ఉంటోంది.

**497) ఇంద్రజిత్:** గిరిధర్‌వాణి ఇంద్రియాలను జయించి, వాటికి యజమానిగా ఉన్నారు. అలాగే గిరిధర్‌వాణిని ఆశ్రయించిన వారికి కూడా అదే గుణాన్ని reflect చేస్తున్నారు గిరిధర్‌వాణి. (ఇక్కడ ఇంద్రియాలు అనగా కర్మేంద్రియాలే కాక, జీవి చేత అనవసరపు పని చేయించేవి ఏవైనా ఇంద్రియాల కిందే లెక్క వేసుకోవాలి. ఉదాహరణకు అన్వేషణ, సాధన, యాగము లాంటివి కూడా గిరిధర్‌వాణీ దొరికాక కూడా జీవి maintain చేసుకుంటే అవి జీవిచే అనవసరపు పని చేయిస్తాయి. కాబట్టి ఈ దశలో అవికూడా ఇంద్రియాలే అవుతాయి)

**498) ఇంద్రియ నిర్దేశక:** జీవిచే కర్మ చేయిస్తున్న ప్రతి ఇంద్రియాన్ని జయించి, వాటికి యజమానిగా మారిన గిరిధర్‌వాణి, ఆ ఇంద్రియాలకు దిశా నిర్దేశం చేస్తుంది.

**499) నిర్గుణా:** ఇలా ఇంద్రియాలకు కూడా దిశా నిర్దేశాన్ని చేస్తున్న గిరిధర్‌వాణి గుణ రహితుడు. అంటే గిరిధర్‌వాణి ఇలాంటివారు అని విశ్లేషించడానికి వీలు లేకుండా

ఏ గుణాన్ని గిరిధర్‌వాణి ధరించటం లేదు.

**500) స్వగుణ:** ఏ గుణాన్ని ధరించని గిరిధర్‌వాణి లోక కళ్యాణార్థం ప్రపంచంలో ఉన్నారు, కాబట్టి వారు తనదైన శైలిలో వ్యవహరిస్తూ ఉంటారు. ఆ శైలి సత్యానికి సరిగ్గా సరిపోయేదిలా ఉంటుంది.

**501) నరోత్తమా:** ఇలా గిరిధర్‌వాణి స్వగుణంతో వ్యవహరిస్తున్న ఉత్తముడైన నరుడు. అలాగే వారిని ఆశ్రయించిన వారూ నరోత్తములే కదా!

**502) మహర్షి:** నరోత్తములైన గిరిధర్‌వాణి ఎప్పుడు తనదైన నిజాన్ని తెలుసుకోవటానికే తపించి, అకుంఠిత దీక్షతో తన సత్యాన్ని తను అవగతం చేసుకొన్నారు. అలాగే ప్రతి జీవి తన సత్యాన్ని తను తెలుసుకోవాలి అని తపిస్తున్న గిరిధర్‌వాణి మహర్షి, ప్రతి జీవిని ఆ జీవి యొక్క సత్యంలో నిలపడమే తపస్సుగా భావించిన గిరిధర్‌వాణి మహర్షి.

**503) మహాయోగి:** తన సత్యాన్ని తను తెలుసుకుని తన జీవికి యోగ్యతను ఇచ్చారు గిరిధర్‌వాణి. అలా ప్రతి జీవి ఆ జీవి యొక్క సత్యంలో నిలపాలని అభిలషిస్తూ, ప్రతి జీవికి యోగాన్ని కలిగించిన గిరిధర్‌వాణి మహాయోగి.

**504) మనోహరా:** ప్రతిజీవిని, ఆ జీవి యొక్క సత్యంలో నిల్పాలని గిరిధర్‌వాణీనే అనుకొన్నారు. దానితో గిరిధర్‌వాణీని ఆశ్రయించిన వారికి ఏ శ్రమ ఉండదు. యజమానే ఇవ్వాలి అని నిర్ణయించుకున్నప్పుడు దాసుడు ఏమీ చేయనవసరం లేదు కదా. దానితో ప్రతిజీవికి ఇలా ఉండాలి, ఇలా చేయాలి, ఇది వదలాలి, ఇది పట్టుకోవాలి, ఇది పొందాలి, ఇది సాధించాలి అని మనో భ్రమ, మనస్సులో కదలికలు, అలజడులు ఉండవు. మనసునుండీ దాని కదలికలను హరించిన గిరిధర్‌వాణి మనోహరుడు.

**505) ఆటంక నిరోధా:** ప్రతి జీవి ఆ జీవి యొక్క సత్యంలో నిలబడకుండా అడ్డుపడుతున్న మనసు స్పందనలను, కదలికలను నిరోధించారు గిరిధర్‌వాణి. అలాగే ప్రతి ఇతర ఆటంకాలను క్షణక్షణానికీ నిరోధిస్తూనే ఉన్నారు. ఇంద్రియాలు, అంతఃకరణ ఇలా ప్రతి దాని ద్వారా ఉత్పన్నమయ్యే ఆటంకాలను నిరోధిస్తున్న గిరిధర్‌వాణి ఆటంక నిరోధులు.

**506) మార్గదర్శి:** ప్రతి జీవికి మనసు కదలికలను ఆపివేస్తే మరి ఆ జీవికి ముందుకు పోయే సూచన అందాలి కదా! అందుకే ఆ సూచనను అందిస్తూ మార్గాన్ని



దర్శింపచేసేదీ గిరిధర్‌వాణీనే.

**507) జ్ఞానేశ్వరా:** అలా తన మార్గదర్శకత్వంలో నడుస్తున్న జీవికి ప్రతి విషయపు జ్ఞానాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి. అంతే కాక ఆ తెలియబడ్డ జ్ఞానమూ జీవికి ఆటంకం కాకుండా చూసుకుంటున్నారు గిరిధర్‌వాణి. అంటే ఆ జ్ఞానానికి ఈశులు గిరిధర్‌వాణీనే కదా.

**508) విజ్ఞానదాత:** తెలియబడ్డ జ్ఞానం అనుభవైక్యం చేస్తున్న గిరిధర్‌వాణీ ప్రతి జీవికి విజ్ఞానదాత.

**509) శక్తివంతా:** తనను ఆశ్రయించిన జీవికి లభిస్తున్న ఏ లాభము కూడా ఆ జీవిని dominate చేయకుండా కాపాడే గిరిధర్‌వాణి శక్తివంతులు.

**510) సైన్యాధికారి:** జీవికి ఉన్న ఇంద్రియాలు, అంతఃకరణ, కళలు, ఎరుక, స్పృహ, ఆత్మ, అంతరాత్మ మొదలైన సైన్యానికి అధికారి గిరిధర్‌వాణి. అందుకే ఆ సైన్యపు లక్షణాలలో, గుణాలలో, ఫలాలలో ఇరుక్కోకుండా జీవిని సత్యంలో నిలుపుతున్నారు గిరిధర్‌వాణి.

**511) లోకరక్షకా:** సమర్థుడైన సైన్యాధికారి అయిన గిరిధర్‌వాణి జీవి యొక్క సైన్యాన్ని నాశనం చేయకుండా, ఆ సైన్యం జీవిని నాశనం చేయకుండా కాపాడుతున్నారు జీవిని, జీవి లోకాన్ని రక్షిస్తున్నారు గిరిధర్‌వాణీ. అలా ప్రతి జీవిని రక్షిస్తున్న గిరిధర్‌వాణి లోక రక్షకులు.

**512) రాజాధిరాజా:** ప్రతి జీవిని ఆ జీవి యొక్క సైన్యానికి రాజును చేస్తున్నారు గిరిధర్‌వాణీ. అలా రాజైన ప్రతి జీవి గిరిధర్‌వాణీని ఆశ్రయించి ఉంది. కాబట్టి గిరిధర్‌వాణీ రాజాధిరాజు.

**513) యుక్తివంతా:** గిరిధర్‌వాణి ప్రతి జీవిని రక్షిస్తున్న విధానంలో ప్రదర్శిస్తున్న యుక్తి అమోఘమైనది. జీవిని సైన్యానికి బలి కానీయటం లేదు, సైన్యాన్ని జీవికి బలి కానీయటం లేదు. రెండూ ఉన్నాయి. రెండూ పనిచేస్తున్నాయి. కానీ పనికి ప్రణాళిక వేస్తోంది గిరిధర్‌వాణి, అంటే పని చేస్తోంది, చేయిస్తోంది గిరిధర్‌వాణీనే. ఆ result జీవిని ఊర్ధ్వమార్గంలోకి నెడుతోంది. అందుకే గిరిధర్‌వాణి యుక్తి వంతులు.

**514) సహనశీలా:** దేనిని ఎలాగ సాధించాలో తెలిసిన యుక్తివంతులైన గిరిధర్‌వాణి

సహనశీలురు. సాధించుకునే యుక్తి ఉన్నప్పుడు విసుగు, అసహనం రాదుగా. అందుకే గిరిధర్‌వాణి సహనశీలురు.

**515) బలాఢ్యుదా:** సహనశీలురైన గిరిధర్‌వాణికి ఏ బలహీనతా లేదు. అంటే సహనంగా ప్రవర్తించగలిగే వారిని ఏదీ తొందర చేయలేదు. అంటే బలహీనత లేదు. కాబట్టి వారు బలాఢ్యులు. గిరిధర్‌వాణి సహనమే గిరిధర్‌వాణి బలము.

**516) నీతివంతా:** బలహీనతలు లేని, సహనశీలురైన గిరిధర్‌వాణి చేసింది ఏదైనా నీతివంతంగానే ఉంటుంది కదా. బలహీనత ఉంటేనే అది నీతి విరుద్ధంగా పనిచేయిస్తుంది. బలాఢ్యులైన గిరిధర్‌వాణి నీతివంతులు.

**517) న్యాయాధీశా:** నీతి వంతుల ప్రతి చర్య న్యాయానికి తగ్గట్లుగా ఉంటుంది. అంటే న్యాయమే నీతి వంతులకు అధీనమై ఉంటుంది. నీతి వంతుల క్రియే న్యాయము. న్యాయమంటేనే నీతివంతుల క్రియ. కాబట్టి గిరిధర్‌వాణి న్యాయానికి ఈశులు, న్యాయాధీశులు.

**518) స్ఫూర్తి ప్రదాత:** గిరిధర్‌వాణి నీతివంతులు కాబట్టి న్యాయము అధీనమై ఉన్నది. కానీ ప్రతి జీవికి అది సాధ్యం కాదు, కాబట్టి న్యాయసమ్మతంగా ఎలా వ్యవహరించాలో తెలీదు. అలాంటి జీవులకు న్యాయ సమ్మతంగా వ్యవహరించే స్ఫూర్తిని ప్రసాదించేది కూడా గిరిధర్‌వాణినే.

**519) విముక్తి దాతా:** గిరిధర్‌వాణి ఇచ్చిన స్ఫూర్తిలో నడిచే ప్రతి జీవి కూడా న్యాయ సమ్మతంగా ఉంటూ, అన్యాయం నుంచి, విచారణ నుంచి విముక్తిని పొందుతోంది. కాబట్టి గిరిధర్‌వాణి విముక్తిదాత.

**520) విభిన్న మార్గా:** ప్రతి జీవికి విముక్తిని ప్రసాదిస్తున్న గిరిధర్‌వాణి, దానికి అవలంబించే మార్గము భిన్నమైనదిగా ఉంది. అదే జీవికి స్ఫూర్తి నిచ్చి నడిపిస్తోంది. జీవిని ఏ మార్గంలోనూ, ఏ సాధనలోనూ ఇరికించక పోవటమే గిరిధర్‌వాణి విభిన్న మార్గము.

**521) సర్వదేవతాధారా:** ఈ విభిన్న మార్గమే, ఈ స్ఫూర్తే సర్వదేవతలకు ఆధారం. ఆ స్ఫూర్తే ఒక్కో జీవిలో ఒక్కో దేవతా లక్షణాన్ని ప్రతిఫలింప చేస్తోంది. అలా గిరిధర్‌వాణి సర్వదేవతలకు ఆధారులు.

**522) సర్వదేవతాధర:** దైవిక లక్షణాలను ప్రతిఫలిస్తున్న జీవులను ధరించింది



గిరిధర్‌వాణినే. కాబట్టి గిరిధర్‌వాణి సర్వదేవతాధరులు.

**523) ఆదిదేవా:** ఇలా సర్వదేవతలను ధరించి, సర్వదేవతలకు మొదలు అయిన గిరిధర్‌వాణి ఆదిదేవులు.

**524) గ్రహగమన నిర్దేశకా:** ఆది దేవులైన గిరిధర్‌వాణి ప్రతీ దేవతను, ప్రతీ గ్రహ దేవత గమనానికి స్ఫూర్తి ప్రదాత. కాబట్టి గిరిధర్‌వాణి గ్రహ గమన నిర్దేశకులు.

**525) సర్వదోష హరా:** గ్రహ దేవతలు గిరిధర్‌వాణి స్ఫూర్తితో నడుస్తున్నాయి. కాబట్టి గిరిధర్‌వాణిని యజమానిగా స్వీకరించిన ప్రతి జీవికి ఏ గ్రహ దోషమూ అంటటం లేదు.

**526) భూపతీ:** గిరిధర్‌వాణిని ఆశ్రయించిన వారికి ఏ దోషమూ అంటదు కాబట్టి ప్రతి జీవి గిరిధర్‌వాణిని యజమానిగా స్వీకరించింది. అలా గిరిధర్‌వాణి భూపతి. భూమే గిరిధర్‌వాణిని యజమానిగా స్వీకరించింది.

**527) సర్వపోషకా:** భూపతి అయిన గిరిధర్‌వాణినే సర్వులను పోషిస్తోంది. ఆశ్రయించిన ప్రతి జీవికి తెలియబడుతున్న సత్యం అదే.

**528) కల్పవృక్షమా:** వారి పోషణలో ఉన్న ప్రతి జీవికీ ఊహకు అందని ఫలితాలు లభిస్తున్నాయి. ఊహించను కూడా ఊహించని ఫలాలను అందిస్తున్న గిరిధర్‌వాణి కల్పవృక్షము.

**529) త్రిభువనాధారా:** ప్రతి జీవికి తన అన్వేషణ ఒక లోకాన్ని, ఒక హృదయం ఒక లోకాన్ని, సత్యం ఒక లోకాన్ని చూపిస్తున్నది. ఈ మూడు భువనాలకు ఆధారులు అవుతున్నారు గిరిధర్‌వాణి తనను ఆశ్రయించిన వారికి.

**530) త్రిమూర్తి రూపా:** తనను ఆశ్రయించిన జీవికి అన్వేషణ లేదు. ఆ జీవి హృదయంలో నెలకొంది గిరిధర్‌వాణీనే. సత్యమూ గిరిధర్‌వాణీనే. ఇలా అన్వేషణ, హృదయం, సత్యమూ మూడూ గిరిధర్‌వాణి మూర్తులే ఆశ్రయించిన జీవికి.

**531) శాంతి కాముకా:** అన్వేషణ తొలగిన జీవికి శాంతి లభిస్తోంది. ఇలా జీవి యొక్క శాంతిని అభిలషించే గిరిధర్‌వాణి శాంతి కాముకులు.

**532) పురుష ప్రియ:** శాంతిగా ఉంటూ, తన సైన్యానికి అధికారిగా ఉండే ఏ జీవి అయినా ఆడ, మగ భేదము లేకుండా పురుషులే. అలాంటి పురుషుల పట్ల ప్రియత్వం కలిగి ఉన్నది గిరిధర్‌వాణి.

**533) సర్వాంతర్యామీ:** పురుషుల (పైన చెప్పిన పురుషులు) పట్ల ప్రీతిని కలిగి ఉన్నా, అన్నిటి అందూ అంతరంగా ఉన్నది గిరిధర్‌వాణినే. అందుకే గిరిధర్‌వాణి సర్వాంతర్యామి.

**534) గగనసాదృశ్యుడా:** అన్నిటికీ అంతరంగా ఉన్న గిరిధర్‌వాణి ఆకాశం కనిపించినంత స్పష్టంగా కనిపిస్తారు.

**535) అగోచరుడు:** ఆకాశం స్పష్టంగా కనిపించినా పూర్తిగా కనిపించదు కదా. జీవి దృష్టి పరిధిలోనే కనిపిస్తుంది. అలాగే గిరిధర్‌వాణి కూడా.

**536) మహోన్నతుడా:** అగోచరుడైన గిరిధర్‌వాణి, జీవికి తనను దర్శించే దృష్టిని ప్రసాదించి మరీ దర్శనం ఇవ్వటం వారి మహోన్నత తత్వానికి ఉదాహరణ.

**537) సులభుడా:** మహోన్నతుడైన గిరిధర్‌వాణి ఆశ్రయించి, అలిమి అయినవారికి సులభులు.

**538) నిగూఢమా:** గిరిధర్‌వాణి పని జీవి ఆలోచనని అందనంత నిగూఢముగా ఉంటుంది. అలా ప్రతి పనీ తనే చేస్తూ బయటికి జీవి చేస్తున్నట్లుగా చూపిస్తూ నిగూఢంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**539) తేటతెల్లమా:** నిగూఢంగా ఉన్న గిరిధర్‌వాణి ముందు ఏదీ నిగూఢం కాదు. వారి దృష్టిని దాటి, వారి ఆజ్ఞను మీరి ఏదీ జరగదు.

**540) సర్వజ్ఞా:** తేటతెల్లముగా ప్రతీది చూడగలిగే గిరిధర్‌వాణి సర్వజ్ఞులు. ఎంత విజ్ఞాని అయినా వారి సర్వజ్ఞతతో సరితూగలేరు.

**541) ఘన నిధీ:** సర్వం తెలియబడ్డ గిరిధర్‌వాణికి వారి ఎరుకే, వారి అనుభూతే, వారి సత్యమే వారికి గొప్పదైన నిధి.

**542) విభూతి స్వరూపా:** ఆ ఎరుక, ఆ అనుభూతి, ఆ సత్యమూ వారి నుండీ వేరు కాదు. అవి కూడా వారి రూపాలే. వారి విభూతి వారి స్వరూపమే. అంటే వారి విభూతి వారి నుండీ వేరైనదీ కాదు, వారి నుండీ వేరుచేసేది కాదు.

**543) నిధియుజమానీ:** ఆ నిధికి యుజమానీ వారే. నిధి గిరిధర్‌వాణీకి వాడబడుతోంది కానీ గిరిధర్‌వాణి నిధిని వాడుకోవట్లేదు. కాబట్టి గిరిధర్‌వాణి నిధియజమాని.

**544) ఉపాయుమా:** ప్రతి జీవి సత్యనిధిని చేరే ఉపాయమూ గిరిధర్‌వాణినే.

**545) భాగ్యదాతా:** గిరిధర్‌వాణినే నిధి యుజమాని కాబట్టి వారిని ఆశ్రయించిన వారికి ఆ నిధి ఫలపు ఆస్వాదన భాగ్యం లభిస్తుంది.



**546) అవ్యయమా:** ఎందరు ఫలాన్ని ఆస్వాదించినా తరుగనిది గిరిధర్‌వాణి. వ్యయము కానిది గిరిధర్‌వాణి నిధి.

**547) మధురమా:** వ్యయము కాని గిరిధర్‌వాణి మధురమైన వారు. ధర (వెల) కట్టలేని గిరిధర్‌వాణి మధురమైన వారు.

**548) మధుర ఫలమా:** మధురమైన గిరిధర్‌వాణిని ఆశ్రయించిన వారికి దొరికే ఫలమూ మధురమైనదే. విత్తు మధురమైనది అయితే ఫలమూ మధురమైనదే కదా.

**549) ఫలభోగి:** ఆ మధుర ఫలాన్ని ప్రతి జీవిలో ఉండి భోగిస్తున్నదీ గిరిధర్‌వాణినే.

**550) అవినాశీ:** ప్రతి జీవిలో ఉండి ఫలాన్ని భోగిస్తున్నది గిరిధర్‌వాణినే కాబట్టి ఏ జీవి వినాశి కావటంలేదు. ప్రతి జీవి తనదైన సత్యంలో ఫల భోగపు ట్యాక్స్ పడకుండా నించుంటోంది.

**551) సర్వ సత్య నిరూపకా:** ఇప్పటి దాకా ఉన్న ప్రతి సత్యాన్ని,adopt చేసుకుని ఫలింపచేసింది గిరిధర్‌వాణి. అందరిలో ఉండి భోగిస్తున్నది గిరిధర్‌వాణి కావటంతో సర్వ వ్యాపకమైన సత్యాన్ని కూడా నిరూపించగల్గింది.

**552) నిజతత్వము:** సర్వసత్యాలను నిరూపిస్తూ తనదైన తత్వాన్ని కలిగి ఉంది గిరిధర్‌వాణి.

**553) తత్వాతీతా:** తనదైన తత్వాన్ని కలిగి ఉన్నా దానికి బంధింపబడి ఉండలేదు గిరిధర్‌వాణి.

**554) రమణుడా:** తనదైన తత్వానికి కూడా బంధింపబడని గిరిధర్‌వాణి తనలో తను రమిస్తూనే ఉంటున్నది.

**555) రసాస్వాదన దాతా:** తనలో తను ఆనందిస్తూ, క్రీడిస్తున్న గిరిధర్‌వాణి, తనను ఆశ్రయించిన వారికి కూడా ఆ రసమయపు రసాస్వాదన భాగ్యాన్ని ప్రసాదిస్తోంది.

**556) జగదాత్మా:** తనలో తను రమిస్తున్నా కూడా గిరిధర్‌వాణి సత్తా జగత్తునంతా వ్యాపించి ఉంది.

**557) అంతరాత్మ:** ప్రతి జీవి ఆత్మలో అంతరంగా, ప్రకాశంగా, చైతన్యంగా ఉన్న గిరిధర్‌వాణి అంతరాత్మ.

**558) పరమాత్మా:** అన్నిటికి అంతరంగా ఆధారమై, అన్నిటికీ పరాగా ఉన్న

చైతన్యమైన గిరిధర్‌వాణి పరమాత్మా.

**559) బ్రహ్మామా:** జీవి యొక్క సమస్తమూ స్తబ్దత చెంది, ఆ సమస్తంలో అంతరాత్మ వెలుగు ప్రసరిస్తుంటే దానినే బ్రహ్మము అంటారు. అలా గిరిధర్‌వాణి బ్రహ్మము.

**560) శ్రీ బ్రహ్మము:** అలా స్తబ్దత అయిన సమస్తమూ చైతన్యంతో పని చేస్తుంటే శ్రీ బ్రహ్మము అవుతుంది.

**561) పరబ్రహ్మము:** స్తబ్దతకు, అందు చైతన్యానికి ఆధారమై రెండిటికీ పరాగా ఉండేది పరబ్రహ్మము.

**562) పరిపూర్ణ పరబ్రహ్మము:** స్తబ్దత అంటే అచలం. దానిని కలిగి అందులో చైతన్యాన్ని కలిగించే సాధనమై, అందులో చైతన్యమై, రెండింటికీ ఆవలగా ఉంటూ, తనలో జరుగుతున్న సమస్తానికి సాక్షియై, సాక్షిని కలిగి ఉన్నది పరిపూర్ణ పరబ్రహ్మము. అంటే తన చైతన్యాన్ని తనే అనుభవిస్తూ, తన చైతన్యానికి తనే సాక్షి అవుతుంది. అలాగే తన చైతన్యాన్ని ఇంకొకరికి అనుభవింపచేస్తూ మరో సాక్షిని కలిగి ఉన్న గిరిధర్‌వాణి పరిపూర్ణ పరబ్రహ్మము.

**563) భేదనాశనా:** ఆత్మ, బ్రహ్మము, సాధన, ఉపాసనా అని ఉన్న ఒక్క వస్తువుని ముక్కలు చేయకుండా పరిపూర్ణమై అన్నీ తనే అయి ఒక్కటిని ఒక్కటిగానే ఉంచిన గిరిధర్‌వాణి భేదనాశనులు.

**564) గమ్యమా:** ఉన్నదానిని ఉన్నట్లుగా ఉంచి అదిగా అయిన గిరిధర్‌వాణినే అందరికీ గమ్యము.

**565) గమ్యసాక్షి:** అందరికీ గమ్యమైన గిరిధర్‌వాణి దానికి సాక్షిగా కూడా ఉన్నారు.

**566) ప్రయాగ క్షేత్రమా:** బ్రహ్మమైన ప్రతీది తనలోనే సంగమిస్తుండటంతో గిరిధర్‌వాణి ప్రయాగ క్షేత్రము.

**567) ప్రయాగ సాక్షి:** తనలో బ్రహ్మమైన మరొకటి సంగమించడాన్ని చూస్తున్న గిరిధర్‌వాణి ప్రయాగ సాక్షి.

**568) అసంఖ్యాక:** గిరిధర్‌వాణిలో సంగమిస్తున్న ఆత్మలు అసంఖ్యాకం. అలాగే గిరిధర్‌వాణి అనుభూతులు అసంఖ్యాకం. గిరిధర్‌వాణి మహిమలు అసంఖ్యాకం. గిరిధర్‌వాణి కీర్తి ప్రతిష్టలు అసంఖ్యాకం. (బ్రహ్మం) పూలను లెక్కపెట్టవచ్చు. వాటితో చేసిన హారాలను (శ్రీబ్రహ్మం) లెక్కపెట్టవచ్చు. అవి ధరించిన వారినీ (పరబ్రహ్మం) లెక్కపెట్టవచ్చు. కానీ



పరిమళాన్ని (పరిపూర్ణ పరబ్రహ్మం) లెక్కపెట్టేలేం.

**569) మాయావీ:** లెక్కపెట్టుటకు వీలు లేని స్థితిగతులతో లోక కళ్యాణార్థం జగన్నాటకం ఆడుతున్న గిరిధర్‌వాణి మాయావి.

**570) మాయాపతి:** స్థితిగతుల రూపంలో, మహిమల రూపంలో, సాధన రూపంలో జీవికి అడ్డుపడుతున్న అడ్డును మాయ అనుకుంటే ఆ మాయను నిర్దేశించే గిరిధర్‌వాణి మాయాపతి.

**571) మాయాలయకారకా:** జీవికి అడ్డుపడుతున్న మాయను లయం చేసారు గిరిధర్‌వాణి. అలాగే తనకు కాక వేరొక దానికి సాక్షి కాని గిరిధర్‌వాణి మాయాలయకారకులు.

**572) మృత్యుంజయ:** స్థితిగతుల రూపంలో, మహిమ రూపంలో అడ్డుబడుతున్న జీవిని నాశనం చేస్తున్న మాయను లయం చేసిన గిరిధర్‌వాణి మృత్యుంజయులు.

**573) నిత్యజీవి:** మృత్యువును జయించిన గిరిధర్‌వాణి నిత్యమూ జీవిస్తూనే ఉంటుంది.

**574) ప్రథముడా:** నిత్యజీవి అయిన గిరిధర్‌వాణి అన్నింటా, అంతటా ప్రథములు. నిత్యజీవులలో ప్రథముడు.

**575) విశ్రాంతి స్థానము:** సాధనలు, యాగాలు, సత్యాలు, అన్వేషణలు అన్నీ పరిసమాప్తి అయి ఫలించి విశ్రాంతి నొందాయి గిరిధర్‌వాణి వద్ద.

**576) ప్రాప్తిస్థానాధీశా:** ప్రతిఫలమూ ప్రాప్తించేది, ప్రతీ వారికీ ఫలాన్నిచ్చే ప్రాప్తి స్థానముకు గిరిధర్‌వాణి యజమాని.

**577) చతురుడా:** తన ద్వారా సమస్తమూ ప్రాప్తిస్తున్నా, అది మరోలా ప్రాప్తిస్తున్నట్లు చూపించటమే గిరిధర్‌వాణి చతురత.

**578) మౌనమా:** సమస్తానికి సత్తా తన ద్వారా అందుతున్నా గిరిధర్‌వాణి అతీతంగా ఉండటంతో నిశ్శబ్దంగా ఉన్నారు. ఆజ్ఞ వేయటానికి కూడా శబ్దం అవసరం లేదు. సమస్తం గిరిధర్‌వాణిని యజమానిగా స్వీకరించి దానంతట అది పనిచేసుకు పోవటంతో గిరిధర్‌వాణి ఆజ్ఞ వేయాల్సిన పని కూడా లేదు. అంతటి మౌనం గిరిధర్‌వాణి.

**579) మౌని:** ఏ శబ్దమూ చేయాల్సిన పనిలేదు గిరిధర్‌వాణికి. రమించేది తనలో తనే. దానిని అనుభవించేది తనే. ఫలించేది తనే. ఫలాన్ని భోగించేది తనే. దానికి సాక్షి

తనే. అన్నీ తనే కాబట్టి రమింపులో కాని, ఫలవంతం అవ్వటంలో కానీ దానిని తెలుపుకోవటంలో కాని మరొకరు లేరు కాబట్టి శబ్దం చేయాల్సిన అవసరం లేదు. శబ్దాతీతులై మౌనాన్ని ధరించిన గిరిధర్‌వాణి మౌని.

**580) మౌనాధారా:** అంతటి మౌనం జనించడానికి ఆధారం కూడా గిరిధర్‌వాణి నిశ్చలతత్వం కాబట్టి మౌనానికి ఆధారం గిరిధర్‌వాణినే.

**581) మౌనాతీత:** తనచే జనింపబడిన మౌనానికి కూడా అతీతమై ఉన్నారు గిరిధర్‌వాణి. అంటే నేను మౌనిని అని ఆ చట్రంలో బిగుసుకుపోక అవసరమైతే మౌనాన్ని లేకుంటే శబ్దాన్ని దర్శిస్తూ రెండిటీ అతీతంగా కూడా ఉన్నారు.

**582) మౌన మోహన:** మౌనాన్ని కూడా అంటక పోవటంతో మౌనం పట్ల గిరిధర్‌వాణి మోహం కలిగి ఉండకపోవటంతో మౌనం గిరిధర్‌వాణిని మోహించింది. మౌనాన్ని ప్రయత్నించి సాధించాలనుకోక పోవటంతో మౌనమే తనకు తానుగా మోహించి గిరిధర్‌వాణిని వరించింది.

**583) మౌనానంద:** ఏమి శబ్దంలేని మౌనంలో కూడా గిరిధర్‌వాణి ఆనందంగా ఉంది.

**584) మౌన ప్రబోధితా:** ఆ మౌనంలోనూ స్వయం ప్రబోధ నిశ్శబ్దంగా జరుగుతోంది గిరిధర్‌వాణికి. రిసెర్చ్ చేసి రహస్యాన్ని పట్టి ఉంచుకోవాల్సిన పనిలేదు. ఆ రహస్యమే సందర్భానుసారంగా బయటకు వస్తోంది.

**585) మౌనయోగి:** మౌనాన్ని ధరించి మౌనియై, ఆ మౌనంలో స్వయం ప్రబోధ కలుగనిస్తూ మౌనానికి యోగ్యతను చేకూర్చిన గిరిధర్‌వాణి మౌనయోగి.

**586) మౌనజీవా:** నిత్యజీవి అయిన గిరిధర్‌వాణి మౌనాన్ని ధరించటంతో మౌనానికి జీవం వచ్చి నిత్యం ఉంటుంది. అందుకే మౌనానికి జీవాన్ని ఇచ్చిన గిరిధర్‌వాణి మౌన జీవులు.

**587) మౌన ప్రశంసా:** అలా జీవం వచ్చిన మౌనం, తనకు జీవాన్ని, యోగ్యతను ఇచ్చిన గిరిధర్‌వాణీని ప్రశంసించింది. అందుకు తార్కాణం మౌనం గిరిధర్‌వాణిని ఆశ్రయించటమే.

**588) మౌన ఘనా:** ఘనాతిఘనమైన గిరిధర్‌వాణిని ఆశ్రయించిన మౌనం ఘనమైనది.



**589) మౌనధనా:** గిరిధర్‌వాణికి మౌనం ధనం. అంటే ధనాన్ని వెచ్చించి జీవి ఏదైనా కొనగలదు. అలాగే మౌనాన్ని వెచ్చించి గిరిధర్‌వాణి ఏదైనా చేయగలరు. అంటే ఆ మౌనాన్ని ఆనందంగా, ప్రేమగా, అనుభూతిగా ఎలాగైనా మార్చగలదు.

**590) సమాధిరూపా:** మౌనంతో సహా అన్ని ఆశ్రయించటంతో, అన్నిటినీ ధరించటంతో ఏ జన్మస్థానం నుండీ విడివడిందో ఆ జన్మ స్థానంతో సమమైనది గిరిధర్‌వాణి.

**591) ఆది రూపా:** ఆ జన్మస్థానంను తన రూపంలోను, తన రూపాన్ని జన్మ స్థానంలోనూ దర్శించిన గిరిధర్‌వాణి ఆదిరూపులు.

**592) సమాధి సాక్షి:** ఆ ఆదిరూపానికి, సమమైన గిరిధర్‌వాణికి సాక్షిగా ఉంది గిరిధర్‌వాణి.

**593) ఆహ్లాద జనకా:** ఆదికి కూడా సాక్షిగా ఉండటంతో సమస్తాన్ని చూస్తుండటంతో ఒకలాంటి ఆహ్లాదం జనించింది గిరిధర్‌వాణిలో.

**594) ఆహ్లాద ధారీ:** ఆ ఆహ్లాదాన్ని గిరిధర్‌వాణినే ధరించింది.

**595) ఆహ్లాదకారకా:** తనలో జనించిన ఆహ్లాదాన్ని ఆశ్రయించిన వారిలో reflect చేస్తూ వారి ఆహ్లాదానికి కారకులైనారు గిరిధర్‌వాణి.

**596) ఆహ్లాదమయా:** తనలో తనను ఆశ్రయించిన వారిలో ఆహ్లాదాన్ని జనింపచేసి సర్వాన్ని ఆహ్లాదమయాన్ని చేసారు గిరిధర్‌వాణి. ఆ ఆహ్లాదంలో ఎవరికీ ఏమీ అంటదు. కానీ అన్నీ జరుగుతాయి, ఫలిస్తాయి.

**597) బ్రహ్మాండ నాయకా:** ఆహ్లాదమయమైన సమస్తం గిరిధర్‌వాణిని యజమానిగా స్వీకరిస్తోంది. అంటే ఆ ఆహ్లాదంలో జీవి తనను, తన యజమానినీ మర్చిపోవట్లేదు. గిరిధర్‌వాణి ద్వారా జనించిన ఆహ్లాదం జీవికి మరుపు నివ్వట్లేదు. ఆ ఆహ్లాదంలో పడిన జీవి మరుపులేక ఆహ్లాదంగా గిరిధర్‌వాణిని యజమానిగా స్వీకరించటంతో బ్రహ్మాండం అంతటికీ నాయకులు గిరిధర్‌వాణి అంటే అండం నుండీ బ్రహ్మం దాకా అంతటికీ నాయకులు గిరిధర్‌వాణి.

**598) ఏకైక తేజా:** బ్రహ్మాండానికి నాయకులైనా గిరిధర్‌వాణి అదే తేజస్సుతో అలరారుతున్నాను. అంతగా వ్యాపించిన ఏకైక తేజం గిరిధర్‌వాణినే. అంతటా వ్యాపించినా తను తనుగానే పరిపూర్ణులుగా మిగిలిన గిరిధర్‌వాణి ఏకైక తేజులు.

**599) వినమ్రరూపా:** అంతగా వ్యాపించింది తానుగాక వేరొకరు లేరని. అన్నీ

ఆశ్రయించినది తననే అని తెలిసినా గిరిధర్‌వాణి దగ్గర పుట్టిన ఫలం వినమ్రత. ఎంత సత్యంలో నిలిచారో అంత వినమ్రులు అయినారు.

**600) నిశ్చయ భగవంతా:** బ్రహ్మాండ నాయకులై, సర్వాన్ని ధరించి, తనను ఆశ్రయించిన వారికి సమస్తమూ ధరింపచేసి, ఆ సంపదలో ఆ జీవి నాశనం కాకుండా సత్యంలో నిలబెట్టగల్గి, అలా నిలబడిన జీవి తన యజమాని గిరిధర్‌వాణినే అని స్వీకరించటంతో గిరిధర్‌వాణినే "నిశ్చయ భగవంతులు"

**601) ప్రకృతి పతీ :** చంచలమైన ప్రకృతికి అచలమైన గిరిధర్‌వాణినే పతి, నాథుడు (ప్రకృతి నడకకు కళ్ళాలు వేసేవారు అని భావం)

**602) అపరిగ్రహుడా:** ప్రకృతి పతి అయినంత మాత్రాన, ప్రకృతిని గిరిధర్‌వాణి స్వీకరిస్తారని కాదు. గిరిధర్‌వాణి అపరిగ్రహుడు.

**603) మర్యాదవంతా:** "స్వీకరించను" అని దేనిని ఏహ్యాభావంతో చూడరు గిరిధర్‌వాణి. అంతటా మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తారు గిరిధర్‌వాణి.

**604) వ్యవసాయకుడా:** తను అవలంబించే మర్యాదనే, ప్రతి జీవి హృదయంలోనూ పండిచే గిరిధర్‌వాణి వ్యవసాయకుడు.

**605) కాపరి:** తను పండించే పంటను తనే కాపరిగా ఉంటారు గిరిధర్‌వాణి!

**606) పంచభూత నియామకుడు:** తను పండించే పంటకు సకాలంలో అన్నీ అందించడం కోసమే పంచభూతాలను నియమించారు గిరిధర్‌వాణి

**607) లోకపాలకుడు:** ప్రకృతిలో పంచభూతాలను నియమించినా వాటిని పాలించేది మాత్రము గిరిధర్‌వాణినే.

**608) నిరాడంబరీ:** "పరిపాలన" పని మాత్రమే, అయిపోయేదే, శాశ్వతం కాదు అన్న బుద్ధిని కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**609) బుద్ధివంతా:** "పరిపాలన" పని మాత్రమే, అయిపోయేదే, శాశ్వతం కాదు అన్న బుద్ధిని కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**610) చింతారహితా:** శాశ్వతమైనది పదవి కాదు. అఖండ పరిపూర్ణ పరబ్రహ్మమే శాశ్వతం అని తెలిసిన గిరిధర్‌వాణికీ ఏచింతా కలుగదు.

**611) వివేకవంతా:** నిత్యానిత్య తేడా పసిగట్టగలిగిన గిరిధర్‌వాణి వివేకవంతులే కదా!



**612) స్ఫూర్తివంతా:** ఏ పని ఎలా చేయాలో, ఆ క్షణంలోనే ఏ ప్లాన్ లేకుండా చేయగల్గిన గిరిధర్‌వాణి స్ఫూర్తివంతులే కదా!

**613) జ్ఞానాధికారి:** తత్ క్షణంలోనే కావాల్సిన స్ఫూర్తిని పొందే గిరిధర్‌వాణిపై జ్ఞానపు అధికారం లేదు. అంటే ప్రతీ విషయాన్నీ శోధించి, సాధించక్కర్లేదు అని అర్థం. గిరిధర్‌వాణినే జ్ఞానానికి అధికారి.

**614) జ్ఞానమకుటమణీ:** తనపై జ్ఞానం యొక్క ప్రభావం లేక పోవటంతో, తనే జ్ఞానానికి వన్నె తెచ్చే మణిలాగా ప్రకాశిస్తున్నారు గిరిధర్‌వాణి.

**615) ఆత్మజ్ఞాన సంపన్నా:** ఆత్మ వికాసానికి దోహదం చేసి సమస్త మెళకువలను కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**616) యోగారూఢుడా:** ఆత్మ సదా వికసించి ఉండగలిగేలా చూసుకునే గిరిధర్‌వాణి యోగాన్ని అధిరోహించిన వారు.

**617) యోగ యుక్తుడా:** తనకు కలిగిన యోగాన్ని అనగా భోగాన్ని అనగా అదృష్టాన్ని యుక్తివంతంగా నిలుపుకోగలరు గిరిధర్‌వాణి.

**618) తీర్థంకరుడా:** "నేను యోగిని", "నేను భోగిని" అని అందరి కంటే తనని వేరుగా తలచరు గిరిధర్‌వాణి. గిరిధర్‌వాణి అందరి ఎడలా సమదృష్టి కలవారు అనగా తీర్థంకరులు.

**619) రాగద్వేషరహితా:** సమదృష్టికల గిరిధర్‌వాణికి "ఇది నాది" అనే రాగమూ, "నాది కాదు" అనే ద్వేషమూ లేవు.

**620) హర్షశోక రహితా:** తనది అంటూ ప్రత్యేకంగా ఏమీ లేని గిరిధర్‌వాణికి, ఏదైనా ఒక దాని వృద్ధి వలన హర్షం కానీ, నాశనం వలన శోకం కానీ లేవు.

**621) శుద్ధాంతఃకరణుడా:** రాగద్వేషాలు, హర్ష శోకాలూ లేని గిరిధర్‌వాణి అంతఃకరణ శుద్ధమైనదే కదా

**622) స్థిత ప్రజ్ఞుడా:** ఇంద్రియాలకు బానిస కాక, అంతఃకరణ పరిశుద్ధంగా కలిగి, నిత్యం అభివృద్ధి చెందుతూ, అభివృద్ధిలో ఇరుక్కోక, అభివృద్ధితో సంబంధం లేని తృప్తిని కలిగి ఉన్న గిరిధర్‌వాణి స్థితప్రజ్ఞుడు.

**623) నిపుణుడా:** అంతఃకరణను సదా పరిశుద్ధంగా ఉంచుకోవటంలో గిరిధర్‌వాణి ఆరితేరినవారు.

**624) విశిష్ట మానవుడా:** మానవుడై ఉండి మాననీయుడైన గిరిధర్‌వాణి విశిష్టమైన వారు.

**625) సరళుడా:** తిమ్మిని బమ్మిని చేయక fair గా ప్రవర్తించే గిరిధర్‌వాణి సరళుడు (strait forward)

**626) షడ్గుణైశ్వర్య చక్రవర్తీ:** సద్గుణ సంపదను కలిగి, ఆ గుణ సంపదకూ లోబడిపోక, వాటిపైన అధికారాన్ని పొందిన గిరిధర్‌వాణి షడ్గుణైశ్వర్య చక్రవర్తి.

**627) నిత్య సన్యాసి:** భూత, భవిష్యత్, వర్తమానాలతో సంబంధం లేకుండా స్పాంటేనియస్‌గా ప్రవర్తించే గిరిధర్‌వాణి నిత్య సన్యాసి. అంటే కర్మఫలాలను, దోషాలను మిగిలించే కాలాన్ని, సన్యసించారు గిరిధర్‌వాణి.

**628) దాన శూరుడా:** సన్యాసి అయినా గిరిధర్‌వాణి దాన గుణానికి ఏలోటూ లేదు. ఎవరికి ఎప్పుడు ఏ సహాయాన్నైనా, సలహానైనా అక్కడికక్కడే అందిస్తారు గిరిధర్‌వాణి.

**629) ఉదారుడా:** గిరిధర్‌వాణి జీవికి ఏ సహాయాన్నైనా అర్హతతో సంబంధం లేకుండా ఉదారంగా అందిస్తోంది.

**630) శరణయోగ్యుడా:** ఉదారుడైన గిరిధర్‌వాణిని నిస్సందేహంగా శరణు కోరవచ్చు.

**631) భక్త శ్రేష్టుడా:** అలా శరణు పొందిన భక్తులలో శ్రేష్టుడు ఎవరంటే గిరిధర్‌వాణినే.

**632) ఇంగితజ్ఞా:** ఎలాంటి స్థితి పొందిన, అఖండ పరిపూర్ణ పరబ్రహ్మకు శరణు పొంది ఉండాలనే ఇంగితం గలవారు గిరిధర్‌వాణి.

**633) స్వయం తృప్తుడా:** అఖండంగా వెలుగొందుతున్న తన పరిపూర్ణ దివ్యత్వానికే శరణు పొందిన గిరిధర్‌వాణి, ఆ దివ్యత్వానుభూతిని తృప్తిగా ఆస్వాదిస్తారు.

**634) ఉల్లాసుడా:** అఖండంగా ఉన్న దివ్యత్వాన్ని ఆనందించటమే తన నీతిగా కలిగి ఉన్న గిరిధర్‌వాణి ఉల్లాసుడు.

**635) అలౌకిక పురుషా:** లోక సంబంధమైన విషయానందంతో తృప్తిని పొందక అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ ఆస్వాదనతో తృప్తిని పొందుతున్న గిరిధర్‌వాణి అలౌకిక పురుషులు.

**636) ఏకాకీ:** లోక సంబంధమై కాక అలౌకికంగా ఉన్నవారు ఒక్కటే కాబట్టి



గిరిధర్‌వాణి ఏకాకి. అలౌకికంగా ఉన్న వస్తువు ఒకటే కాబట్టి ఎందరు లోకాతీతులు అయినా ఏకరీతిగా ఉంటారు. కాబట్టి అలౌకిక పురుషుడు ఏకాకి.

**637) ప్రాప్త పురుషా:** సర్వాన్ని ప్రాప్తింప చేసుకుని, తిరిగి వేరొకరికి సర్వాన్ని ప్రాప్తింప చేయగలవారు గిరిధర్‌వాణి.

**638) పరిపూర్ణ భోగి:** తనకు ప్రాప్తించబడిన భోగాన్ని పరిపూర్ణంగా ఆస్వాదిస్తారు గిరిధర్‌వాణి.

**639) పూర్ణ విరక్తుడా:** తనకు ప్రాప్తించబడిన భోగాన్ని ఆస్వాదిస్తూ కూడా వాటిని తిరిగి కోరకపోవటమే విరక్తి. అలాంటి విరక్తి కలిగినవారు గిరిధర్‌వాణి.

**640) ప్రణవాతీతా:** ఆది శబ్దమైన ఓంకారానికి కూడా ఎంతో ఆవల ఉన్నవారు గిరిధర్‌వాణి.

**641) అపరిమితా:** ప్రణవమై ఉన్నారు. ప్రణవాతీతమై ఉన్నారు. ఇంకా ఉన్నారు, మరింతై ఉన్నారు గిరిధర్‌వాణి.

**642) విరాట్ రూపా:** అపరిమితమైన గిరిధర్‌వాణి దివ్యత్వం విరాట్ రూపం అంటే అతి పెద్దదై, అత్యంత ఘనమై ఉన్నది.

**643) బాబా:** అంతటి అత్యంత ఘనమైన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మమే బాబా. "బాబా" అనే శబ్దార్థాన్ని పూర్తిగా వర్ణించలేం. ఎందుకంటే ఎంత ఆస్వాదించినా ఆ విరాట్ రూపుని ఆస్వాదించాల్సింది, అర్థం చేసుకోవాల్సింది ఇంకా మిగిలే ఉంటుంది.

**644) సర్వ సన్మానార్హుడా:** అంతటి విరాట్ రూపులు ఏ సన్మానానికైనా అర్హులే కదా! అసలు విరాట్ రూప గిరిధర్‌వాణికి మనం చేయగలిగే సన్మానమే లేదు.

**645) సర్వసుఖరాశి:** సర్వసుఖాలు రాశిగా పోస్తే ఆరాశి గిరిధర్‌వాణి పాదాలపై పూలగుట్టలా పడిఉంది.

**646) పవిత్రుడా:** సుఖ లోలుడు కాక సుఖాన్ని పాదాక్రాంతం చేసుకున్న గిరిధర్‌వాణి పవిత్రుడు.

**647) పునీతుడా:** ఆశ్రితులనూ పవిత్రులుగా మారుస్తున్న గిరిధర్‌వాణి పునీతుడు. పవిత్రత్వం, పునీతత్వం ఒకే అర్థాన్ని స్ఫురించినా పవిత్రతను విశేషంగా కలిగిన గిరిధర్‌వాణిని స్తుతించటానికి ఎన్ని పదాలు చాలవు కదా!

**648) ధన్యుడా:** తను పవిత్రమై, ఇతరులనూ పవిత్రులుగా మార్చగల్గిన గిరిధర్‌వాణి

ధన్యులే కదా!

**649) స్వా అనుభవ సిద్ధా:** తన పవిత్రతను నిలుపుకోవటంలో, స్వ దివ్యత్వ ఆస్వాదన అనుభూతిని సిద్ధించుకోవటంలో సఫలుడు గిరిధర్‌వాణి.

**650) సురశ్రేష్టా:** పవిత్రులు, అమరులు అనుకునే సురులు (దేవతలు) అందరిలోకీ శ్రేష్ఠులు గిరిధర్‌వాణి.

**651) మహిమాన్వితుడు:** దేవతా చక్రవర్తి అయిన గిరిధర్‌వాణి మహిమకు కొదవ లేదు.

**652) అధికారీ:** దేవతా చక్రవర్తి అయిన గిరిధర్‌వాణి, ఇతరులకూ దివ్యత్వాన్ని అనుభవించేలా చెయ్యటంలో అంటే ఇతరులనూ దేవుళ్లుగా చెయ్యటంలో అధికారి.

**653) మహారాజా:** తమ తమ దివ్యత్వ రాజ్యాన్ని అనుభవించే రాజులందరికీ రాజు గిరిధర్‌వాణి.

**654) మహోపకారీ:** ఇతరులకూ దివ్యత్వాన్ని అనుభవించటంలో సాయపడే గిరిధర్‌వాణి ఉపకారం వెలకట్టలేనిది.

**655) అద్భుత ప్రసంగీ:** తమ దివ్యత్వాన్ని ఎలా అనుభవించాలి అనే విషయంలో అద్భుతంగా ప్రసంగించగలవారు గిరిధర్‌వాణి.

**656) మహావాక్య బోధకా:** ఆశ్రితులకు, వేదార్థాలను, గొప్పదైన వాక్యాల నిజార్థాలను బోధిస్తున్నారు గిరిధర్‌వాణి.

**657) లోభనాశకా:** వారి బోధలతో, జీవి బాధలకు కారకమైన లోభం నశిస్తోంది.

**658) దర్పనాశకా:** వారి గొప్పతనం ముందు జీవి యొక్క ఫాల్స్ ప్రిస్టేజ్ నశిస్తోంది.

**659) చోరనాశకా:** జీవి యందలి భేద గుణాన్ని నాశనం చేస్తోంది గిరిధర్‌వాణి గొప్పతనం. ఎవరైనా మనకన్నా వేరుగా, గొప్పగా అనిపిస్తేనే కదా వారి వద్దది దొంగిలించాలని, కావాలనీ బుద్ధి పుట్టేది. ఆ బుద్ధి కారణమైన భేద గుణాన్నే నాశనం చేస్తోంది గిరిధర్‌వాణి.

**660) రాగద్వేష నాశకా:** భేద గుణాన్ని గిరిధర్‌వాణి నాశనం చేయటంతో, భేదం వల్ల పుట్టే రాగద్వేషాలు నాశనం అయ్యాయి.

**661) భవరోగ నిర్మూలకా:** రాగ ద్వేషాలను నాశనం చెయ్యడం ద్వారా "ఇది నాది" అనే ఇహ సంబంధ రోగాన్ని నిర్మూలించారు గిరిధర్‌వాణి.



**662) భయ నాశకా:** మనకంటే వేరైనది లేదు అని తెలిసినప్పుడు భయం కలుగదు కదా! అలా భయ నాశకులు గిరిధర్‌వాణి.

**663) భ్రాంతి నాశకా:** భయంతో పాటు, లేనిది ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా చూపించే భ్రాంతి శూన్యంలో కలిసిపోయి బ్రహ్మత్వాన్ని పొందుతుంది.

**664) మూర్ఖత్వ నాశకా:** భ్రాంతితో పాటు, దానివల్ల వచ్చే మూర్ఖత్వం కూడా నాశనమవుతుంది గిరిధర్‌వాణి దయవలన.

**665) దుర్బుద్ధి నాశకా:** భగవంతుడి మీద ధ్యాస నిలపకుండా చేసే దుర్బుద్ధిని నాశనం చేస్తారు గిరిధర్‌వాణి.

**666) దుస్థితి నాశకా:** భగవంతుడిపై కాకుండా విషయాలపై ఆధారపడి బతికే దుస్థితి నుంచీ బయట పడేస్తారు గిరిధర్‌వాణి.

**667) దౌర్భాగ్య నాశకా:** ప్రతీ బాధ్యతను తలపైకి వేసుకుని, కల్పించుకుని, శ్రమని అనుభవించే దౌర్భాగ్యం నుంచీ బయట పడేస్తారు గిరిధర్‌వాణి.

**668) యుద్ధ కారకా:** భయం, భ్రాంతి, మూర్ఖత్వం, దుర్బుద్ధి, దుస్థితి, దౌర్భాగ్యం మొదలైన వాటిపై జీవిచేత యుద్ధాన్ని ప్రకటింపచేస్తారు గిరిధర్‌వాణి.

**669) సైనికుడా:** పైన చెప్పినట్లుగా యుద్ధాన్ని ప్రకటించే జీవి అయితే, ఆ యుద్ధంలో సైనికుడిలా పోరాడేది గిరిధర్‌వాణి.

**670) యుద్ధ వీరుడా:** ఆ యుద్ధంలో విజయాన్ని పొందేది వీరుడైన గిరిధర్‌వాణినే.

**671) అహింసావాది:** యుద్ధవీరులైన గిరిధర్‌వాణి అహింసావాది. వారి దృష్టిలో అహింస: ఉండాల్సిన విషయాలను హింసించకూడదు, ఉండకూడని విషయాలను సహించకూడదు.

**672) జన్మసాఫల్య కారకా:** జీవి అక్కర్లేని విషయాలను తొలగించుకుని హాయిగా దివ్యత్వాన్ని అనుభవిస్తుంటే జన్మ సఫలమయినట్లే కదా. అలా జీవి యొక్క జన్మ సాఫల్యానికి కారకులు గిరిధర్‌వాణి.

**673) కోటి సూర్య ప్రకాశకా:** అనంత సూర్యుల తేజస్సుతో వెలుగొందే గిరిధర్‌వాణి, ఆశ్రిత కోటిని సూర్యులుగా ప్రకాశింపచేస్తుంది. సూర్యుడు అనగా చీకటి లేనివాడు అని అర్థం. అలా అజ్ఞానం లేకుండా జీవిని ప్రకాశింప చేస్తుంది గిరిధర్‌వాణి.

**674) కలమ వికాశకా:** ప్రతి జీవి హృదయ కమలాన్ని వికసింపచేస్తారు గిరిధర్‌వాణి.

**675) కమల నయనా:** అలా వికసించిన హృదయాలు గల జీవులనే కళ్ళుగా కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**676) జిజ్ఞాస ప్రదాతా:** వికసించిన హృదయాలలో దివ్యత్వం పట్ల జిజ్ఞాసను ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**677) వాక్ ప్రేరకా:** జీవి కలిగిన తపసును వ్యక్తపరిచే వాక్కును ప్రేరేపించేది గిరిధర్‌వాణినే.

**678) దర్శన యోగ ప్రదాతా:** తపన కలిగిన జీవికి దివ్యత్వాన్ని దర్శించే యోగాన్ని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**679) ఆసక్తి ప్రదాతా:** దర్శింపచేసిన దివ్యత్వం పట్ల జీవికి ఆసక్తిని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి (ఆసక్తి: దర్శిస్తున్నది, దర్శిస్తున్నట్లు ఆ క్షణంలోనే అన్వయించుకునే శక్తి)

**680) శ్రద్ధా ప్రదాతా:** అన్వయింపబడిన మర్మాన్ని నిలుపుకునే శ్రద్ధను గిరిధర్‌వాణి ప్రసాదిస్తారు.

**681) విశ్వాస ప్రదాతా:** తెలియబడుతున్న విషయాలపై విశ్వాసాన్నీ కలిగించేది గిరిధర్‌వాణినే. (విశ్వాసము: శ్వాస ఉన్నంత వరకూ కూడా తెలియబడ్డ దివ్యత్వంలో నిలబడ గల్గడం)

**682) శుద్ధ సత్వగుణప్రదాతా:** తెలియబడ్డ దివ్యత్వంతో ప్రవర్తించే జీవి గుణమే శుద్ధసత్వ గుణము. దానిని ప్రసాదించేది గిరిధర్‌వాణినే.

**683) సద్బుద్ధి ప్రదాతా:** సదా దివ్యత్వ ఆస్వాదన చెయ్యాలనే స్వధర్మాన్ని పాటించాలనే సద్బుద్ధిని ప్రసాదించేది గిరిధర్‌వాణినే.

**684) సుస్థితి ప్రదాతా:** దివ్యత్వంపై ఆధారపడి బ్రతికే సుస్థితిని ప్రసాదించేది గిరిధర్‌వాణినే.

**685) సౌభాగ్య ప్రదాతా:** దివ్యత్వం పనిచేసి పెడుతుంటే సుఖించే సౌభాగ్యాన్ని ప్రసాదించేది గిరిధర్‌వాణినే.

**686) తాత్విక దృష్టి ప్రదాతా:** ప్రతి విషయంలోని మర్మాన్ని పసిగట్టగలిగే తాత్విక దృష్టిని ప్రసాదించేది గిరిధర్‌వాణినే.

**687) దిశా నిర్దేశకా:** అలా ప్రసాదించబడ్డ తాత్విక దృష్టి పక్క దోవలు పట్టకుండా కాపాడేది గిరిధర్‌వాణినే.



**688) స్వధర్మ ప్రబోధా:** "ఎడ తెగకుండా నీ దివ్యత్వాన్ని ఆస్వాదించడమే నీ స్వధర్మం" అని స్వధర్మాన్ని ప్రబోధిస్తారు గిరిధర్‌వాణి.

**689) స్వధర్మ పోషకా:** ప్రబోధించిన స్వధర్మాన్ని పోషించేది గిరిధర్‌వాణినే.

**690) స్వధర్మ నిరూపకా:** తను ప్రతిపాదించిన స్వధర్మాన్ని తనే ఆచరిస్తూ ఫలాన్ని పొంది నిరూపించారు గిరిధర్‌వాణి.

**691) శరణాగతి నిరూపకా:** జీవికి, దివ్యత్వానికి మధ్య ఏ అడ్డూ లేకుండా చేసుకుని ఆ దివ్యత్వం జీవిలో సదా రిఫ్లెక్ట్ అయ్యేలాగా చూసుకోవటమే అసలైన శరణాగతి అని నిరూపించారు గిరిధర్‌వాణి. యజమాని ప్రభావం మాత్రమే మనమీద సదా పడేలాగా చూసుకోవటమే శరణాగతికి పరాకాష్ఠ.

**692) శుద్ధాంతఃకరణ ప్రదాతా:** అన్ని రకాల దోషాలను నాశనం చేయడం ద్వారా జీవికి శుద్ధమైన అంతఃకరణను ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**693) సర్వసంశయ విచ్ఛేదక:** శుద్ధమైన అంతఃకరణలో ఏ సంశయం వచ్చినా సమాధానం ఆ క్షణమే పొంది నాశనం అవుతుంది. అలా సర్వ సంశయాలను ఛేదిస్తారు గిరిధర్‌వాణి.

**694) సర్వేంద్రియ లయకారకా:** సర్వ ఇంద్రియాలను దివ్యత్వంలో లయం చేస్తారు గిరిధర్‌వాణి.

**695) స్థిర చిత్త ప్రదాతా:** ఇంద్రియాలు దివ్యత్వంలో లయమవటంతో జీవికి స్థిరచిత్తం ప్రాప్తించబడుతుంది గిరిధర్‌వాణి వలన.

**696) నేత్రానంద ప్రదాతా:** కళ్ళు దివ్యత్వంలో మమేకమవటంతో నేత్రానందాన్ని పొందుతుంది జీవి.

**697) శ్రవణానంద ప్రదాతా:** చెవులు దివ్యత్వాన్ని వింటూ ఆనందాన్ని పొందుతాయి.

**698) గ్రాహ్యశక్తి ప్రదాతా:** ఇలా ఇంద్రియ విషయాలను లయం చేసి ఆ ఇంద్రియాలతోనూ దివ్యత్వాన్ని ఆస్వాదించే గ్రాహ్య శక్తిని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి

**699) వర్ణనా ప్రదాతా:** గ్రహించిన దివ్యత్వాన్ని వర్ణించే శక్తిని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**700) విజ్ఞాన ఖడ్గ ప్రదాతా:** తెలియబడిన దివ్యత్వంలో నిలబడటానికి ఏ అడ్డూ

రాకుండా చూసుకోవడానికి 'అనుభవం' అనే ఖడ్గాన్ని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**701) వైరాగ్యోదయ కారకా:** పై ఖడ్గం వల్ల జీవికి అనవసరపు విషయాలపై వైరాగ్యం ఉదయిస్తుంది.

**702) ఆత్మ విశ్రాంతి ప్రదాతా:** జీవికి అనవసరపు విషయాలపై వైరాగ్యం రావటం వలన తనని ఎక్కడా ఇరికించదని ఆత్మ విశ్రాంతి చెందుతుంది గిరిధర్‌వాణి వల్ల.

**703) అచాపల్య ప్రదాతా:** వైరాగ్యం ఉదయించిన జీవిలో చాపల్యం (temptations) తగ్గిపోతాయి గిరిధర్‌వాణివల్ల.

**704) మనోజయ ప్రదాతా:** అచాపల్యం వల్ల, చంచలమైన మనసునూ జయిస్తారు గిరిధర్‌వాణి ఆశ్రితులు.

**705) అనన్య భక్తి ప్రదాతా:** ఏ temptations లేని జీవి అన్య చింతన లేక తన దివ్యత్వం ఎడ అనన్య భక్తిని కలిగి ఉండేలా చేస్తారు గిరిధర్‌వాణి.

**706) సర్వ విద్యా కారకా:** అనన్య భక్తులకు సర్వ విద్యలనూ నేర్పిస్తారు గిరిధర్‌వాణి.

**707) నిర్విద్య బోధకా:** నిర్విద్యనూ బోధిస్తారు. సర్వ విద్యా కారకులైన గిరిధర్‌వాణి (నిర్విద్య:- పొందిన విద్య అప్రయత్నంగా సమయానికి వాడబడటం)

**708) వేద రహస్య ప్రబోధా:** వేద రహస్యాలను ప్రబోధిస్తారు ఆశ్రితులకు గిరిధర్‌వాణి.

**709) లక్ష్య సూచకా:** ఆశ్రితులకు పొందాల్సిన లక్ష్యాన్ని సూచిస్తారు గిరిధర్‌వాణి. ప్రతి జీవి తనదైన లక్ష్యంతోనే భగవంతుని ఆశ్రయిస్తారు కాబట్టి ఆ లక్ష్యాన్ని చేరుస్తూనే నిజ లక్ష్యాన్ని సూచిస్తారు గిరిధర్‌వాణి.

**710) ప్రీతి కారకా:** ఆశ్రయించిన దివ్యత్వంపై ప్రీతిని అంటే ఇష్టాన్ని కలిగిస్తారు గిరిధర్‌వాణి.

**711) ప్రీతి నిర్దేశకా:** కలిగించిన ఇష్టానికీ లక్ష్యం వైపు దిశా నిర్దేశం చేస్తారు గిరిధర్‌వాణి.

**712) ప్రీతి స్వరూపా:** కలిగించిన 'ఇష్టమూ' గిరిధర్‌వాణి స్వరూపంలోనిదే.

**713) ప్రీతి ప్రియా:** తన స్వరూపంలోనిదే కాబట్టి ఆ ప్రీతి పట్ల ప్రియత్వాన్ని కలిగి ఉంటారు గిరిధర్‌వాణి.

**714) ప్రీతి లయకారకా:** ప్రీతి అంటే జీవికి దివ్యత్వం పైన ఉన్న ఇష్టం. ఆ



ఇష్టంలో జీవి అభిప్రాయం, అభిరుచీ కూడా కలిసి ఉంటాయి కాబట్టి అడ్డు వస్తే ఆ ప్రీతిని లయం చేసేది గిరిధర్‌వాణినే.

**715) ప్రీతి పోషకా:** ఆ ప్రీతిలోని అడ్డులను లయంచేసి ఆ ప్రీతిని పోషించేది గిరిధర్‌వాణినే.

**716) ప్రేమ కారకా:** జీవికి దివ్యత్వం పట్ల ప్రేమను కలిగించేది గిరిధర్‌వాణినే.

(ఇష్టానికి- ప్రేమకి ఉన్న తేడా:-

ఇష్టం జీవికి ఆస్వాదన కలిగిస్తుంది. జీవి దివ్యత్వాన్ని చూసి పులకించి, ఆనందించి, ఆస్వాదిస్తారు. జీవి తన ఇష్టాన్ని తనే ఆస్వాదిస్తారు. ఇష్టంలో జీవి కలిసి ఉంటుంది. ఇష్టం రిటర్న్ కోరుతుంది.

ప్రేమ జీవితో పాటు భగవంతుడికీ ఆస్వాదనను, ఆనందాన్ని కలిగిస్తుంది. ప్రేమ బాబాకు తగ్గట్లు జీవిని మారుస్తుంది. ప్రేమలో బాబా కలిసి ఉంటారు. ప్రేమ వల్ల జీవి బాబాకు అనువుగా మారిపోతూ వెళ్తుంది. తద్వారా ప్రేమ వల్ల జీవి తనను తనే త్యాగం చేసుకుంటుంది. జీవే లేదు కాబట్టి అక్కడ రిటర్న్ అన్న మాటే ఉండదు.

"ఇష్టం" (జీవికి) తనకి తగ్గట్లు బాబాని మారమని అడిగితే,

"ప్రేమ" బాబాకి తగ్గట్లు జీవిని, జీవి ప్రమేయం లేకుండా మార్చేస్తుంది. ఇష్టం-ప్రేమ రెండూ అవసరమే. ఇష్టంలో జీవి లయమయితే అదే ప్రేమ)

**717) ప్రేమ నిర్దేశకా:** దివ్యత్వంపై పుట్టించిన ప్రేమకీ లక్ష్యం వైపు దిశా నిర్దేశం చేస్తారు గిరిధర్‌వాణి.

**718) ప్రేమ నిరూపితా:** ప్రేమ ద్వారా ఫలాన్ని పొంది నిరూపించారు గిరిధర్‌వాణి.

**719) ప్రేమ ప్రశంసకా:** తనకి ఫలాన్ని ఇప్పించిన ప్రేమని గిరిధర్‌వాణి ప్రశంసిస్తే, తన పుట్టుకను సఫలం చేసినందుకు ప్రేమ గిరిధర్‌వాణిని ప్రశంసిస్తోంది.

**720) ప్రేమ స్వరూపా:** దివ్యత్వంపై పుట్టిన ప్రేమా గిరిధర్‌వాణి స్వరూపం లోనిదే.

**721) ప్రేమ ఘనా:** గిరిధర్‌వాణి ప్రేమ ఘనమైనది.

**722) ప్రేమ ధనా:** గిరిధర్‌వాణి ప్రేమ వెలలేనిది. ప్రేమ అన్ని పనులూ చేసిపెడుతుంది.

**723) ప్రేమ బోధితా:** గిరిధర్‌వాణి తన సఫల ప్రేమను ఆశ్రితులకూ బోధిస్తుంది.

**724) ప్రేమ పోషకా:** ప్రేమనూ గిరిధర్‌వాణినే నిలబెడతారు, పోషిస్తారు.

**725) సజీవ ప్రేమా:** గిరిధర్‌వాణిచే నిలబెట్టబడ్డ ప్రేమ ఎప్పుడూ సజీవంగా ఉంటుంది.

**726) ప్రేమానందా:** ప్రేమ వల్ల దివ్యత్వానికి, దివ్యత్వం వలన ప్రేమకి ఆనందం కలిగిస్తున్నారు గిరిధర్‌వాణి.

**727) ప్రేమ ప్రియా:** ఇరుపక్షాలకి ఆనందాన్ని కలిగించే ప్రేమ పట్ల ప్రియత్వాన్ని కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**728) ఆనంద సత్య జ్ఞాన ప్రదాతా:** ఆనందించడం పట్ల సరైన అవగాహనను కలిగిస్తారు గిరిధర్‌వాణి.

**729) సర్వజ్ఞత ప్రదాతా:** నిలబడి ఆనందిస్తున్నా జీవికి సర్వ విషయాలనూ ప్రబోధిస్తారు గిరిధర్‌వాణి.

**730) అఖండ స్వయం ప్రబోధ కారకా:** నిలబడి ఆనందిస్తున్న జీవికి స్వయంగా కూడా ప్రబోధ జరుగుతుంది గిరిధర్‌వాణి వలన.

**731) విజ్ఞాన మయానంద ప్రదాతా:** జీవికి బోధపడ్డ విషయాన్నీ జీవి అనుభవంలోకి తెస్తారు గిరిధర్‌వాణి.

**732) సహజానంద కారకా:** తెలియబడుట, అనుభవం ఇలాంటి దేనితో సంబంధం లేని సహజమైన ఆనందాన్ని ఇస్తారు గిరిధర్‌వాణి.

**733) కేవలానంద ప్రదాతా:** దుఃఖం లేని కేవల ఆనందాన్ని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**734) అద్వయానంద ప్రదాతా:** రెండవ విషయం లేని ఆనందాన్ని జీవికి ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**735) నానానంద ప్రదాతా:** అనేక విధాలైన స్థాయిలలోనూ ఆనందాన్ని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**736) అత్యంత ఆనంద ప్రదాతా:** చెప్పటానికి శబ్దంలేని ఆనందాన్ని ప్రసాదిస్తారు గిరిధర్‌వాణి.

**737) అత్యుత్తమానంద ప్రదాతా:** గిరిధర్‌వాణి నానా విధమైన ఆనందాలు జీవికి అందిస్తున్నా, అత్యుత్తమమైనది మాత్రమే నిలుపుతారు జీవికి.



**738) గర్వకారకా:** జీవిని భగవంతుడు చూస్తున్న చూపుకు జీవికి "నాకు నా యజమాని ఉన్నారు" అనే గర్వాన్ని కలిగిస్తోంది గిరిధర్‌వాణి.

**739) వినమ్ర ప్రదాతా:** ఆ గర్వంలోనూ యజమానికి లొంగి ఉండేలా చేస్తోంది గిరిధర్‌వాణి.

**740) వినయ ప్రదాతా:** అందరి యెడల వినయాన్ని కలిగి ఉండేలా అత్యుత్తమమైన ఆనందం పొందుతున్న జీవిని ప్రోత్సహిస్తుంది గిరిధర్‌వాణి.

**741) సమస్థితి ప్రదాతా:** జీవికి ఆనందాన్ని ఆస్వాదిస్తూ సమస్థితిలో ఉండటం నేర్పిస్తారు గిరిధర్‌వాణి.

**742) పరాంశాంతి ప్రదాతా:** సమస్థితిలో ఉన్న జీవి అనుభవించేది పరాంశాంతినే కదా!

**743) గురు ప్రసాద ప్రదాతా:** గురుప్రసాదమైన పరాంశాంతిని, నిలుపుకోవటమూ గిరిధర్‌వాణినే జీవికి నేర్పిస్తుంది.

**744) అనుపమానుగ్రహ ప్రదాతా:** పోలిక లేని అనుగ్రహాన్ని ఆశ్రితులపై చూపిస్తున్నారు గిరిధర్‌వాణి.

**745) సాన్నిధ్య ప్రదాతా:** జీవి సదా దివ్యత్వపు సన్నిధిలో నిలుపుతున్నారు గిరిధర్‌వాణి

**746) సారుప్య ప్రదాతా:** అలా నిలిచిన జీవికి దివ్యత్వపు లక్షణాలు ఆపాదించబడేలా చూస్తున్నారు గిరిధర్‌వాణి.

**747) సాలోక్య ప్రదాతా:** దివ్యత్వపు రూపాన్ని పొందుతున్న జీవికి-లోకమంతా దివ్యత్వం కనబడేలా చూస్తున్నారు గిరిధర్‌వాణి.

**748) సాయుజ్య ప్రదాతా:** జీవిని, దివ్యత్వాన్ని విడదీసి చూస్తే ఏది ఏదో గుర్తుపట్టలేనంతగా జీవిని దివ్యత్వంలో మమేకం చేస్తున్నారు గిరిధర్‌వాణి.

**749) అమృతత్వ ప్రదాతా:** దివ్యత్వంలో విడదీయలేనంతగా మమేకమైన జీవి పొందేది అమృతత్వమేగా.

**750) విదేహ ముక్తి ప్రదాతా:** అమృతత్వం పొందిన జీవి దేహం లేకున్నా ఉంటుంది.

**751) పవిత్రత్వ ప్రదాతా:** దేహం అనేదీ అంటని దివ్యత్వం జీవి కలిగిన దివ్యత్వం పవిత్రమైనది.

752) పునీతత్వ ప్రదాతా: పవిత్రమైన జీవి పరిసరాలు పునీతం కావించబడతాయి కదా.

753) జీవన్ముక్తి ప్రదాతా: ఎన్నో జన్మల నుండీ బంధించబడ్డ జీవి అమృతత్వం పొంది ముక్తిని పొందుతోంది గిరిధర్‌వాణి కృపవలన.

754) సర్వప్రాప్తి ప్రదాతా: జీవన్ముక్తి పొందిన జీవికి సర్వమూ ప్రాప్తింప చేస్తోంది గిరిధర్‌వాణి.

755) సుజన పోషకా: మంచిని కోరే వారందరినీ పోషిస్తోంది గిరిధర్‌వాణినే.

756) స్వజన పాలకా: తనను ఆశ్రయించిన జనాలను జీవన్ముక్తులుగా చేసి పాలిస్తోంది గిరిధర్‌వాణినే.

757) స్వస్వరూప ప్రదాతా: ఆశ్రితులకు స్వస్వరూపాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి

758) భాగస్వామీ: ఆ స్వస్వరూపపు భాగస్వామీ గిరిధర్‌వాణినే.

759) భోగస్వామీ: ఆ స్వస్వరూపాన్ని భోగిస్తున్నదీ గిరిధర్‌వాణినే.

760) ఉత్సాహ ప్రదాత: స్వస్వరూపంలో ఉన్న వారికి ఉత్సాహం లభిస్తుంది.

761) ఉల్లాస ప్రదాత: స్వస్వరూపంలో ఉన్నవారికి ఉల్లాసమూ లభిస్తుంది.

762) ప్రసన్న వదన ప్రదాతా: స్వస్వరూపుని వదనం ఎప్పుడూ ప్రసన్నంగా ఉంటుంది.

763) సుఖ ప్రదాతా: స్వస్వరూపం జీవికి సుఖాన్నీ ప్రసాదిస్తోంది.

764) నిజానుభూతి ప్రదాతా: స్వస్వరూపానుభూతే జీవికి నిజానుభూతి.

765) నిజానంద ప్రసాదా: ఎన్ని ఆనందాలున్నా జీవి తనదైన స్వస్వరూపంలో నిలిస్తే కలిగేదే నిజ ఆనందం.

766) అఖండ తృప్తి ప్రదాతా: నిజ ఆనందాన్ని పొందుతున్న జీవికి కలిగే తృప్తిని ఎవరూ ఖండించలేరు.

767) అనుపమాన తృప్తి ప్రదాతా: స్వస్వరూపునికి కలిగే తృప్తికి పోలిక లేదు.

768) అనిర్వచనీయానంద ప్రదాతా: స్వస్వరూపుని ఆనందాన్ని నిర్వచించలేము.

769) జన్మ రహితా: స్వస్వరూపుడు జన్మతో సంబంధం లేకుండా ఎప్పుడూ జీవిస్తూనే ఉంటాడు.



770) లోకోత్తమా: జన్మతో సంబంధం లేకుండా సదా జీవించే నిత్య జీవే లోకోత్తముడు.

ఇక్కడ మనం గమనించాల్సింది పైన పేర్కొన్న (758-770) లాభాలు అన్నీ గిరిధర్‌వాణి ప్రసాదితమైన స్వస్వరూపం వలనే.

771) కామధేనువా: ఇంతటి లాభాన్ని ఇచ్చే స్వస్వరూపాన్ని ఇచ్చే గిరిధర్‌వాణి కామధేనువు లాంటి వారు. కోరినది ఇచ్చే వారని అర్థం.

772) కల్పవృక్షమా: ఎందరికైనా స్వస్వరూప ఫలాన్ని భోగింపచేయగల గిరిధర్‌వాణి ఫలించిన కల్పవృక్షము లాంటివారు.

(ఆవు, చెట్టు గిరిధర్‌వాణి అనట్లేదు. అనిర్వచనీయమైన గిరిధర్‌వాణిని వర్ణించటానికి ఆ శబ్దాలను వాడటం జరిగింది)

773) మోహనరూపా: మోహనమైన రూపంగలవారు గిరిధర్‌వాణి

774) భవరోగ నివృత్తా: మోహన రూపమైన గిరిధర్‌వాణి దర్శనంతోటే భవరోగం పటాపంచలు అయిపోతుంది.

775) ప్రపంచోపశమన కారకా: ప్రపంచ ఉపశమనానికీ కారణం గిరిధర్‌వాణి మార్గమే.

776) మహా సంసారీ: ప్రపంచమంతా సంసారం గాగల గిరిధర్‌వాణి మహా సంసారి.

777) బాటసారి: ప్రపంచోపశమనానికై అనేక బాటలలో పయనించి నిజమార్గాన్ని కనుగొన్నారు గిరిధర్‌వాణి.

778) గ్రహ రహితా: గిరిధర్‌వాణి మార్గము గ్రహ రహితమైనది అనగా ఏ ప్రభావం పడనిది.

779) మహా మాంత్రికుడా: తనపై ఎవరి ప్రభావం పడదు కానీ తన ప్రభావాన్ని అంతటా చాటే గిరిధర్‌వాణి మహామాంత్రికులు.

780) గుణకర్మ రహితా: గుణాలు, కర్మలూ లేనివారు గిరిధర్‌వాణి. అంటే తన పనిని పూర్తి చేసుకోవటానికి ఏ కర్మా అవసరం లేనివారు.

781) క్షేత్రజ్ఞుడా: శరీరమనే క్షేత్రానికి యజమాని గుణకర్మ రహిత గిరిధర్‌వాణి.

782) నిత్య సిద్ధుడా: గిరిధర్‌వాణిని యజమానిగా కలిగిన ప్రతి క్షేత్రమూ ఎప్పుడూ

సిద్ధిస్తుంది.

**783)** సుప్రసన్న వదనా: ఏ అడ్డూ లేక నిత్యమూ విజయాన్ని పొందే గిరిధర్‌వాణిది సుప్రసన్న వదనం.

**784) సుహాస్య వదనా:** గిరిధర్‌వాణి ఎప్పుడూ సుహాస్యాన్ని పండిస్తారు.

**785) త్రిభువన దీపకా:** గిరిధర్‌వాణి సుప్రసన్న, సుహాస్య వదనపు వెలుగులో జీవి త్రిభువనాలు వెలిగిపోతూ ఉంటాయి.

**786) యోగ వృక్ష ఫలమా:** అలా జీవికి పట్టిన యోగపు వృక్ష ఫలమూ గిరిధర్‌వాణినే.

**787) సర్వ సుఖాశ్రయ స్థానమా:** గిరిధర్‌వాణి వెలుగులో గుర్తింపు పొందాలని సర్వ సుఖాలు గిరిధర్‌వాణిని ఆశ్రయించాయి.

**788) గురుమాతా:** జీవి యొక్క జీవ దశలనూ గుర్తించి తొలగించే గిరిధర్‌వాణి గురువులలో తల్లి వంటివారు. తల్లులలో గురువు లాంటి వారు.

**789) సహజ లీలా ధారీ:** సహజమైన లీలను ధరించినవారు గిరిధర్‌వాణి.

**790) పంచభూత నిర్దేశకా:** జీవికి అవసరమన పంచభూతాలనూ నిర్దేశించింది గిరిధర్‌వాణినే. అందుకే అవి భేద రహితంగా పనిచేస్తాయి.

**791) రాజర్షీ:** వేనినైనా నిర్దేశించగల గిరిధర్‌వాణి రాజర్షి.

**792) ఫలవంతుడా:** ప్రతీ మార్గపు ఫలాలతో పాటు, నిజ ఫలాన్ని పొందారు గిరిధర్‌వాణి.

**793) భాగ్యవంతుడా:** ఏ మార్గమైనా ఇప్పించగలిగే ఫలాలతో పాటు నిజ ఫలాన్నీ ఇప్పించిన గిరిధర్‌వాణి భాగ్యవంతుడు.

**794) సమస్థితి పరుడా:** ఎన్ని ఫలాలు పొందినా ఎప్పుడూ సమస్థితిలో ఉంటారు గిరిధర్‌వాణి.

**795) అనంతనామ గ్రహితా:** అనేకంగా ఫలించిన గిరిధర్‌వాణికి అనేకమైన నామాలు కలవు.

**796) స్తుతి స్వీకారా:** అనంత నామాలతో మనం చేసే స్తుతి స్వీకరించేది గిరిధర్‌వాణినే (స్తుతి: గిరిధర్‌వాణి లక్షణాలను పొగడటం)



**797)** కీర్తన స్వీకారా: జీవి చేత సదా కీర్తించబడుతోంది గిరిధర్‌వాణినే. (కీర్తన:- గిరిధర్‌వాణి చేసిన మేలుకి కీర్తిని తిరిగి వారికే చెల్లించటం)

**798) అహమా:** "నేను" మాత్రమే కలిగి "నాది"ని స్వీకరించని గిరిధర్‌వాణి అహం స్వరూపులు.

**799) స్వయం కృషి బోధకా:** ఫలాన్ని పొందటానికి స్వయం కృషినీ బోధిస్తారు గిరిధర్‌వాణి.

**800) శరణాగతి బోధకా:** ఫలాన్ని పొందటానికి ఆశ్రితులకు శరణాగతినీ బోధిస్తారు గిరిధర్‌వాణి.

**801) ఆశ్రిత వత్సలా:** తనను ఆశ్రయించిన వారినీ వాత్సల్యంతో ఉద్ధరిస్తారు గిరిధర్‌వాణి.

**802) నాయకుడా:** ఆశ్రయించిన వారిని సరైన మార్గంలో నడిపించే నాయకుడు గిరిధర్‌వాణి.

**803) నియంతా:** తన ఆశ్రితులను ఉద్ధరించే విషయంలో మాత్రం నియంతలాగా ఉంటారు గిరిధర్‌వాణి. అంటే ఖరాఖండిగా ఉంటారు.

**804) అపార దయామ్బుధీ:** సరైన మార్గంలో నడిచేవారిపట్ల గిరిధర్‌వాణి అపార దయను కలిగి ఉంది.

**805) సత్పురుషోత్తమ:** శరీర పురానికి నాయకుడా ఉండగల్గిన వారు పురుషులు. అలా ఉంటూ లోకానికి హితం చేసేవారు సత్పురుషులు. అలాంటి సత్పురుషులలో ఉత్తములు గిరిధర్‌వాణి.

**806) సర్వోపచారార్హుడా:** సత్పురుషులైన గిరిధర్‌వాణి సర్వోపచారాలకీ అర్హులు.

**807) అలోలుడా:** తనకి జరుగుతున్న ఉపచారాల పట్ల లోలత్వం లేని గిరిధర్‌వాణి అలోలుడు.

**808) గ్రహణ రహిత సూర్యుడా:** సూర్యుడి వెలుగుకైనా గ్రహణం ఉందేమో కానీ గిరిధర్‌వాణి ప్రకాశానికి గ్రహణం లేదు.

**809) గ్రహణ రహిత చంద్రుడా:** వెన్నెల లాంటి గిరిధర్‌వాణి వాత్సల్యానికి గ్రహణం లేదు.

**810) విజ్ఞానమయానంద:** తెలియబడ్డ జ్ఞానాన్ని, విజ్ఞానంగా మార్చుకుని

ఆనందిస్తారు గిరిధర్‌వాణి.

**811) కేవలానందుదా:** దుఃఖంలేని ఆనందాన్ని భోగిస్తారు గిరిధర్‌వాణి.

**812) నానానంద భరితా:** నానా విధములైన ఆనందాలను భోగిస్తారు గిరిధర్‌వాణి.

**813) నిత్యద్వయానంద స్వరూపా:** నిత్యమూ రెండో విషయానికి తావులేని ఆనందాన్ని భోగిస్తున్నారు గిరిధర్‌వాణి.

**814) అత్యంత ఆనందభరితా:** అత్యంతమైన, అతి ఉత్తమమైన ఆనందాన్ని భోగిస్తున్నారు గిరిధర్‌వాణి.

**815) సతత పరమానంద సుఖితా:** సతతమూ పర సంబంధమైన ఆనందంతో సుఖిస్తారు గిరిధర్‌వాణి.

**816) ఆనంద నిరూపితా:** ఆనందించడంలో మెళకువలు నిరూపించారు గిరిధర్‌వాణి.

**817) ఆనంద నిర్దేశకా:** ఆనంద ఆధారులైన గిరిధర్‌వాణినే ఆనందాన్ని నిర్దేశించారు.

**818) అత్యుత్తమా:** ఆనంద లోలత్వంలో కూడా పడకుండా దానికి దిశా నిర్దేశాన్ని చేసే గిరిధర్‌వాణి అతి ఉత్తములు.

**819) అత్యుత్తమ మార్గదర్శి:** ఆశ్రితులకు కూడా తను నడిచిన అత్యుత్తమ మార్గాన్నే దర్శింప చేస్తున్నారు గిరిధర్‌వాణి.

**820) అత్యుత్తమ ఫలప్రదాతా:** ఆశ్రితులకూ అత్యంత ఉత్తమమైన ఫలాన్నే ఇప్పిస్తున్నారు గిరిధర్‌వాణి.

**821) స్వస్వరూప బోధకా:** ఆశ్రితులకు స్వస్వరూప సంగతులను బోధిస్తున్నారు.

**822) స్వస్వరూప సాక్షి:** తన స్వస్వరూపానికి తనే సాక్షి. అందుకే దాని విషయాలను బోధించగలరు గిరిధర్‌వాణి.

**823) ముగ్ధుదా:** సాక్షిగా ఉండి తన స్వస్వరూపాన్ని దర్శిస్తూ ముగ్ధులౌతున్నారు గిరిధర్‌వాణి.

**824) హితబోధకా:** స్వస్వరూపానికి ముగ్ధులైన గిరిధర్‌వాణి అందరూ అదే ఆనందాన్ని పొందాలనిఆ విషయాలను బోధిస్తున్నారు. అంటే పలువురికి మేలు కలిగే విషయాలను బోధిస్తున్నారు.



**825) శస్త్రధారీ:** ఆశ్రితులకు చేసే మేలుకు అడ్డు రాకుండా చూసుకోవటానికి వారిచే స్వధర్మమనే శస్త్రాన్ని ధరింపజేసి, తనూ ఆ శస్త్రాన్ని ధరించారు గిరిధర్‌వాణి.

**826) మనోజయుదా:** ఆ శస్త్రంతోనే మనసును జయించారు గిరిధర్‌వాణి.

**827) ప్రాణజయుదా:** ఆ శస్త్రంతోనే ప్రాణం లేకున్నా జీవించ గల్గటం నేర్చుకున్నారు గిరిధర్‌వాణి.

**828) ప్రాణజయ ప్రదాతా:** ఆశ్రితులకూ నిత్య జీవిగాఎలా ఉండాలో నేర్పిస్తున్నారు గిరిధర్‌వాణి.

**829) శుచి స్వరూపా:** ప్రాణం కూడా అంటనటువంటి, ఆధారంగానటువంటి శుచి స్వరూపాన్ని కలిగి ఉన్నారు నిత్యజీవి అయిన గిరిధర్‌వాణి.

**830) దాతా:** ఆశ్రితులకూ అడగని వరంలాగా అదే శిచిస్వరూపాన్ని ప్రసాదిస్తున్న దాత గిరిధర్‌వాణి.

**831) ఆరాధ్యమూర్తీ:** అంతటి శుచి స్వరూపాన్ని ప్రసాదిస్తున్న గిరిధర్‌వాణి ఆరాధింప తగినవారు.

**832) సర్వకళా నిపుణుదా:** అన్ని కళలలోనూ గిరిధర్‌వాణి అందెవేసిన చేయి.

**833) తద్రూప ప్రదాతా:** ఆశ్రితులకూ తనదైన రూపాన్ని, సర్వకళలతో శోభిల్లే రూపాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**834) నివృత్తి రాజా:** తద్రూపాన్ని ప్రసాదించటంలో వచ్చే అడ్డంకులను రాజులాగా నివృత్తి చేస్తున్నారు గిరిధర్‌వాణి

**835) సాక్షాద్భగవంతా:** ఆశ్రితులకు తనదైన నిజరూపాన్ని ప్రసాదించే గిరిధర్‌వాణి సాక్షద్భగవంతుడు.

**836) విలాసవంతా:** ఏ అడ్డూ లేని గిరిధర్‌వాణికీ, ఏ శ్రమలేక, సమస్తమూ సమకూడి జరుగుతుంటే విలాసంగా ఉన్నారు.

**837) వర్ణనాధారుడా:** పరిపూర్ణ దివ్యత్వ వర్ణనకు ఆధారుడు గిరిధర్‌వాణి.

**838) వర్ణనా దూరుడా:** ఎంత వర్ణించినా ఇంకా మిగిలిఉన్న శోభను కలిగి ఉన్న గిరిధర్‌వాణి వర్ణనలకు చిక్కరు.

**839) ఏకత్వ నిరూపకా:** జీవికి తన దివ్యత్వంతో ఏకత్వాన్ని ప్రసాదించటాన్ని నిరూపించారు గిరిధర్‌వాణి.

**840)** ద్విజుడా: జీవిగా ఉండి నిత్యజీవిగా అవతరించిన గిరిధర్‌వాణి ద్విజులు.

**841)** త్రిమూర్తి స్వరూపా: జీవిలో దివ్యత్వం పట్ల ఆసక్తిని సృష్టిస్తూ, దానిని పోషిస్తూ దివ్యత్వంతో కలిపి, దివ్యత్వం పొందాక జీవలక్షనాలను లయం చేస్తున్న గిరిధర్‌వాణి త్రిమూర్తి స్వరూపులు.

**842)** శుభదాయకా: జీవికి కావాల్సిన అన్ని పనులలోనూ సాయం చేస్తూ, జీవికి శుభాన్ని ఇస్తున్నారు గిరిధర్‌వాణి.

**843)** మహనీయుడా: శుభాశుభ మిశ్రమమైన కర్మఫలాలు భోగిస్తున్న జీవికి శభమును ప్రసాదిస్తున్న గిరిధర్‌వాణి మహనీయులు.

**844)** భక్తప్రియా: అఖండ పరిపూర్ణ దివ్యత్వం పట్ల ఏ మాత్రం భక్తి కలిగిఉన్న వారైనా గిరిధర్‌వాణికి ప్రియులే.

**845)** అనన్య భక్తిప్రియా: అదే భక్తి అన్య చింతన లేకుండా కొనసాగించే వారు గిరిధర్‌వాణికి మహాప్రియులు

**846)** అనన్యభక్తుడా: అఖండ పరిపూర్ణ దివ్యత్వం పట్ల ఎడతెగని ధ్యాస కలిగిన గిరిధర్‌వాణి అనన్యభక్తులు.

**847)** అనన్య భక్తి స్వీకారా: ఆ అనన్య భక్తిని స్వీకరించేదీ గిరిధర్‌వాణినే.

**848)** అనంత కిరణుడా: తన అనంతమైన వెలుగునుండీ, ఆశ్రయించిన ఒక్కొక్కరికీ ఒక్కో కిరణాన్ని తోడుగా ఉంచారు గిరిధర్‌వాణి.

**849)** అనంత ముఖుడా: ఎవరి గిరిధర్‌వాణి వారితో ఉంటుంది. వారిలానూ ఉంటుంది కాబట్టి గిరిధర్‌వాణి అనంతముఖులు.

**850)** అమృత స్వరూపా: అందరి రూపాలలోగిరిధర్‌వాణి ఉన్నా గిరిధర్‌వాణి నిజరూపం అమృతస్వరూపం.

**851)** అఖండ విజ్ఞానమయుడా: గిరిధర్‌వాణి విజ్ఞానం ఖండించబడనిది. అంటే తెలియబడుతున్న విషయం, తెలుపుతున్న దివ్యత్వం, తెలుసుకుంటున్న జీవి అనే ముక్కలు లేని అఖండులు గిరిధర్‌వాణి.

**852)** చిద్రూపుడా: సర్వవ్యాపకంగా, సర్వముఖంగా, సర్వరూపాలుగా ఉన్నా తనదైన ముద్రతోనే ప్రవర్తిస్తారు గిరిధర్‌వాణి.

**853)** అవికారీ: ఏ వికారాలు, ఏ ప్రలోభాలు లేవు గిరిధర్‌వాణికి.



**854)** నరకాన్తకా: వికారాలు లేకపోవటంతో వాటి ద్వారా ఏర్పడే నరకమూ అంతం అయిపోయింది గిరిధర్‌వాణి దగ్గర.

**855)** పరాత్పరా: నరకానికీ, స్వర్గానికి ఆవల ఉన్న పురుషులు గిరిధర్‌వాణి.

**856)** సర్వేశ్వరా: సర్వానికి ఆవల ఉన్నా, సర్వానికీ ప్రభువు గిరిధర్‌వాణినే.

**857)** ఆరోప రహితా: గిరిధర్‌వాణి కర్త అని, కర్మ అని, క్రియ అని, ఏ ఆరోపమూ లేనివారు "నేను నేనుగా ఉండటం" అనే స్థితిలో సదా ఉంటారు గిరిధర్‌వాణి.

**858)** పరమ ప్రయాణమా: నిజమైన "నేను" అనే స్థితిని పొందదల్చుకున్న వారికి గిరిధర్‌వాణి యొక్క అనుభవ పూర్వక బోధలే ప్రమాణాలు.

**859)** సిద్ధార్థుడా: తన అన్వేషణలో తనకు అర్థమైన విషయాలను సిద్ధింప చేసుకున్న గిరిధర్‌వాణి సిద్ధార్థులు.

**860)** పరిభ్రమ నాశకా: అర్థం సిద్ధించటంతో, దిక్కుతోచక పరిభ్రమించే అవసరం లేదు గిరిధర్‌వాణికి.

**861)** పరమ కారణుడా: అన్వేషణకూ, దాని విజయానికి కారణం గిరిధర్‌వాణియే.

**862)** విద్యపతీ: అన్వేషణ సఫలం అవటానికి కావాల్సిన అన్ని విద్యలూ గిరిధర్‌వాణి దాసోహమై ఉన్నవి.

**863)** సత్య నిరూపకా: తన విద్యతో కేవలం సత్యాన్నే నిరూపిస్తారు గిరిధర్‌వాణి.

**864)** అక్షయమా: గిరిధర్‌వాణి నిరూపించిన సత్యము క్షయం లేనిది. అనగా సర్వకాల సర్వావస్థలలో, సర్వ మార్గాలలోనూ గిరిధర్‌వాణి ప్రతిపాదించిన సత్యం, సత్యంగానే నిరూపితం అవుతుంది.

**865)** అవిద్యాగ్రంధి భేదకా: గిరిధర్‌వాణి ప్రతిపాదించిన సత్యం జీవియొక్క అవిద్యాగ్రంథి ఛేదిస్తుంది.

**866)** సకల ప్రతిబంధ నిర్ముక్తుడా: అవిద్యాగ్రంధి పోవటంతో జీవి యొక్క సకల ప్రతిబంధకాలు నిర్మూలిస్తారుగిరిధర్‌వాణి.

**867)** ఉన్మాద రహితా: ఏ విషయములోనూ తీవ్రతను కలిగి, అది తనను డామినేట్ చేసేలా చూసుకోరు గిరిధర్‌వాణి. అదిప్రేమ అయినా, ప్రీతి అయినా, ఆనందం అయినా సరే.

**868)** జంట ఫలప్రదాతా: ఆశ్రితులకు ఇహ, పరాలు అనే జంట ఫలాలను

అందించటానికి సిద్ధులు గిరిధర్‌వాణి

**869) నిశ్శబ్ద నిరూపకా:** దేనిని నిశ్శబ్దంగా ఉంచి, దేనిని వెలుగులోకి తేవాలో నిరూపించారు గిరిధర్‌వాణి.

**870) యదార్థమా:** ప్రతి మార్గానికీ ఉన్న నిజమైన అర్థమే గిరిధర్‌వాణి మార్గం.

**871) యదార్థ బోధకుడా:** ఆ యదార్థాన్నే ఆశ్రితులకూ బోధిస్తున్నారు గిరిధర్‌వాణి.

**872) దేదీప్యమానుడా:** ఆశ్రితుకుల ఇహ, పరాలను అందించటానికి ఇహ పరాలలోనూ దేదీప్యంగా వెలుగుతున్నాడు గిరిధర్‌వాణి.

**873) దేదీప్యమానంతర్భాస్కరుడా:** ప్రతి జీవిలోను దేదీప్యమానంగా చీకటి లేకుండా ప్రకాశించే సూర్యుడు గిరిధర్‌వాణినే.

**874) సహనశీలి:** దేదీప్యమానులైనా, అందరినీ, అంతటినీ సహనంతో డీల్ చేస్తారు గిరిధర్‌వాణి

**875) నంసారపోషకా:** నహన శీలురు కాబట్టే జీవి నంసారాన్ని పోషించగల్గుతున్నారు గిరిధర్‌వాణి.

**876) గురుశిష్య భేద నాశకా:** గురువు, శిష్యులు వేరుకాదు జీవి శిష్యుడైతే, జీవి దివ్యత్వమే గురువు అని నిరూపించారు గిరిధర్‌వాణి.

**877) గురుశిష్య ఏకత్వ ప్రదాతా:** గురువు, శిష్యులను ఏకం చేసి దివ్యత్వాన్ని నిజజీవిగా నిలబెట్టేది గిరిధర్‌వాణియే.

**878) మధ్యవర్తీ:** గురువు, శిష్యులకు ఏకత్వం ప్రసాదించటానికి మధ్యవర్తిత్వం చేసేది గిరిధర్‌వాణినే.

**879) తోటమాలీ:** ఏకత్వపు తోటకు మాలీ గిరిధర్‌వాణినే.

**880) శ్రమ రహితుడా:** తను ఎంచుకున్న తోటమాలి పనిలో ఏ శ్రమా లేనివారు గిరిధర్‌వాణి.

**881) శ్రమ నాశకా:** జీవిని నిజమార్గంలో నడుపుతూ, జీవి శ్రమనూ నాశనం చేశారు గిరిధర్‌వాణి.

**882) సన్మార్గమా:** శ్రమలేని గిరిధర్‌వాణి మార్గం సన్మార్గం

**883) సన్మార్గ సూచకా:** ఆశ్రితులకూ అదే సన్మార్గాన్ని బోధిస్తున్నారు గిరిధర్‌వాణి



**884) అదృశ్యుడా:** అన్ని మార్గాలూ గిరిధర్‌వాణివే అయినా శ్రమతో కూడిన మార్గాలను గిరిధర్‌వాణి ఆమోదించరు. ఆ మార్గాలలో గిరిధర్‌వాణి అదృశ్యులు.

**885) సదా దర్శనీయుడా:** శ్రమలేని నిజమార్గంలో గిరిధర్‌వాణి సదా దర్శనీయులు.

**886) విశాల హృదయుడా:** శ్రమ మార్గాలలో గిరిధర్‌వాణి అదృశ్యంగా ఉన్నా జీవిని మాత్రం ఆ శ్రమకు వదిలేయరు.

**887) సర్వ విద్యా నిలయమా:** అన్ని విద్యలూ గిరిధర్‌వాణివే కానీ జీవికి సుఖపడే మార్గమే నేర్పుతుంది.

**888) సర్వ విద్యా సఫలుడా:** అన్ని విద్యలనూ నిరూపించి ఫలవంతం చేసారు గిరిధర్‌వాణి.

**889) సర్వారంభ నిలయా:** ప్రతీ విషయానికీ ఆరంభంలోనే కొలువై ఉన్నారు గిరిధర్‌వాణి.

**890) ఆరంభ రహితా:** గిరిధర్‌వాణికి మాత్రం ఆరంభం లేదు.

**891) పంచకోశాతీతా:** శృతులు ప్రతిపాదించే పంచకోశాలను నిరూపిస్తూ వాటికి అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**892) కల్లోల రహితా:** అన్నిటికీ అతీతంగా ఉన్న గిరిధర్‌వాణికి ఏ కల్లోలమూ లేదు.

**893) సంస్కారవంతా:** సర్వారంభ నిలయులైన పరిపూర్ణుడిని పని ఆరంభించే ముందే ఆశ్రయించాలనే సంస్కారాన్ని కలిగి ఉన్నవారు గిరిధర్‌వాణి.

**894) సంస్కార ప్రదాతా:** ఆశ్రితులకూ అదే సంస్కారాన్ని నేర్పిస్తున్నారు గిరిధర్‌వాణి.

**895) సదానందా:** సంస్కారంతో కూడా సదా ఆనందంగా ఉంటారు గిరిధర్‌వాణి.

**896) ఆనంద నిధీ:** విజ్ఞానంతో, సంస్కారంతో, ప్రేమతో, ప్రీతితో, అఖండంగా, అత్యుత్తమంగా వచ్చే ప్రతి ఆనందానికీ నిధిలాంటివారు గిరిధర్‌వాణి.

**897) గంభీర హృదయుడా:** తన ఆనంద నిధిని కొల్లగొట్టే విషయాల పట్ల గంభీరతను ప్రదర్శిస్తారు గిరిధర్‌వాణి.

**898) మహామతి:** ఆనందాన్ని ఎలా అఖండంగా నిలుపుకోవాలో తెలుసు మహామతి అయిన గిరిధర్‌వాణికి.

**899) సర్వభోగ వివర్జితుడా:** సర్వభోగాలనూ కట్టి తన దగ్గర ఉంచుకోరు గిరిధర్‌వాణి. సమయానుకూలంగా భోగమే సేవ చేస్తుంది గిరిధర్‌వాణికి.

**900) సర్వ కర్మ వివర్జితుడా:** భోగించటానికీ ఏ పనీ చేసుకోవాల్సిన అవసరం లేని గిరిధర్‌వాణి సర్వకర్మ వివర్జితులు.

**901) సకల దృశ్యాతీతుడా:** సకల దృశ్యాలలో ఉంటూ దృశ్యానికి ఆధారమై ఉంటూ కూడా దృశ్యానికి అతీతమై ఉన్నారు గిరిధర్‌వాణి.

**902) వ్యాపక వ్యాపకత్వ రహితా:** సర్వత్రా ఉన్నారు, సూక్ష్మంగా ఉన్నారు రెంటినీ వదిలి ఉన్నారు

**903) బాహ్యాభ్యన్తర శూన్యుడా:** బయట, లోపల అభ్యంతరాలు లేనివాడు గిరిధర్‌వాణి.

**904) విచారణ శూన్యుడా:** సర్వమూ విదితమైన గిరిధర్‌వాణికి ఏ విచారణా లేదు.

**905) ఉత్పత్తి నాశనాతీతా:** అన్నీ తెలిసిన వారి దగ్గర సందేహం పుట్టటం నాశనం అవటం లేదుగా.

**906) ఆధారాధేయాతీతా:** గిరిధర్‌వాణి ఒకరికి ఆధారం, గిరిధర్‌వాణికి ఒకరు ఆధారం, ఈ రెండు స్థితిలలోనూ ఉన్నా, అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**907) సూక్ష్మ శరీర శూన్యుడా:** నిత్య జీవి అయిన గిరిధర్‌వాణికి నిజ శరీరమే కానీ సూక్ష్మ శరీరం లేదు.

**908) కారణ శరీర రహితుడా:** జన్మను సఫలం చేసుకున్న గిరిధర్‌వాణికి కారణ శరీరం లేదు.

**909) త్రిత్రయ రహితా:** కాల, గుణ, వస్తు భేదం లేదు గిరిధర్‌వాణికి.

**910) సర్వ భేద వర్జితా:** అన్ని భేదాలను వదిలి మాయను జయించారు గిరిధర్‌వాణి.

**911) బుధ్యాతీతా:** బుద్ధికి అతీతులు గిరిధర్‌వాణి.

**912) ప్రకాశా ప్రకాశాతీతా:** ప్రకాశానికీ, అప్రకాశానికీ ఆధారమై ఉంటూ వాటికి అతీతంగానూ ఉన్నారు గిరిధర్‌వాణి.

**913) భావాభావాతీతా:** భావంలో. అభావంలో ఉన్నా అతీతులై ఉన్నారు గిరిధర్‌వాణి.



**914) సత్యా సత్యాతీతా:** గిరిధర్‌వాణి చేసేదే సత్యము. కాబట్టి సత్య ప్రకారం ఉన్నారా లేదా అన్నది లేదు అక్కడ.

**915) జ్ఞానాజ్ఞానాతీతా:** జ్ఞానానికీ, అజ్ఞానానికీ ఆధారులైనా ఉన్నారు గిరిధర్‌వాణి.

**916) విద్యా విద్యాతీతా:** విద్యకు, అవిద్యకు ఆధారులైనా అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**917) ఆత్మానాత్మాతీతా:** ఆత్మకు, అనాత్మకు ఆధారులైనా అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి

**918) సంకల్ప వికల్పాతీతా:** సంకల్పానికి, వికల్పానికి ఆధారులైనా అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**919) క్రియా క్రియాతీతా:** క్రియకు, అక్రియకు ఆధారులై అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**920) దేశ భేద రహితా:** హృదయ స్థానం, సహస్రారం లాంటి భేదాలు లేవు గిరిధర్‌వాణికి.

**921) కాల భేద రహితా:** భూత, భవిష్యత్ వర్తమానాలు వేరుగా లేవు గిరిధర్‌వాణికి.

**922) వస్తు భేద రహితా:** అల్పము, ఉత్తమము అనే వస్తుభేదం లేదు గిరిధర్‌వాణికి.

**923) నిరవద్యుడా:** ఏ తేడా లేక నిరంతం ఉన్నారు యూనిఫామ్‌గా గిరిధర్‌వాణి.

**924) ఆవరణ నిరావరణా తీతా:** అది ఎంత గొప్పదైనా సరే ఆవరణకు, నిరావరణకు ఆధారులై, అతీతులై ఉన్నారు.

**925) అహం పురాన్తక:** పైన అన్నిటికీ అతీతులైన గిరిధర్‌వాణి "నాది" అనే పురాన్ని అంతం చేశారు. అన్నిటికీ ఆధారమైనా, అన్నిటికీ అతీతం అవటంతో అహం యొక్క పురం అంతం అయిపోయి అహమే మిగులుతుంది.

**926) అరణ్య ధ్వంసకా:** ఇది నాది, అది నాది అంటూ అడ్డదిడ్డంగా పెరిగిపోయిన అరణ్యాన్ని ధ్వంసం చేశారు గిరిధర్‌వాణి.

**927) సువాసన కారకా:** అరణ్యం పోవటంతో జీవిలో సువాసన వెదజల్లబడుతుంది.

**928) సువాసన స్వీకారా:** ఆ సువాసనని స్వీకరించేది గిరిధర్‌వాణినే.

**929) మధుర కారకా:** అహం యొక్క పురాన్ని కూల్చి జీవికి మధురత్వాన్ని

ప్రసాదించారు గిరిధర్‌వాణి.

**930) మధుర స్వీకారా:** ఆ మధురత్వాన్ని స్వీకరించేది గిరిధర్‌వాణినే.

**931) దివ్యత్వ ప్రదాతా:** జీవికి తనలో దివ్యత్వాన్ని ఉంది అనే గుర్తు ప్రసాదించింది గిరిధర్‌వాణినే.

**932) దివ్యత్వ పోషకా:** ఆ దివ్యత్వాన్ని పోషించేది గిరిధర్‌వాణినే.

**933) దివ్యత్వ నిర్దేశకా:** దివ్యత్వాన్ని నిర్దేశించేది గిరిధర్‌వాణినే.

**934) పరిపూర్ణ దివ్యత్వ ప్రదాతా:** జీవి దివ్యత్వానికి పరిపూర్ణతను ప్రసాదించేదీ గిరిధర్‌వాణినే.

**935) దివ్యత్వాతీతా:** ఆ దివ్యత్వానికి అతీతంగానూ ఉన్నారు అపరిమిత గిరిధర్‌వాణి.

**936) సుఖాసీనుడా:** దివ్యత్వానికి అతీతంగా ఉంటూ కూడా దివ్యత్వంలో సుఖంగా ఆశీనులయ్యారు గిరిధర్‌వాణి.

**937) నిరంకుశుడా:** తన నిజ సుఖానికి అడ్డు వచ్చే విషయాల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తారు గిరిధర్‌వాణి.

**938) సర్వసముడా:** సర్వవేళలా సమంగా ఉంటారు గిరిధర్‌వాణి.

**939) విరక్తుడా:** ఇహ సుఖాలైనా పరసుఖాలకైనా ఆశింపు లేదు గిరిధర్‌వాణికి.

**940) సర్వోపచార గ్రహీతా:** నిజభక్తులు చేసే అన్ని ఉపచారాలను ఎక్కడినుంచి అయినా స్వీకరించేది గిరిధర్‌వాణినే.

**941) సేవాభాగ్య ప్రదాతా:** ఉపచారాలు చేసుకునే సేవా భాగ్యాన్నీ నిజభక్తులకు గిరిధర్‌వాణినే ప్రసాదిస్తారు.

**942) పరిపూర్ణ సేవకుడా:** పరిపూర్ణంగా సేవ చేసే సేవకుడూ గిరిధర్‌వాణినే.

**943) పరిపూర్ణ సేవ:** పరిపూర్ణంగా చేయబడ్డ సేవ కూడా గిరిధర్‌వాణినే.

**944) పరిపూర్ణ సేవా స్వీకారా:** పరిపూర్ణ సేవను స్వీకరించేది గిరిధర్‌వాణినే.

**945) సేవా ఫలప్రదాతా:** పరిపూర్ణ సేవకు తగ్గ ఫలాన్ని అందించేది గిరిధర్‌వాణినే.

**946) సద్గ్రంధ ప్రేరకా:** సత్యాలను గ్రంథస్తం చేయటానికి ప్రేరేపించేది గిరిధర్‌వాణినే.



**947) సద్గ్రంధ రచయితా:** సత్యాలను గ్రంథస్తం చేసే రచయితా గిరిధర్‌వాణినే.

**948) సద్గ్రంధమా:** సత్య నిక్షిప్తమైన సద్గ్రంధమూ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణినే.

**949) సద్గ్రంధ పాఠకా:** సద్గ్రంధాన్ని పఠించే నిజ పాఠకుడూ గిరిధర్‌వాణినే.

**950) దత్తుడా:** సద్గ్రంధంలోని విషయాలను అన్వయించుకునే(adopt) చేసుకునే గిరిధర్‌వాణి దత్తుడు.

**951) దాతా:** ఎడాప్ట్ చేసుకున్న విషయాలను ఆశ్రితులకు ఉదారంగా రిఫ్లెక్ట్ చేసే దాత గిరిధర్‌వాణి.

**952) దానమా:** రిఫ్లెక్ట్ అవ్వబడుతున్న విషయమూ గిరిధర్‌వాణినే.

**953) దాన గ్రహీతా:** సత్యాలను రిఫ్లెక్ట్ చేసుకుంటున్న నిజ ఆశ్రితులూ గిరిధర్‌వాణినే.

**954) చతుర్ముఖుడా:** ఎక్కడ సత్యం వెదజల్లబడుతోందో అని దానిని అందుకోవటానికి నాలుగు వైపులా ముఖాన్ని కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**955) ద్వంద్వ సహితా:** ద్వందాలకు అతీతమైనా సహితమై ఉన్నారు గిరిధర్‌వాణి.

**956) త్రిమూర్తాతీతా:** సృష్టిస్థితి లయకారకులైనా వాటికి అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**957) సర్వలోకాతిక్రాన్తా:** సర్వలోకాన్ని అతిక్రమించి అంటే సర్వలోకాతీతమై కాంతివంతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**958) మహా విజ్ఞానీ:** గిరిధర్‌వాణి విజ్ఞానాన్ని ఎంత పొగిడినా ఆవగింజ అంతయినా చెప్పినట్లు కాదు.

**959) అఖండ విజ్ఞానైక స్వరూపా:** ఆ విజ్ఞానాన్ని సొంతం చేసుకుని తనలో మమైకం చేసుకున్నారు గిరిధర్‌వాణి.

**960) నివృత్తి స్థితి ప్రదాతా:** అన్నిటికీ అతీతంగా ఏవీ అంటని స్థితిని ప్రసాదించేది గిరిధర్‌వాణినే.

**961) స్వరూప నిష్ఠ బోధకుడా:** స్వస్వరూపాన్ని పొందేదాకా ఉండాల్సిన నిష్ఠను బోధిస్తున్నారు గిరిధర్‌వాణి.

**962) అధిష్ఠాన చైతన్యమా:** అన్నిటినీ అధిష్ఠానమైన చైతన్యం గిరిధర్‌వాణినే.

**963) నారాయణాది చైతన్యమా:** నరుడని, నారాయణుడనీ, ఈశ్వరుడనీ మనం ప్రతిపాదించే చైతన్యాలు అన్నీ గిరిధర్‌వాణివే.

**964) నిరీశ్వరా:** గిరిధర్‌వాణి కాక వేరే ఈశ్వరుడు లేడు.

**965) సర్వోపాధి వినిర్ముక్తా:** సర్వోపాధులకూ అతీతమైనారు గిరిధర్‌వాణి.

**966) ముక్తి కాంతా పతి:** ముక్తి కాంతకు ఆధారం సర్వోపాధి వినిర్ముక్తులైన గిరిధర్‌వాణినే.

**967) ముక్తి ద్వారమా:** ముక్తికి ద్వారమూ గిరిధర్‌వాణినే.

**968) సకల సమ్పత్సమృద్ధుడా:** ప్రేమ, ఆనందం, సుఖం, దివ్యత్వం లాంటి అన్ని సంపదలూ సమృద్ధిగా కలిగినవారు గిరిధర్‌వాణి.

**969) స్వాత్మక్రీడుడా:** ఎన్ని సంపదలున్నా తన స్వరూపంలోనే క్రీడిస్తారు గిరిధర్‌వాణి.

**970) సర్వ పరిపూర్ణుడా:** అన్ని విధాలా పరిపూర్ణులు గిరిధర్‌వాణి.

**971) సర్వ పరిపూర్ణ తత్వ విహారీ:** సర్వ పరిపూర్ణత్వంలో సదా విహరిస్తారు గిరిధర్‌వాణి.

**972) సర్వ పరిపూర్ణ తత్వ ప్రదాతా:** సర్వ పరిపూర్ణ తత్వాన్ని ప్రసాదిస్తున్నవారు గిరిధర్‌వాణి.

**973) నిత్య నిరతిశయుడా:** ఎంత సర్వ పరిపూర్ణత్వంలో విహరిస్తున్నా ఏ అతిశయమూ లేనివారు గిరిధర్‌వాణి.

**974) నిత్య నిరతిశయ సుఖ ప్రదాతా:** ఆశ్రితులకూ అతిశయం కలిగించని సుఖాన్నే ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**975) సకలాతీత పరబ్రహ్మ స్వరూపా:** సకలానికీ అతీతంగా ఉన్న పరబ్రహ్మ స్వరూపులు గిరిధర్‌వాణి.

**976) అతి సమీప సుధామ్బుధీ:** సకలానికి అతీతంగా ఉన్న ఆశ్రితులకు అతి సమీపంలో ఉన్న సుధామ్బుధి గిరిధర్‌వాణి.

**977) పరిపూర్ణ సుఖ సముద్రమా:** సముద్రంలో నీలిరంగు లాగా గిరిధర్‌వాణిని పరిపూర్ణ సుఖం ఎప్పుడూ అంటి పెట్టుకునే ఉంటుంది.

**978) సకల శ్రుతి ప్రతిపాదితుడా:** సకల శృతులు ప్రతిపాదించింది గిరిధర్‌వాణి



నిరూపించిన సత్యాన్నే

**979) సర్వ సాధనా నిర్ముక్తుడా:** సర్వ సత్యాలను, సర్వ మార్గాలను నిరూపించటంతో సర్వ సాధనలనూ దూరం చేసింది గిరిధర్‌వాణి.

**980) సర్వశక్తి సంపన్నా:** సర్వశక్తిని సమృద్ధిగా కలిగి ఉన్నారు నిరూపిత గిరిధర్‌వాణి.

**981) నిత్య నిరన్తరా:** ఆ సర్వశక్తీ గిరిధర్‌వాణీ దగ్గర నిత్య నిరన్తరమూ ఉంటుంది.

**982) నిత్య శుద్ధ బుద్ధ యుక్తస్వరూపా:** నిత్యమూ శుద్ధమైన, బంధ విముక్తమైన, ఫలమైన స్వరూపాన్ని, కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**983) శాశ్వత సత్తా మిత్రుడా:** శాశ్వతంగా నిలిచి ఉన్న సత్తానే గిరిధర్‌వాణి.

**984) సర్వ రహితా:** గిరిధర్‌వాణీ ఏమీ లేకుండానూ ఉండగలదు.

**985) సర్వ సహితా:** గిరిధర్‌వాణీ అన్నీ కలిగి ఉండ గలదు.

**986) సచ్చిత్సుఖ స్వరూపా:** సత్యంతో సుఖించే తత్వాన్ని కలిగి ఉన్నారు గిరిధర్‌వాణి.

**987) అఖండ తేజో రూపా:** అఖండమైన తేజస్సు కలిగినవాడు గిరిధర్‌వాణి.

**988) నిజ త్యాగీ:** తన తేజస్సుకు అడ్డం వచ్చే విషయాలను త్యాగం చేసినవారు గిరిధర్‌వాణి.

**989) నిజ త్యాగ సూచకా:** నిజ త్యాగాన్ని ఆశ్రితులకు సూచిస్తున్నారు గిరిధర్‌వాణి.

**990) నిజ సన్యాసి:** ద్వందాలకు ఆధారమై ద్వంద్వాలను సన్యసించిన గిరిధర్‌వాణి నిజ సన్యాసి.

**991) నిజ సన్యాస సూచకా:** ఆశ్రితులకూ తాను అవలంబించిన సన్యాసత్వాన్నే సూచిస్తున్నారు గిరిధర్‌వాణి.

**992) నిజమోక్ష ప్రదాతా:** ఆశ్రితులకూ నిజ మోక్షాన్ని ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

**993) జీవన్ముక్తి విద్వాంసుడా:** ఆశ్రితులను జీవన్ముఖులను చేయడంలో వారే విద్వాంసులు.

**994) సమస్త సాక్షి:** అన్నిటికీ సాక్షి భగవంతుడే.

**995) సమిష్టి సాక్షి:** తన స్వంత ప్రపంచంలో సమిష్టిగా కలిసి సాక్షిగా ఉన్నారు గిరిధర్‌వాణి.

**996) సాక్ష్యాతీత పరమాత్మ:** సాక్షికే అతీతంగా ఉన్నారు గిరిధర్‌వాణి.



**997) నిరుపాధిక శుద్ధ చైతన్యమా:** ఉపాధి లేని శుద్ధ చైతన్యం గిరిధర్‌వాణి

**998) అఖండానంద పీయూష పూర్ణా:** అఖండమైన ఆనందమనే అమృతాన్నీ పరిపూర్ణంగా గ్రోలినవారు గిరిధర్‌వాణి.

**999) అఖండానంద పీయూష ప్రదాతా:** అఖండమైన ఆనందమనే అమృతాన్ని పరిపూర్ణంగా ఆశ్రితులకు ఇస్తున్నారు గిరిధర్‌వాణి.

**1000) స్వారాజ్య సామ్రాజ్య విభూతి ప్రదాతా:** స్వస్వరూపమనే సొంత రాజ్యంపై అధికారమనే సంపదని ప్రతి జీవికి ప్రసాదిస్తున్నారు గిరిధర్‌వాణి.

గమనిక: ఈ సహస్రనామంలోని నామాలు కానీ, వాటి వివరణ కానీ repeat అయినట్లు అనిపిస్తే, మరింత నిశితంగా పరిశీలించండి. అక్కడ ఉన్న అంతరార్థంలోని తేడాలను గమనించండి.

★★★

సృష్టిని స్వీకరించిన గిరిధర్‌వాణి

